చీకటి నుండి వెలుగు రేఖ మీ నేత్రదానం...

➢ మిగతా 5వ పేజీలో..


# నిజం చెపుతాం

Nijam Cheputham — తెలుగు దినపత్రిక



వీధి కుక్కలను నియంత్రించలేని అధికారులు..

➢ మిగతా 5వ పేజీలో..


సూర్యాపేట | బుధవారం | 28-08-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 185 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## 17 నుంచి పది రోజుల పాటు

# ప్రజాపాలన

- హెల్త్, రేషన్ కార్డుల కోసం వివరాల సేకరణ
- ప్రజల హెల్త్ ప్రొఫైల్ తయారీకి నిర్ణయం
- గోషామహల్‌లో కొత్తగా ఉస్మానియా ఆస్పత్రి నిర్మాణం
- సీజనల్ వ్యాధుల నిర్మూలనకు చర్యలు తీసుకోవాలి
- అధికారులను ఆదేశించిన సిఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్,ఆగస్ట్ 27( నిజం చెపుతాం న్యూస్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వం ఏర్పాటైన కొత్తలో ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరించిన సర్కార్.. ఇప్పుడు మరో దరఫా ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించేందుకు సిద్ధమైంది. రేషన్ కార్డు, హెల్త్ కార్డుల కోసం వివరాలు సేకరించనుంది. పూర్తి హెల్త్ ప్రొఫైల్‌తో రాష్ట్రంలో ప్రతి పౌరుడికి హెల్త్ కార్డు మంజూరు చేయాలని భావిస్తోంది. ఇందుకు సంబంధించి క్షేత్రస్థాయిలో అధికారులను సన్నద్ధం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఈ మేరకుమంగళవారం నాడు స్పీడ్ (స్మార్ట్ ప్రోయాక్టీవ్ ఎఫిషియెంట్ అండ్ ఎఫెక్టివ్ డెలివరీ)పై అధికారులతో సీఎం సమావేశమయ్యారు. ఈ భేటీలో అధికారులకు సీఎం కీలక సూచనలు, సలహాలు ఇచ్చారు. సెప్టెంబర్ 17వ తేదీ నుంచి పది రోజుల పాటు మరోసారి ప్రజాపాలన కార్యక్రమం చేపట్టాలని ఆదేశించారు. ఇందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఇకపై రేషన్ కార్డులు, హెల్త్ కార్డులకు లింక్ ఉండదని, వేర్వేరుగా కార్డులు జారీ చేస్తామని సీఎం చెప్పారు. ప్రజాపాలనలో ప్రతి కుటుంబం నుంచి అందుకు అవసరమైన వివరాలను సేకరిస్తామన్నారు. రాష్ట్రమంతటా అన్ని గ్రామాలు, వార్డుల్లో ప్రజాపాలన కార్యక్రమానికి నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. మంగళవారం సచివాలయంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, మంత్రి దామోదర రాజనర్సింహాతో కలిసి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, వైద్యారోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా చొంగ్తూ, మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిశోర్, సీఎం ముఖ్య కార్యదర్శి శేషాద్రి ఈ సమావేశంలో పాల్గొన్నారు. హెల్త్ డిజిటల్ కార్డుల జారీకి ఎలాంటి పద్దతి అనుసరించాలి... ప్రతి ఒక్కరి హెల్త్ ప్రొఫైల్ను నమోదు చేసేందుకు ఏయే వైద్య పరీక్షలు చేయాలి.. గ్రామాల్లోనే హెల్త్ చెకప్ శిబిరాలు ఏర్పాటు చేయాలా... రాష్ట్రంలో ఉన్న లాబోరేటరీల సాయం తీసుకోవాలా...? వెంటనే పరిశీలించి నిర్ణయాలు తీసుకోవాలని ముఖ్యమంత్రి వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. హెల్త్ డిజిటల్ కార్డుకు సంబంధించి ఫ్రాన్స్‌లో ఉత్తమమైన విధానం అనుసరిస్తున్నారని ఇటీవల విదేశీ పర్యటనలో తనను కలిసిన ప్రతినిధులు చెప్పారని, అక్కడ అనుసరించే విధానాన్ని పరిశీలించాలని అధికారులకు సూచించారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ వైద్య సేవలకు, సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం అందించేందుకు ఇకపై రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసే హెల్త్ కార్డు ప్రామాణికంగా ఉంటుందని సీఎం అన్నారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. డెంగ్యూ, చికున్ గున్యా, వైరల్ జ్వరాలతో వివిధ ఆసుపత్రుల్లో పెరుగుతున్న కేసులపై ఆందోళన వ్యక్తం చేశారు. వ్యాదులు రాకముందే తగిన నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రేటర్ హైదరాబాద్తో పాటు రాష్ట్రంలోని అన్ని పట్టణాలు, గ్రామాల్లో దోమల నిర్మూలనకు ఫాగింగ్, స్ప్రే ముమ్మరం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. జీహెచ్ఎంసీ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో ఫాగింగ్ క్రమం తప్పకుండా జరిగేలా చూడాలని, ఎప్పటికప్పుడు అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి తనిఖీలు చేయాలని సీఎం ఆదేశించారు. పని చేయని ఉద్యోగులను, ప్రజల ఆరోగ్య పరిరక్షణకు చేపట్టే చర్యల పట్ల ఉదాసీనంగా వ్యవహరించే వారిని సస్పెండ్ చేయాలని సీఎం హెచ్చరించారు. జీహెచ్ఎంసీ పరిధిలోని అధికారులు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, జిల్లా కలెక్టర్ సమన్వయంతో పని చేయాలని సీఎం ఆదేశించారు. అవసరమైతే పోలీసు విభాగం, స్వచ్ఛంద సంస్థలు, మీడియా సహకారంతో సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి సూచించారు. అన్ని జిల్లాల్లోనూ కలెక్టర్లు, పంచాయతీరాజ్ అధికారులు సీజనల్ వ్యాధులపై వెంటనే ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు. అన్ని జిల్లాల్లో కలెక్టర్లు క్షేత్రస్థాయి పర్యటనలు చేయాలని, పలు గ్రామాలు, పట్టణాలకు వెళ్లి పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని సూచించారు. డెంగ్యూ, చికున్ గున్యా కేసులు నమోదైన ప్రాంతాలకు వెళ్లి కారణాలను గుర్తించాలని, అవసరమైన పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు.



# ఎమ్మెల్సీ కవితకు బెయిల్

- ఇడి, సిబిఐ కేసుల్లో బెయిల్ మంజూరు
- దర్యాప్తు పూర్తి కావడంతో బెయిల్‌కు అర్హురాలు
- సుప్రీం ద్విసభ్య ధర్మాసం వెల్లడి

న్యూఢిల్లీ,ఆగస్ట్27((( నిజం చెపుతాం న్యూస్ )

మద్యం కుంభకోణం కేసులో నిందితురాలిగా ఉన్న ఎమ్మెల్సీ కవితకు ఎట్టకేలకు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసింది. దీంతో గత ఐదు నెలలుగా తీహార్ జైలులో ఉన్న ఆమె విడుదల కానున్నారు. ఈ మేరకు సుప్రీం షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేస్తూ ఆదేశాలు ఇచ్చింది.

ఆమె దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ విశ్వనాథన్‌తో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారణ చేపట్టింది. కవిత తరపున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ, ఈడీ తరపున ఏఎస్‌జీ వాదనలు వినిపించారు. ఇరువైపుల వాదనలు విన్న ధర్మాసనం కవితకు బెయిల్ మంజూరు చేసింది. ఈడీ, సీబీఐ కేసుల్లో బెయిల్ ఇస్తున్నట్లు ధర్మాసనం పేర్కొంది. బెయిల్ మంజూరుకు సుప్రీంకోర్టు మూడు ప్రధానమైన కారణాలు చెప్పింది. సీబీఐ తుది ఛార్జిషీట్ దాఖలు చేసిందని.. ఈడీ కూడా దర్యాప్తు పూర్తిచేసిందని పేర్కొంది. దీంతో ఇక నిందితురాలు జైలులో ఉండాల్సిన అవసరం లేదంది. మహిళగా కూడా పరిగణించాల్సి ఉందని అభిప్రాయపడింది. అందుకే బెయిల్ మంజూరు చేస్తున్నట్లు ధర్మాసనం వెల్లడించింది. కవితను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఈడీ)ఈ ఏడాది మార్చి 15న అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే.

మనీ లాండరింగ్ నిరోధక చట్టం కింద అరెస్ట్ చేసినట్లు ఈడీ అసిస్టెంట్ డైరెక్టర్ జోగేందర్ అప్పట్లో ప్రకటించారు. అరెస్ట్ వారెంట్‌తో ఆమె ఇంటికి వెళ్లిన ఈడీ అధికారులు తొలుత సోదాలు నిర్వహించి, మనీ లాండరింగ్ నిరోధక చట్టం ప్రకారం విచారించి కవిత వాంగ్మూలం నమోదు చేశారు. ఆమె నుంచి ఐదు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం కవితను తిహార్ జైలుకు తరలించారు. దిల్లీ మద్యం విధానంలో అక్రమాలు చోటు చేసుకున్నాయంటూ 2022 ఆగస్టులో సీబీఐ కేసు నమోదు చేసింది. ఇదే కేసులో హైదరాబాద్‌కు చెందిన మద్యం వ్యాపారి అరుణ్ రామచంద్రపిళ్లై వాంగ్మూలాన్ని సేకరించిన అనంతరం కవితకు నోటీసులు జారీ చేసింది. మరోవైపు దిల్లీ మద్యం టెండర్ల వ్యవహారంలో సౌత్ లాబీ తరపున రూ.కోట్లు చేతులు మారాయనే కోణంలో ఈడీ దర్యాప్తు ప్రారంభించింది. అరుణ్ రామచంద్రపిళ్లై రిమాండ్ నివేదికలో అతడిని కవిత బినామీగా పేర్కొంది. ఈ సౌత్ గ్రూప్ ద్వారా రూ.100కోట్ల ముడుపులు ఆప్‌కు హవాలా మార్గంలో అందాయని అభియోగం మోపింది. గతేడాది మార్చిలో కవితకు నోటీస్ జారీ చేసి విచారించింది. ఆ తర్వాత మరోమారు కూడా సమన్లు జారీ చేసింది. అవి మహిళలకు ఉన్న హక్కులను ఉల్లంఘించేలా ఉన్నందున వాటిని కొట్టేయాలని ఆమె గత ఏడాది మార్చి 15న సుప్రీంకోర్టును ఆశ్రయించి అప్పట్లో ఉపశమనం పొందారు. సరిగ్గా ఈ ఏడాది అదే రోజు ఆమెను ఈడీ అరెస్టు చేసింది. ఇదే కేసులో ఆప్ నేత మనీస్ సిసోడియాకూడా ఇటీవలే బెయిల్‌పై బయటకు వచ్చారు. దీంతో కవతకు కూడా ఏరట దక్కడం ఖాయమని బిఆర్ఎస్ నేతలు భావిస్తూ వచ్చారు.

# బాబుకు కేటాయించిన హెలికాప్టర్‌కు ప్రమాదం

**ఘటనపై విచారన జరుగతుందన్న కేంద్రమంత్రి**

అమరావతి,ఆగస్ట్ 27నిజం చెపుతాం న్యూస్ )

ఇటీవల పుణెలిలో కూలిపోయిన హెలికాప్టర్ సీఎం చంద్రబాబుకు కేటాయించిందేనని తేలడంతో ఆయన భద్రతపై టీడీపీ శ్రేణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చంద్రబాబు కోసం ముంబై నుంచి హైదరాబాద్‌కు హెలికాప్టర్‌ను తీసుకువస్తుండగా పుణెలి సమీపంలో కుప్పకూలి పోయింది. ఈ ప్రమాదంలో ముగ్గురు ఏవియేషన్ సిబ్బంది స్వల్పగాయాలతో బయట పడ్డారు. అయితే హెలికాప్టర్ మాత్రం ఎందుకు పనికిరాకుండా పోయింది. ఏవియేషన్ అధికారులు నిబంధనలకు విరుద్ధంగా 16 సంవత్సరాల క్రితం నాటి హెలికాప్టర్‌ను ఏఎసీఎంకు కేటాయించడంతో విమర్శలు వ్యక్తమవుతు న్నాయి. ఈ ఘటనపై ఏపీకి చెందిన ఎంపీ, కేంద్ర ఏవియేషన్ మంత్రి కింజరపు రామోహ్మన్‌నాయుడు స్పందించారు. ఈ ఘటనపై పూర్తిస్థాయి విచారణ జరుగుతుందని , నివేదిక వచ్చిన తరువాతే ఘటనపై మాట్లాడుతానని వెల్లడించారు. ఎయిర్ క్రాష్ ప్రమాదాలకు సంబంధించి విమానయాన శాఖలో విచారణ నిమిత్తం ప్రత్యేక దర్యాప్తు సంస్థ పనిచేస్తుందని పేర్కొన్నారు.

# 12 రాజ్యసభ స్థానాలకు ఏకగ్రీవం

**రాజ్యసభలో మెజార్టీ మార్క్ చేరిన బిజెపి**

న్యూఢిల్లీ,ఆగస్ట్ 27(నిజం చెపుతాం న్యూస్ )

రాజ్యసభ ఉప ఎన్నికల్లో 12 స్థానాలూ ఏకగ్రీవమయ్యాయి. 9 రాష్ట్రాల్లో ఖాళీగా ఉన్న 12 రాజ్యసభ స్థానాల్లో ఉప ఎన్నికల నిర్వహణకుఇటీవల ఈసీ నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ నెల 21వరకు నామినేషన్లు స్వీకరించగా.. తొమ్మిది స్థానాల్లో భాజపా, రెండు స్థానాల్లో ఆ పార్టీ మిత్రపక్షాలైన ఎన్సీపీ, ఆర్ఎల్ఎం అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మరోవైపు, తెలంగాణ నుంచి కాంగ్రెస్ సీనియర్ నేత అభిషేక్ సింఘ్వీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తాజా పరిణామంతో ఎగువ సభలో ఎన్డీయే మెజార్టీ మార్కును అందుకుంది. తాజా ఎన్నికతో రాజ్యసభలో భాజపా బలం 96కి చేరగా.. మిత్రపక్షాలతో కలిపి ఎన్డీయే ఆ బలం 112గా ఉంది. దీనికితోడు అధికార పార్టీకి ఆరుగురు నామినేటెడ్, ఒక స్వతంత్ర సభ్యుడి మద్దతు కూడా ఉంది. తాజాగా కాంగ్రెస్ నుంచి ఒక సభ్యుడు గెలుపొందడంతో రాజ్యసభలో ప్రతిపక్షాల బలం 85కి పెరిగింది. రాజ్యసభలో ప్రస్తుతం మరో ఎనిమిది స్థానాలు ఖాళీగా ఉన్నాయి. జమ్మూకశ్మీర్‌లో నాలుగు, మరో నాలుగు నామినేటెడ్ స్థానాలు ఖాళీగా ఉన్నాయి. దీంతో రాజ్యసభలో ప్రస్తుతం సభ్యుల సంఖ్య 237గా ఉండగా.. ఇందుకు మెజార్టీ మార్కు 119గా ఉంది. కొత్త సభ్యులను కలిపి చూస్తే.. ఎన్డీయేకు రాజ్యసభలో మెజార్టీ ఉంది. కగ్రీవంగా ఎన్నికైన అభ్యర్థుల్లో ..కిరణ్ చౌధరి (భాజపా, హరియాణా), మమతా మొహంతా (భాజపా, ఒడిశా), మిషన్ రంజన్ దాస్ (భాజపా, అస్సాం), రామేశ్వర్ తేలీ (భాజపా, అస్సాం), ధైర్యశీల్ పాటిల్ (భాజపా, మహారాష్ట్ర), రవ్‌నీత్ సింగ్ బిట్టూ (భాజపా, రాజస్థాన్), ఉపేంద్ర కుశ్వాహా (రాష్ట్రీయ లోక్ మోర్చా, బిహార్), నితిన్ పాటిల్ (ఎన్సీపీ–మహారాష్ట్ర–), మనన్ కుమార్ మిశ్ర (భాజపా, బిహార్), జార్జి కురియన్ (భాజపా, మధ్యప్రదేశ్), రాజీబ్ భట్టాచార్య (భాజపా, త్రిపుర), అభిషేక్ మను సింఘ్వీ (కాంగ్రెస్– తెలంగాణ) ఉన్నారు.

# మహిళగా కవితకు ఆ హక్కు ఉంది

- విచారణకు మరింత సమయం పట్టనుంది
- అప్పీల్ చేసుకున్న వ్యక్తి కస్టడీలో ఉండాల్సిన అసవరం లేదు
- తేల్చి చెప్పిన ద్విసభ్య ధర్మాసనం




న్యూఢిల్లీ,ఆగస్ట్27(నిజం చెపుతాం న్యూస్ )

ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో.. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరీ చేసిన క్రమంలో ఇరువర్గాలు గట్టిగానే వాదించాయి. . మనీల్యాండరింగ్ చట్టం (పీఎంఎల్ఏ)లోని సెక్షన్ 45 ప్రకారం .. బెయిల్‌కు కవిత అర్హురాలు అని ధర్మాసనం తెలిపింది. జస్టిస్ బీఆర్ గవాయి, కేవీ విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం ఈ మేరకు మంగళవారం తీర్పును ఇచ్చింది. లిక్కర్ కేసులో దర్యాప్తు ముగిసిందని, కానీ విచారణ ముగిసేందుకు చాలా సమయం పడుతుందని ధర్మాసనం పేర్కొన్నది. దర్యాప్తు పూర్తి అయ్యిందని, ఛార్జ్‌షీట్ కూడా దాఖలు చేశారని, అప్పీల్ చేసుకున్న వ్యక్తిని కస్టడీలో ఉంచాల్సిన అవసరం లేదని, ఎమ్మెల్సీ కవిత అయిదు నెలలుగా జైలులో ఉన్నారని, కానీ ఈ కేసు విచారణ సమీప భవిష్యత్తులో పూర్తి అయ్యేటట్లు కనిపించడంలేదని, అనేక కేసుల్లో తీర్పు ఇచ్చిన తరహాలో.. విచారణ సమయంలో కస్టడీలో ఉంచడం శిక్షగా మారకూడదని సుప్రీంకోర్టు వెల్లడించింది.పీఎంఎల్ఏ లోని సెక్షన్ 45 ప్రకారం ఓ మహిళగా ప్రత్యేక లబ్ది పొందేందుకు ఎమ్మెల్సీ కవిత అర్హురాలు అని కోర్టు తెలిపింది.

# కర్ణాటకలో మరొకసారి కుర్చీలాట

- సిద్ధరామయ్యను దించే ఎత్తులు
- అస్థిరపరిచే కుట్రలో బిజెపి
- చాపకింద నీరులా యత్నాలు

బెంగళూరు,ఆగస్ట్27(నిజం చెపుతాం న్యూస్ )

కర్ణాటకలో మరొకసారి సిఎం పదవి కోసం కుర్చీలాట మొదలైంది. గవర్నర్‌ను ఉపయోగించి బిజెపి చాపకింద నీరులా పావులు కదుపుతోంది. సిఎం సిద్దరామయ్య వరుస స్కాంలతో ఉక్కిరిబిక్కిరి అవుతూ ఉండడంతో కన్నడ రాజకీయం రసకందాయంలో పడింది. సిద్దరామయ్య ఎంతగా బలహీనపడితే డికె శివకుమార్ అంతగా బలపడతారు. తాను కోరుకున్న సిఎం కుర్చీని దక్కించు కుంటారు. అయితే ఎట్టి పరిస్థితుల్లోనూ సిఎం పదవిపై తొందరపడి నిర్ణయం తీసుకునే పరస్థితిలో కాంగ్రెస్ అధిష్టానం లేదు. ఎందుకంటే ఇది పార్టీలో తీవ్ర ప్రభావం చూపగలదన్న భయంలో ఉన్నారు. కర్నాటకలో ఏమాత్రం మార్పునకు మొగ్గ చూపినా దాని ప్రభావం వెంటనే తెలంగానపై పడుతుంది. ఇక్కడా మార్పు కోసం పోరాడేందుకు అనేకులు సిద్దంగా ఉన్నారు. అయితే సిద్దరమాయ్య కేసులను దృష్టిలో పెట్టుకుని సిఎం పోస్టు కోసం కీలక నేతలు తెరవెనక మంత్రంగాలు మొదలుపెట్టారు. 'మాడా భూములు', 'వాల్మీకి కార్పొరేషన్', 'రాష్ట్ర వక్ఫ్ బోర్డు' ఇలా వరుస స్కాంలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న సిద్దరామయ్య సిఎం పదవి నుంచి దిగిపోవడానికి సిద్ధమైనట్టు వార్తలు వస్తున్నాయి. ఇదే సమయంలో సిద్దరామయ్యకు అధిష్టానం అండగా నిలవడంతో పెద్దగా ప్రభావం కనిపించడం లేదు. లేకపోతే ఈ పాటికి కర్నాటకలో రచ్చ మొదలయ్యేది.

## సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాసిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



యాదగిరిగుట్ట, ఆగస్టు 27 (నిజంచెపుతాం)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన హైడ్రా వ్యవస్థ,దాని పనితీరు మీద ప్రజల నుండి వస్తున్న స్పందన చూసి ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మంగళవారం సీఎం రేవంత్ రెడ్డి కి లేఖ రాసారు.హైడ్రా పై ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రజలు స్వాగతిస్తున్నారని. చెరువులు, కుంటలు కాపాడుకోవడానికి హైడ్రా తరహా వ్యవస్థను జిల్లాలో కూడ ఏర్పాటు చేయాలని ప్రజల నుండి వస్తున్న డిమాండ్ ను లేఖ ద్వారా బీర్ల ఐలయ్య రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేసారు.

## మిర్యాలగూడలో హైడ్రా అమలు చేయాలి -పోగుల సైదులు గౌడ్



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 27 (నిజం చెపుతాం)

హైదరాబాద్ నగరంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన హైడ్రా విజయవంతంగా నడుస్తుండటంతో, అదే తరహాలో మిర్యాలగూడ పట్టణంలో కూడా ఈ పథకాన్ని అమలు చేయాలని టీటీడీపీ నాయకులు పోగుల సైదులు గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ముఖ్యంగా, యాద్గార్ పల్లి చెరువు, 200 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ చెరువు మొత్తం ఆక్రమణకు గురైందని, హైడ్రా ద్వారా ఆ చెరువును పూర్వస్థితికి తీసుకురావాలని ఆయన కోరారు.

మిర్యాలగూడ డివిజన్‌లో ఉన్న అన్ని చెరువులు, కుంటలు, పంట కాలువలు కూడా అక్రమంగా కబ్జాకు గురయ్యాయని, అభివృద్ధి పేరుతో ఈ రకాల అక్రమ కట్టడాలు జరగడంతో పట్టణం వర్షాకాలంలో తీవ్ర సమస్యలను ఎదుర్కొంటుందని ఆయన పేర్కొన్నారు.ఇందులో భాగంగా, ఈ హైడ్రా పథకాన్ని మిర్యాలగూడలో అమలు చేసి, పాత స్థితిని పునరుద్ధరించాలని, ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని సైదులు గౌడ్ డిమాండ్ చేసారు.

### ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించిన అదనపు జిల్లా ప్రజారోగ్య అధికారి



మోటకొండూరు: ఆగస్టు 27(నిజం చెపుతాం)

మోటకొండూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం రోజు అదనపు జిల్లా ప్రజారోగ్య అధికారి డాక్టర్ మనోహర్ ఆకస్మికంగా సందర్శించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగుల చికిత్స సేవలను,ఇన్ పేషెంట్,ల్యాబ్,ఫార్మసీ,టిబి సేవలను, ఆసుపత్రిలో చుట్టూ ఉన్న పరిసరాలలో శానిటేషన్ ను, ఆసుపత్రిలో నిర్వహిస్తున్న అన్ని రకాల రికార్డులను పరిశీలించారు. అన్ని రకాల ఆరోగ్య ఇండికేటర్స్ ను మెరుగు పరచుకోవాలని వైద్య సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శివాని,సబ్ యూనిట్ ఆఫీసర్ మల్లి కార్జున్ హెచ్.ఈ.ఓ నరసింహ,ఎం.ఎల్.హెచ్.పి పార్వతమ్మ,ఎల్టి సునీత,ఫార్మసిస్ట్ మమత,సైదులు, అంజయ్య,సందీప్, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి



**కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు వీరమల్ల వెంకటేష్ గౌడ్**

రిపోర్టర్ కృష్ణ,సంస్థాన్ నారాయణపురం,ఆగస్టు 27 (నిజం చెపుతాం):

మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి వర్గంలో స్థానం కల్పించాలని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు వీరమల్ల వెంకటేష్ గౌడ్,ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడటంలో రాజగోపాల్ రెడ్డి కీలక పాత్ర పోషించారని,కెసిఆర్ కి ఎదురు నిలబడిన ఒకే ఒక్క నాయకుడు రాజగోపాల్ రెడ్డి,ప్రజల్లో ఆదరణ ఎక్కువగా ఉన్న నాయకుడు,ఆపదలో ఉన్న పేద ప్రజలు ఆదుకునే నాయకుడు రాజగోపాల్ రెడ్డి,ఇలాంటి వ్యక్తికి మంత్రి పదవి ఇచ్చినట్లయితే మునుగోడు నియోజకవర్గంతో పాటు తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్తారని వీరమల్ల వెంకటేష్ గౌడ్, తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# నరసింహుడి సేవలో గవర్నర్ జిష్ణు దేవ వర్మ





**స్వాగతం పలికిన ప్రభుత్వ విప్ బీర్ల**

**పూర్ణకుంభంతో స్వాగతం పలికిన ఆలయ అర్చకులు అధికారులు**

**సంకల్పం స్నానం, అఖండ దీప దర్శనం, స్వయంభులకు ప్రత్యేక పూజలు చేసిన గవర్నర్**

యాదగిరిగుట్ట, ఆగస్టు26(నిజంచెపుతాం)

తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ వర్మ మొదటిసారిగా మంగళవారం యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. క్షేత్రపాలక ఆంజనేయ స్వామి వారికి ఇష్టమైన రోజు మంగళవారం గవర్నర్ స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్లు అయిలయ్య మొదటిసారిగా చేనేత శాలువాతో పూల మొక్కను అందించి సత్కరించి ఆహ్వానించారు. పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. విష్ణు పుష్కరణలో నాన్న సంకల్పం నిర్వహించిన గవర్నర్ అఖండ దీపం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ ఈవో భాస్కరరావు ఆధ్వర్యంలో అర్చక స్వాములు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. శ్రీ స్వామి వారి శేష వస్త్రాన్ని పూలమాలతో సత్కరించారు. ప్రధానాలయంలోని స్వయంభులను అంతరాళంలో కూర్చుని ప్రత్యేక దర్శనం చేసుకొని మొక్కలు చెల్లించుకున్నారు. అనంతరం ముఖమండపంలో ప్రధానఅర్చకులు నల్లన్ తీగల్ లక్ష్మీనరసింహాచార్యులు, అర్చక స్వాములు వేద ఆశీర్వచనం చేసి సత్కరించారు శ్రీ స్వామివారి మెమంటోను ఈవో భాస్కరరావు అందజేయగా అభిషేక లడ్డు ప్రసాదాన్ని చైర్మన్ నరసింహమూర్తి గవర్నర్ కు అందజేశారు. గవర్నర్ వెంట దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, ప్రభుత్వ బీర్ల ఐలయ్య,కలెక్టర్ హనుమంతు కె జెండాగే, ప్రిన్సిపల్ సెక్రటరీ వెంకటేశం, డీసీపీ రాజేష్ చంద్ర, ఈవో భాస్కరరావు ఇతర అధికారులు అర్చకులు ఉన్నారు. గవర్నర్ రాక సందర్భంగా ప్రత్యేక అలంకరణ ఏర్పాట్లు చేశారు.

# వార్తలు రాసే వాడే జర్నలిస్ట్...

- నిజమైన జర్నలిస్టులకు అన్యాయం జరగనివ్వం
- రాష్ట్రంలో 25 ఇరవై ఐదు వేల మంది జర్నలిస్టులు
- జర్నలిస్టుల సమస్యలు త్వరలో పరిష్కారం
- అక్రిడేషన్ కార్డుకు హెల్త్ కార్డులకు సంబంధం లేదు
- రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి స్పష్టీకరణ...



రిపోర్టర్ కృష్ణ,సంస్థాన్ నారాయణపురం,

ఆగస్టు 27,(నిజం చెపుతాం): వార్తలు రాసే వాడే నిజమైన జర్నలిస్టు అని తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.వార్తలు రాయకుండా అక్రిడేషన్ కార్డులు కొనుగోలు చేసిన వారు జర్నలిస్టులు ఎలా అవుతారన్నారు.అక్రిడేషన్ కార్డులు ఉన్నా,లేకున్నా వార్తలు రాసే జర్నలిస్టులంతా సమానమేనని వివరించారు.త్వరలో జర్నలిస్టులకు మంచి రోజులు రాబోతున్నట్లు తెలిపారు.యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో మంగళవారం ఆయన సిపిఐ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు.ఈ సందర్భంగా స్థానిక విలేకరులు ఆయనకు పూలబొకే తో స్వాగతం పలికి,శాలువాలతో సన్మానించారు.జర్నలిస్టుల సమస్యలపై వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులందరికీ సమస్యలున్న మాట వాస్తవమన్నారు.గతంలో ఏ ప్రభుత్వము జర్నలిస్టుల సమస్యల పరిష్కారం పై పూర్తిస్థాయిలో దృష్టి సారించలేదన్నారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం దృష్టి సారించారని తెలిపారు. త్వరలో రాష్ట్రంలోని సీనియర్ జర్నలిస్టులతో కమిటీని ఏర్పాటు చేసి చిన్న పెద్ద పత్రికల మధ్య ఉన్న సమస్యలు,జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం చేయబోతున్నట్లు తెలిపారు. తదుపరి అక్రిడేషన్ కార్డులు, హెల్త్ కార్డులు,ఇండ్ల స్థలాల వంటి వాటిపైన స్పష్టతను ఇవ్వబోతున్నట్లు వివరించారు. గతంలో కొందరు వార్తలు రాయకుండానే జర్నలిస్టులుగా చలామణి అవుతున్నారని అన్నారు.మరి కొందరు డబ్బులు పెట్టి అక్రిడేషన్ కార్డులను కొనుగోలు చేసిన సంఘటనలు రాష్ట్రంలో చాలా ఉన్నాయని తెలిపారు.అందుకే నిజమైన జర్నలిస్టులకు అన్యాయం జరగకుండా త్వరలో ఒక కమిటీని నియమించి సమస్యలన్నింటిని కొలిక్కి తెస్తామని స్పష్టం చేశారు.ఇకముందు జర్నలిస్టుల అక్రిడేషన్లు,

చిన్న పెద్ద పత్రికల మధ్య తేడాలు లేకుండా పటిష్టమైన చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.పత్రికల సర్కులేషన్ బట్టి అక్రిడేషన్ కార్డుల సంఖ్య పెరుగుతుందే తప్ప అన్ని పత్రికలు,జర్నలిస్టులు అంతా సమానమేనని వివరించారు. రాష్ట్రంలో 25 వేల మంది జర్నలిస్టులు పనిచేస్తున్నట్లు తెలిపారు.అక్రిడేషన్ కార్డులకు, హెల్త్ కార్డులకు,ఇంటి స్థలాలకు సంబంధం లేదని వివరించారు.గత ప్రభుత్వం 700 కోట్ల రూపాయలు ఆరోగ్యశ్రీ పథకంలో బకాయిలు పెట్టినందున ప్రైవేటు ఆస్పత్రులు జర్నలిస్టులను పట్టించుకోవడం లేదని,ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలో వారి బకాయిలు చెల్లిస్తుందన్నారు.విలేకరుల సమావేశంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు కే శ్రీనివాస్,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బచ్చనగోని గాలయ్య యాదవ్,పత్రిక విలేకరులు, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి కూటమి అధికారంలో మహిళలకు రాక్షణ లేదు.ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లనే డాక్టర్ హత్యకు గురి కావడం చాలా భాదకరం





సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఆగస్టు 27(నిజం చెపుతాం)

భువనగిరి పట్టణ కేంద్రంలోని మంగళవారం సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ విలేకరులతో మాట్లాడుతూ...కేంద్రంలో ఉన్న బిజెపి కూటమి ప్రభుత్వంలో మహిళలకు రక్షణ కరువైందని పశ్చిమబెంగాల్ రాష్ట్రం కలకత్తా నగరంలో మేడికేర్ ఆస్పత్రిలో హత్యకు గురైన డాక్టర్ కుటుంబాన్ని ఆదుకోవాలని బాధ్యుల పైన చర్య తీసుకోవాలని నిరసన కార్యక్రమం చెయడం జరిగింది. ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లనే డాక్టర్ హత్యకు గురైనదని రాత్రి సమయాల్లో కూడా మహిళా డాక్టర్లకు కావాల్సి డ్యూటీలు వేయడం జరిగిందని దేశంలో వయస్సుతో నిమిత్తం లేకుండా మహిళలపై దాడులు పెరుగుతున్నాయని దీనికి కారణం కేంద్ర ప్రభుత్వము అని మహారాష్ట్రలో పంజాబ్లో ఢిల్లీలో రాష్ట్రాల్లో దాడులు పెరిగినాయని ఇలాంటి దాడులు అరికట్టడంలో కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదని ఈ దాడులకు వ్యతిరేకంగా మహిళా కార్మికులు ఉద్యమాలు చేయాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు వెంకటయ్య రాములు శాంతమ్మ వరమ్మ సుజాత సుమీల తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్వో ఆఫీస్ ముందు ప్లాకార్డుతో నిరసన తెలిపిన భూ బాధితుడు




మునుగోడు ఆగస్టు 27 (నిజం చెబుతాం): నిర్లక్ష్య వైఖరీ నిరసిస్తూ

ఎమ్మార్వో ఆఫీస్ ముందు ప్లాకార్డ్ తో నిరసన తెలిపిన బాధితుడు గత 60 సంవత్సరాల కింద చనిపోయిన వ్యక్తి 2017లో బ్రతికి వచ్చి ఆ వ్యక్తిని నేనే అని మా భూమిని (ఎకరం ఎనిమిది గుంటలు )అక్రమంగా పట్టా చేయించుకున్నాడు

అక్రమదారుని పేరు తండ్రి పేరు సేమ్ ఉండడం వలన ఈ దారుణానికి వడిగట్టాడు గతంలో మునుగోడు లో ఎమ్మార్వో గా పని చేసిన శ్రీనివాస్ రెడ్డి విచారణ చేపట్టకుండా కొందరు ఇచ్చిన ముడుపులకు ఆశపడి మా భూమి ని అక్రమదారులకి అక్రమంగా మా భూమి వారికీ పట్టా చేసాడు. ఆ విషయంమాకు లేటుగా తెలియడం వలన న్యాయం కోసం కలెక్టర్ దగ్గరికి వెళ్లడం జరిగింది కలెక్టర్ దగ్గర నుండి విచారణ జరిపి రికార్డుల నుండి డిలీషాన్ చేయమని లెటర్ కూడా వొచ్చినాది ఇప్పుడున్న ఎమ్మార్వో గారు పోయిన నెల 20వ తారీకున ఏడు రోజుల గడువుతో వారికి నోటీసులు జారీ చేయడం జరిగింది నేటికీ 30 రోజులు కానీ వారు ఎటువంటి డాక్యుమెంట్స్ సబ్మిట్ చేయకుండా మాకు గడువు కావాలని కోరడంతో వారికి (అక్రమార్కులకు ) సహకరిస్తూ కాలయాపన చేస్తూ మా సమస్యను పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్నాడుమాకు మీ ఒక్క పనినే ఉందా? చాలా సమస్యలు ఉన్నాయి అక్కడ పెట్టి వెళ్ళండి చెప్తాము అని మొండిగా, కరాకండిగా వాక్యాలు చేయడం చేస్తున్నాడు ఇలా నిర్లక్ష్యం ఎందుకు చేస్తున్నాడో అర్థం కాక ఈ విధంగా నిరసన తెలపడం జరిగింది న్యాయ విచారణ జరిపి మాకు న్యాయం చేయాలని కోరుకుంటున్నాను...

## సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ 17 వ వార్డ్ పాత గ్రామపంచాయతీ బజార్ లో వీధి ఆవులు పిచ్చికుక్కల స్వైర విహారం గతంలో ఈ స్థలంలో చెత్త కుండీలను ఏర్పాటు చేశారు వాటిని ఎవరు..



సూర్యాపేట జిల్లా ఆగస్టు 27 నిజం చెపుతాం న్యూస్

పట్టించుకోకపోవడంతో వచ్చి పోయే వాహనాలు మరియు వీధి ఆవులు రాసుకోవడంతో వచ్చినప్పుడు తుప్పు పట్టి విరిగిపోవడం జరిగింది ఇప్పుడు ఇరుగుపొరుగు వాళ్ళు కూరగాయల మార్కెట్ వాళ్లు పూజ స్టోర్స్ అందరూ ఇక్కడ చెత్తాచెదారం వేయడంతో రోడ్డు మొత్తం చెత్త చెత్త అవుతుంది పాదాచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు వాహనాదారులు కూరగాయలు ద్విచక్ర వాహనాల టైర్ల కింద పడి టైర్ జారీ పడిపోయిన సందర్భం కూడా ఉన్నాయి దుర్వాసన వెళ్ళజల్లుతుంది పట్టణంలో నెల రోజులు గా విష జ్వరాల ప్రబలటం తో ప్రజలు రోగాల బారిన పడి ఆసుపత్రి పాలై అల్లాడుతున్నారు మున్సిపాలిటీ వారు ప్రజలపై దయవుంచి పబ్లిక్ స్థలాలలో చెత్త వేసే వాళ్ల పై దుకాణదారులు మరియు కూరగాయల మార్కెట్ యాజమాన్యంపై వారికి నోటీసులు పంపించి పబ్లిక్ స్థలాల లో చెత్త వెయ్యవద్దు అని తెలియజేయగలరు ఇంకోసారి ఇలా జరగకుండా చూసుకోవాలి అని మున్సిపాలిటీ వారిని కాలనీ ప్రజలు కోరుతున్నారులి

## కోదాడ లారీ ఓనర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక-



సమిష్టి కృషితో సంఘాన్ని బలోపేతం చేసుకుందాం-

కోదాడ, ఆగస్టు 27 (నిజం చెపుతాం)

ది కోదాడ లారీ ఓనర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని మంగళవారం కోదాడ పట్టణంలోని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో జరిగిన ఎన్నికల్లో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా తునం కృష్ణ, ఉపాధ్యక్షులుగా పెద్ది చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శిగా యలమందల నరసయ్య,సహాయ కార్యదర్శులుగా పప్పుల కోటయ్య, సామా వెంకటరెడ్డి, కోశాధికారి షేక్ జానిబాబు లు విజయం సాధించారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గం చేత ఎన్నికల అధికారులు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ పెద్దలు మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన కార్యవర్గం లారీ యజమానుల సమస్యల పరిష్కారానికి అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేయాలి అన్నారు. సభ్యులందరూ ఐక్యంగా ఉంటూ ఇతర సంఘాల వారికి ఆదర్శంగా నిలవాలన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కమిటీ వారినిశాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర లారి అసోసియేషన్ చైర్మన్ రామినేని శ్రీనివాసరావు, ఆవుల రామారావు, పైడిమర్రి వెంకటనారాయణ, అల్తాఫ్ హుస్సేన్,మాజీ అధ్యక్షులు కనగాల నాగేశ్వరరావు, ఓరుగంటి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఐదు సంవత్సరాలు వర్కింగ్ లో ఉన్న జర్నలిస్టులకు ఎలాంటి ఆంక్షలు లేకుండా అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలి



సూర్యాపేట ఆగస్టు 27 నిజం చెపుతాం న్యూస్

హైదరాబాద్ లో సభ్యత్వ నమోదు కార్యక్రమం లో మాట్లాడిన రాష్ట్ర అధ్యక్షులు కందుకూరి యాదగిరి హైదరాబాద్ఐదు సంవత్సరాలు వర్కింగ్ లో ఉన్న జర్నలిస్టులకు ఎటువంటి ఆంక్షలు లేకుండా అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్టు అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కందుకూరి యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం సాయంత్రం హైదరాబాద్ లో నిర్వహించిన అసోసియేషన్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.అక్రిడేషన్ల విషయంలో వర్కింగ్ జర్నలిస్టులు ఎంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చాలా అవకతవకలు జరుగుతున్నాయని ప్రభుత్వం దీన్ని దృష్టిలో ఉంచుకొని వర్క్ లో ఉన్న వారికి మాత్రమే సర్వే నిర్వహించి గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు.అంతేకాకుండా ప్రతి జర్నలిస్టు కుటుంబానికి ఇంటి స్థలం,లేదా ప్రత్యేక ఇల్లు నిర్మించి ఇవ్వాలన్నారు.అదేవిధంగా ఎలాంటి వేతనాలు లేకుండా ప్రభుత్వానికి ప్రజలకు ఉచితంగా సేవలు అందిస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు ఏడాదికి నాలుగు గ్యాస్ సిలిండర్లు, ప్రతిరోజు లీటర్ పెట్రోల్,ఉచిత విద్యుత్తు, పోలీస్ భరోసా కార్డులు ఇవ్వాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వా లను డిమాండ్ చేశారు. రాష్ట్ర న్యాయ సలహాదారులు కొలిశెట్టి రామకృష్ణ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కొండ శ్రీనివాస్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్ సోహెల్ అసోసియేషన్ నాయకులు మహమ్మద్ షరఫ్,హలీం పాషా తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడు ఎమ్మెల్యే రాజ గోపాల్ రెడ్డి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత



రిపోర్టర్ కృష్ణ,సంస్థాన్ నారాయణపురం,ఆగస్టు 27 (నిజం చెపుతాం):మునుగోడు నియోజకవర్గం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,సహకారంతో చిల్లాపురం,గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ ను మెరుగు చంద్రమ్మ,కు 16,000 పదహారు వేల చెక్కును కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగినది.ఇట్టి కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గ నాయకులు కుక్కల నరసింహ్మా,చెక్కు ఇవ్వడం జరిగినది.ఇట్టి కార్యక్రమంలో మెరుగు జంగయ్య,యూతు ఉపాధ్యక్షుడు మేకల శేఖర్,మేకల రమేష్,లింగంపల్లి నరసింహ, నారగోని రామకృష్ణ,బండి అశోక్, రవి,యాదయ్య,శేఖర్,చిలువేరి యాదయ్య,తదితరులు పాల్గొనడం జరిగింది.

## బీజేపీతో బీఆర్ఎస్ కుమ్మక్కు: కవితకు బెయిల్, విలీన ప్రక్రియ మొదలైంది వెంకటేష్ గౌడ్



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 27 (నిజం చెపుతాం)

నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపియన్ చైర్మన్ పోలగాని వెంకటేష్ గౌడ్, బీజేపీతో బీఆర్ఎస్ కుమ్మక్కుతోనే ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు బెయిల్ రావడం జరిగిందని ఆరోపించారు. వెంకటేష్ గౌడ్ ప్రకారం, ఢిల్లీ బీజేపీ నేతల చుట్టూ తిరిగి, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర రావు కూతురు కవితకు ఈ బెయిల్ తెచ్చుకున్నారు. ఇతర రాజకీయ నాయకులు మరియు పార్టీలు ఈ ఆరోపణలపై కఠినమైన స్పందనలు తెలియజేస్తున్నారు. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో 166 రోజులు జైల్లో ఉన్న కవిత ఈ రోజు సాయంత్రం 5 గంటలకు విడుదల అవుతున్నారు. ఈ సందర్భంలో వెంకటేష్ గౌడ్ చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశం అవుతున్నాయి. ఆయన, బీఆర్ఎస్ క్రమంగా బీజేపీలో విలీనం అవుతుందని, ఇది బీజేపీతో బీఆర్ఎస్ కుమ్మక్కు వల్లే జరిగిందని ఆరోపించారు.

## రైతులందరికీ బేషరతుగా రుణమాఫీ చేయాలి - తెలంగాణ రైతు సంఘం



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 27 (నిజం చెపుతాం)

తెలంగాణలో రైతులందరికీ రుణమాఫీ చేయాలని ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. మిర్యాలగూడ రైతు వేదిక కార్యాలయం ముందు జరిగిన ధర్నాలో ఆయన మాట్లాడుతూ, రుణమాఫీ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొంతమంది రైతులకు మాత్రమే లబ్ది చేకూర్చి, మిగతా రైతులకు మోసం చేసిందని అన్నారు.రైతులకు బేషరతుగా రుణమాఫీ ఇవ్వాలని రైతు సంఘం నాయకులు ఒక గొప్ప పిలుపునిచ్చారు. ఈ సందర్భంలో ఏఐకేఎస్ నాయకులు రైతుల బాధలను బహిరంగంగా వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకొని, రైతులందరికీ రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేయాలని వారు డిమాండ్ చేశారు.దీని గురించి అధికారి ఏవో కి వినతిపత్రం అందజేసినట్లు కూడా రైతు సంఘం నాయకులు తెలిపారు. ఈ చర్య రైతుల సంక్షేమానికి ముఖ్యమని, ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడాలని వారు సూచించారు.

## గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం



**-ఆవుల నరసింహ యాదవ్ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు**

రామన్నపేట ఆగస్టు 27 (నిజం చెపుతాం)

మండలంలోని నీర్నెముల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు ఆవుల నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం ఐ లవ్ నీర్నెముల ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికై ఎల్లవేళలా ముందు ఉంటామని, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసే దిశగా అడుగులు వేస్తూ గ్రామానికి మా సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని అన్నారు. ఎమ్మెల్యే వేముల వీరేశం అండదండలు గ్రామానికి నిండుగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఓర్సు తిరుమలయ్య, ఆవుల మురళి, ఆవుల పర్వతాలు, నోముల స్వామి, సుర్వి బాలరాజు, పాక నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 2 కర్ణాటకలో ఐ.ఎఫ్.డబ్ల్యూ.జే 78 జాతీయ కౌన్సిల్ మహాసభలను విజయవంతం చేయండి

**తెలంగాణా జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు షానూర్ బాబా**



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఆగస్టు 27(నిజం చెపుతాం)

దేశవ్యాప్తంగా సుదీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు (ఐ.ఎఫ్.డబ్ల్యు.జె)78వ జాతీయ కౌన్సిల్ సమావేశాలు కర్ణాటక రాష్ట్రంలోని తుంకూరు జిల్లా టిప్టూర్ రీజినల్ సెంటర్ లో సెప్టెంబర్ 2న జరుగుతాయని తెలంగాణా జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్.షానూర్ బాబా పిలుపునిచ్చారు. మంగళవారం రోజున జిల్లా కార్యాలయంలో జర్నలిస్టుల సమావేశంలో షానూర్ బాబా పాల్గొని మాట్లాడుతూ... కర్ణాటక రాష్ట్రంలో టిప్టూర్ లో రాష్ట్ర అధ్యక్షులు శివానంద్ తగ్గూర్ అధ్యక్షతన ఈ జాతీయ కౌన్సిల్ మహాసభలు మూడు రోజులు జరుగుతున్నాయని దేశంలో ఉన్న ఐఎఫ్డబ్ల్యూజే కమిటీ అనుబంధ సంఘాల రాష్ట్ర కమిటీ నాయకులు మరియు అన్ని జిల్లాల అధ్యక్షులు,కమిటీ సభ్యులు, హాజరవుతున్నారని ప్రతి ఒక్కరూ పాల్గొని జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహమ్మద్ కాజఫసివుద్దీన్,జిల్లా గౌరవ అధ్యక్షులు చిన్నబత్తిని మత్యాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న,జిల్లా కార్యదర్శి మహమ్మద్ అబ్దుల్ రహమాన్,జిల్లా కోశాధికారి బైరపాక సీరిల్,జిల్లా కార్యవర్గ సభ్యులు జి.శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు పాల్గొన్నారు.

## సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయండి



వలిగొండ ఆగస్టు 27 (నిజం చెపుతాం)

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కొట్లాడిన ఉద్యమకారుల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని భువనగిరి నియోజకవర్గ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు జోగు అంజయ్య ప్రభుత్వానికి ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. ఇప్పటికే అనేకమంది ఉద్యమకారులు చనిపోయారని మరి కొంతమంది ఆర్థికంగా నష్టపోయి రోడ్డున పడ్డారని అలాంటి వారిని గుర్తించి ఆదుకోవాలని అన్నారు. తెలంగాణ సమరయోధులుగా గుర్తింపు కార్డులు ఇచ్చి ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారంగా 25 వేల రూపాయల పెన్షన్, 250 గజాలు ఇంటి స్థలం ఇచ్చి ఆదుకొని ప్రభుత్వం మరో చరిత్ర తిరగరాయాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో వలిగొండ మండల అధ్యక్షులు మారగోని శ్రీనివాస్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## బీజేపీతో బీఆర్ఎస్ కుమ్మక్కు: కవితకు బెయిల్ ముత్యాల యాదవ్



మునుగోడు ప్రతినిధి ఆగస్టు 27 (నిజం చెపుతాం)

మునుగోడు కాంగ్రెస్ పార్టీ జనుగల ముత్యాలు కాంగ్రెస్ నాయకులు, బీజేపీతో బీఆర్ఎస్ కుమ్మక్కుతోనే ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు బెయిల్ రావడం జరిగిందని ఆరోపించారు. ముత్యాలు యాదవ్ ప్రకారం, ఢిల్లీ బీజేపీ నేతల చుట్టూ తిరిగి, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర రావు కూతురు కవితకు ఈ బెయిల్ తెచ్చుకున్నారు. ఇతర రాజకీయ నాయకులు మరియు పార్టీలు ఈ ఆరోపణలపై కఠినమైన స్పందనలు తెలియజేస్తున్నారు. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో 166 రోజులు జైల్లో ఉన్న కవిత ఈ రోజు సాయంత్రం 5 గంటలకు విడుదల అవుతున్నారు. ఈ సందర్భంలో ముత్యాలు యాదవ్ చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశం అవుతున్నాయి. ఆయన, బీఆర్ఎస్ క్రమంగా బీజేపీలో విలీనం అవుతుందని, ఇది బీజేపీతో బీఆర్ఎస్ కుమ్మక్కు వల్లే జరిగిందని ఆరోపించారు...

## ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ను తుంగతుర్తి కేంద్రంలో ఏర్పాటు చేయాలని బిఆర్ఎస్ నాయకులు ఎమ్మార్వోకి వినతి



తుంగతుర్తి ఆగస్టు 27 నిజం చెపుతాం

తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేస్తున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ను ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు రవికుమార్ కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలిపి తహశీల్దార్ కంట్లమయ్యకు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను తిరుమలగిరి మండలం తొండ గ్రామంలో ఏర్పాటు చేయాలనే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని, తుంగతుర్తి విద్య, వైద్యం, రవాణా ఇలా అన్ని రంగాల్లో వెనుకబడిందని, తుంగతుర్తి ప్రాంత అభివృద్ధి కోసం అధికారులు, ప్రజా ప్రతినిధులు సహకరిస్తూ నియోజకవర్గానికి మంజూరైన ఇంటిగ్రేటెడ్ స్కూలు ఏర్పాటు చేసే విధంగా కృషి చేయాలని కోరారు. త్వరలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు కోసం స్థానిక ఎమ్మెల్యేను, జిల్లా కలెక్టర్ ను కలవనున్నట్లు తెలిపారు. బిఆర్ఎస్ నాయకులు బొంకూరి మల్లేష్, బొజ్జ సాయికిరణ్,గడ్డం సోమేష్, కొండగడుపుల వెంకటేష్, తడకమళ్ళ మల్లికార్జున్, పడమటి మధు, బొంకూరి నాగరాజు, చింతకుంట్ల సురేష్, తడకమల్ల మధు, కడియం గోపి , కొండగడుపుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల సవరణ సక్రమంగా నిర్వహించాలి



నాగారం తాసిల్దార్ బ్రహ్మయ్య...

తుంగతుర్తి ప్రతినిధి ఆగస్టు 27నిజం చెపుతాం

18 సంవత్సరాలు నిండే ప్రతి ఒక్కరు ఓటు హక్కును కల్పించాలని నాగారం తాసిల్దార్ బ్రహ్మయ్య అని అన్నారు. మంగళవారం నాగారం మండల తాసిల్దార్ కార్యాలయంలో బిఎల్ఒ ల ట్రైనింగ్ సమావేశంలో మాట్లాడుతూ ఓటర్, పేరు ఇంటి, అడ్రస్ ,ఇతర సవరణ లు ఉంటే సవరించి యాప్ లో నమోదు చేయాలని సూచించారు. బి ఎల్ ఓ లు 58 రోజులపాటు జరిగే కార్యక్రమంలో ఇంటింటి నీ సందర్శించాలన్నారు . ఓటర్ జాబితాలో ఒకే కుటుంబానికి చెందిన వారిని అందర్నీ కూడా ఒకే బూతు లో వచ్చే విధంగా సిద్ధం చేయలన్నారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ షాహిని బేగం, తుంగతుర్తి నియోజకవర్గ మాస్టర్ ట్రైనర్ సత్యనారాయణ రెడ్డి, చింతమల్ల రమేష్, బి ఎల్ ఓ లు , పంచాయతీ కార్యదర్శి లో పాల్గొన్నారు

## కళమ్మకు పలువురు నాయకుల.. నివాళులు.

తుంగతుర్తి ప్రతినిధి ఆగస్టు 27నిజం చెపుతాం న్యూస్

నాగారం మండల పరిధిలోని పేరబోయిన గూడెం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గండమల్ల లక్ష్మయ్య సతీమణి గండమల్ల కలమ్మ సోమవారం అనారోగ్యం తో మృతిచెందారు. మంగళవారం పలువురు నాయకులు మృతురాలి కుటుంబాన్ని సందర్శించి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబలను పరామర్శించారు. పరామర్శించిన వారిలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు అనెపర్తి జ్ఞాన సుందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు, మండల పార్టీ అధ్యక్షుడు తుడుచు లింగయ్య, యూత్ అధ్యక్షుడు యలమకంటి సోమయ్య సీనియర్ నాయకులు జాజుల వీరయ్య పానుగంటి నరసింహారెడ్డి, కమటం శ్రీనివాస్,ఈదుల రమేష్ చంద్ర పేరబోయిన నాగరాజు, ఉప్పలయ్య, కొలిపాక సాయికుమార్, వెంకన్న, శ్రీనివాస్, ఎల్లయ్య, ఎల్లయ్య, మల్లేష్, లింగయ్య మహేందర్, మహేష్, తదితరులు ఉన్నారు

## అమెరికాలో చనిపోయిన పాతర్లపాడు వాసి ప్రవీణ్ విషయాన్ని కేంద్రమంత్రికి తెలియజేసిన సంకినేని వెంకటేశ్వరరావు



సూర్యాపేట ఆగస్టు 27 నిజం చెపుతా%శీ% న్యూస్

ధైర్యంగా ఉండండి ప్రవీణ్ డెడ్ బాడీని తొందరలోనే గ్రామానికి తెప్పిస్తాం

అమెరికాలో చనిపోయిన పాతర్లపాడు వాసి ప్రవీణ్ తండ్రితో ఫోన్ లో మాట్లాడి ఓదార్చిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

ఆత్మకూరు(%వా%) మండలం పాతర్లపాడు గ్రామానికి చెందిన తాప్సీ ప్రవీణ్ కుమార్ అమెరికాలో ప్రమాదవశాత్తు స్విమ్మింగ్ పూల్ లో పడి మృతి చెందడంతో తప్సీ ప్రవీణ్ డెడ్ బాడీని గ్రామానికి తీసుకురావడానికి బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు తెలియజేసిన వెంటనే తక్షణమే స్పందించి కేంద్ర హోం శాఖ సహాయ మంత్రులు బండి సంజయ్ ఫోన్ లో మాట్లాడి ఘటన వివరాలను తెలియజేసిన అనంతరం ప్రవీణ్ తండ్రీ నాగయ్యతో కేంద్ర మంత్రి బండి సంజయ్ ఫోన్ లో మాట్లాడుతూ మీరు బాధపడకండి... ధైర్యంగా ఉండండి డెడ్ బాడీని మీ గ్రామానికి తీసుకువచ్చే బాధ్యత మాది అని మాట ఇవ్వడం జరిగింది...

## రాజ్యాధికార సాధనే లక్ష్యంగా వికలాంగుల ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని సంఘం ఆరవ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేష్ వెల్లడి ..

### ఢిల్లీలో ఎర్రకోటపై..



సూర్యాపేట జిల్లా ఆగస్టు 27 నిజం చెపుతా న్యూస్

తెలంగాణలో గోల్కొండ కోటపై వికలాంగుడే జాతీయ జెండా ఎగరవేసే రోజు వచ్చేంతవరకు దేశంలో రాష్ట్రంలో ఉన్న రాజకీయ పార్టీలపై రాజీలేని పోరాటం కొనసాగిస్తామని రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ ఉద్ఘాటన

రాజ్యాధికార సాధనే లక్ష్యంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ అన్నారు సూర్యాపేట జిల్లా దురాజ్ పల్లి లో నిర్వహించిన సంఘం ఆరవ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ ఇటీవల అనారోగ్యంతో మరణించిన తన తల్లి సంఘం జాతీయ గౌరవ అధ్యక్షురాలు గిద్దె భాగ్యమ్మ గారి మృతి పట్ల సంఘం నేతలతో కలిసి మౌనం పాటించి ఘనంగా నివాళులర్పించారు అనంతరం సంఘం జెండాను ఆవిష్కరించి సంఘం నేతలు ఏర్పాటు చేసిన కేకును కట్ చేసి పలువురు నిరుపేదలకు పండ్లు పంపిణీ చేసి మొక్కలు నాటిన అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడిన భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ 78 ఏళ్ల స్వతంత్ర భారతావనిలో రాజ్యాధికారానికి దూరమై దుర్భర జీవితాలు గడుపుతున్న వికలాంగుల సమాజానికి రాజకీయ రిజర్వేషన్ కల్పించేందుకు దేశంలో రాష్ట్రంలో ఉన్న రాజకీయ పార్టీలు నేటికీ ముందుకు రాకపోవడం దురదృష్టకరమని తన తల్లి గిద్దె భాగ్యమ్మ గారి స్ఫూర్తితో దేశంలో రాష్ట్రంలో ఉన్న రాజకీయ పార్టీలపై రాజ్యాధికార సాధనే లక్ష్యంగా ఉద్యమాన్ని ఉధృతం చేసి దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోటపై తెలంగాణాలో గోల్కొండ కోట పై వికలాంగుడే జాతీయ జెండా ఎగురవేసే రోజు వచ్చేంతవరకు దేశంలో రాష్ట్రంలో ఉన్న రాజకీయ పార్టీలపై రాజీలేని పోరాటం కొనసాగిస్తామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో వికలాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు మీనమేషాలు లెక్కించడం దురదృష్టకరమని తక్షణమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో వికలాంగులకు ఇచ్చిన హామీలు అన్ని నెరవేర్చాలన్నారు పంచాయతీరాజ్ చట్టాన్ని సవరించి గ్రామపంచాయతీలో వికలాంగులకు కో ఆప్షన్ సభ్యులుగా అవకాశం కల్పించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందుకు రావాలని డిమాండ్ చేసిన ఆయన అసెంబ్లీ ఎన్నికల్లో వికలాంగులకు ఇచ్చిన హామీలు అమలు చేసేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందుకు రాకుంటే తన తల్లి గిద్దె భాగ్యమ్మ స్ఫూర్తితో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గంలో వేలాదిమంది వికలాంగులతో కలిసి త్వరలో ఆమరణ దీక్షకు దిగుతానని వెల్లడించారు సంఘం జిల్లా అధ్యక్షుడు కుర్ర గోపి యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్య బాబు సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు గోగుల శేఖర్ రెడ్డి సంఘం జిల్లా క్రమశిక్షణ కమిటీ చైర్మన్ జంజీరాల సుధాకర్ సంఘం రాష్ట్ర నాయకులు గుణగంటి వెంకటేశ్వర్లు గౌడ్ సంఘం జిల్లా సీనియర్ ఉపాధ్యక్షులు కొండ సైదులు యాదవ్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మున్న మధు యాదవ్ జిల్లా మహిళా నాయకురాలు పైడి వీరమ్మ జిల్లా నాయకులు మంచాల వెంకన్న కట్టకోల ఎల్లయ్య గౌడ్ ఆత్మకూరు మండల నాయకులు ఆరూరి బాబు బండ నాగరాజు కోడెల ఉప్పయ్య కలమ్మ తదితరులు పాల్గొన్నారు

## ప్రథమ వర్ధంతి కార్యక్రమం



సూర్యాపేట ఆగస్టు 27 నిజం చెపుతాం న్యూస్

ప్రథమ వర్ధంతి కార్యక్రమంకు హాజరై వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించిన కెక్కిరేణి నాగయ్య గౌడ్, భైరు వెంకన్న గౌడ్,రాపర్తి శ్రీనివాస్ గౌడ్, పల్స వెంకన్న గౌడ్,కెక్కిరేణి ఆనంద్ గౌడ్ రాపర్తి రాము రాపర్తి సైదులు రాపర్తి లక్షమయ్య,భూపతి శ్రీనువాస్ సాయి,పర్శి నగేష్ తదితరులు పాల్గొన్నారు

## వెల్ఫేర్ బోర్డునీ ఇన్స్యూరెన్స్ కంపెనీలకు అప్పజెప్ప వద్దు..




నెమ్మాది వెంకటేశ్వర్లులి

సూర్యాపేట ఆగస్టు 27 నిజం చెపుతాం న్యూస్

సీఐటీయూ జిల్లా కార్యదర్శ

భవన నిర్మాణ సంక్షేమ బోర్డ్ నిధులను కేంద్ర ప్రభుత్వం ఇన్స్యూరెన్స్ కంపెనీలకు అప్ప జెప్పే విధానానికి స్వస్తి చెప్పాలనిసీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు...మంగళ వారం నాడు సీఐటీయూ అఖిల భారత పిలుపు మేరకు దేశా వ్యాపితంగా అన్నీ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట జరిగిన నిరసన కార్యక్రమం లో బాగంగా సూర్యాపేట కలెక్టర్ కార్యాలయం ఎదుట భవన నిర్మాణ కార్మిక సంఘం ఆద్వర్యం పెద్ద ఎత్తున ధర్నా చేశారు... ఈ సందర్భంగా నెమ్మాది మాట్లాడుతూ సూర్యాపేట్ జిల్లాలో 1.50,000 మంది ఉన్నారనీ ప్రస్తుతం ప్రమాద భీమా ఆరు లక్షలు సహజ మరణానికి సహజ మరణానికి ఒక లక్ష రూపాయలు మరియు దహన సంస్కారాలకు , పెళ్లి,కానుపు ప్రసూతి సహాయము కొరకు 30 లక్షలు చొప్పున అరకొరగా ఇస్తున్నారని వీటిని సంక్షేమ బోర్డ్ నిధులను ఇన్సెరెన్స్ కంపెనీలకు అప్పచెప్పడానికి ప్రతి పాదనలు కేంద్ర ప్రభుత్వం చేయడం సంక్షేమ బోర్డ్ ను ఎత్తి వేసే విధానం తప్ప మరొకటి కాదన్నారు... మొత్తంగా దేశం లో ఉన్న కోట్లాది మంది భవన నిర్మాణ కార్మికులు కోట్లాది మంది పోరాడి సాధించుకున్న సంక్షేమ బోర్డ్ ను లేకుండా చేసీ కార్మికుల హక్కులను హరించ వేయడం తప్ప వేరేది లేదన్నారు... కార్మిక శాఖ కార్యాలయం లో జరుగుతున్న అవినీతిపై విచారణ చెప్పటాలని, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే ఆరు గ్యారింటీలను భవన నిర్మాణ కార్మికులకు వర్తింప చేయాలనీ, రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు కార్డు ఉన్న ప్రతి కార్మికునికి టూ వీలర్ వాహనాన్ని ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు... ప్రమాద భీమా ను దరఖాస్తు చేసుకున్న నెల రోజుల లోపులనే భాదిత కుటుంభాలకు అందజేయాలని నెమ్మాది కోరారు...ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు మల్లయ్య , సీఐటీయూ జిల్లా కమిటి సభ్యులు సాయి కుమార్, ఎల్లయ్య లింగయ్య రాము, వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## ఇందిరా మహిళా శక్తి పాడి గేదెల లబ్ధిదారుల ఎంపిక అవగాహన సదస్సు



పెన్ పహాడ్ ప్రతినిధి ఆగస్టు 27 నిజం చెప్పుతాం:

ఇందిరా మహిళా శక్తి పథకంలో పాడి గేదెల లబ్ధిదారుల ఎంపిక మరియు అవగాహన సదస్సు మంగళవారం మండల కేంద్రంలోని సెర్ప్ కార్యాలయంలో మండలం మహిళా రైతులకు గేదెల పెంపకం పై డైరీ పై అవగాహన సదస్సు జరిగినది మహిళ శక్తిలో భాగంగా పాడి పశువుల పెంపకం కింద మండలానికి 60 యూనిట్లు మంజూరైనాయి సంఘములో సభ్యురాలుగా ఉండి పాడి గేద ఒకటి కలిగి ఉండి మరొక పాడి గేదె కోసం సంఘ బంధాల ద్వారా లబ్ధిదారుల గుర్తించటం జరిగినది లబ్ధిదారులలో పాడి గేదెలపై అవగాహన సదస్సు వెటర్నరీ డాక్టర్ ఆధ్వర్యంలో ఎర్రంశెట్టి కిరణ్ కుమార్ ,వెంకన్న పశు వైద్యాధికారులు వారి పర్యవేక్షణలో గేదెల పెంచటం పై అవగాహన జరిగింది లబ్ధిదారులు పాడి గేదెలు వేరే రాష్ట్రంలో కొనుగోలు చేయాలని శ్రీనిధి డబ్బుల ద్వారా కొనుగోలు చేయాలని సూచించడం జరిగినది గేదెలు కొనుగోలు కోసం జిల్లా కమిటీ మరియు మండల కమిటీల ద్వారా కొనుగోలు చేయాలని లబ్ధిదారులకు సూచించారు ఈ కార్యక్రమంలో ఏపిఎం అజయ్ నాయక్, మండల సమైక్య అధ్యక్షురాలు మంజుల, కళ్యాణి, జయమ్మ ,ఆశ ,విజయ, పద్మ, నిర్మల, కవిత ,ధనలక్ష్మి ,రమణ మరియు వివో ఏ లు లబ్ధిదారులు పాల్గొన్నారు.....

## తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా చలిగంటి



పెన్ పహాడ్ ఆగస్ట్ 27 నిజం చెపుతాం:

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టి డబ్ల్యూ) రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా సీనియర్ పాత్రికేయులు మండల పరిధిలోని లింగాల గ్రామానికి చెందిన చలిగంటి పుల్లారావు రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఆదివారం సూర్యాపేట జిల్లాలో నిర్వహించిన జిల్లా మూడవ మహాసభల్లో జరిగిన జిల్లా కమిటీ ఎన్నికల్లో ఈ ఎన్నిక జరిగింది ఈ సందర్భంగా పుల్లారావు మాట్లాడుతూ జర్నలిస్టులకు అందుబాటులో ఉండి జర్నలిస్టుల సమస్యల పట్ల టిడబ్ల్యూజేఎఫ్ పక్షాన జిల్లా కమిటీతో కలిసి నిరంతరం పోరాడుతానని తన ఎన్నిక పట్ల సహకరించిన రాష్ట్ర కమిటీకి నూతనంగా మూడోసారి జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన అయితబోయిన రాంబాబు, ప్రధాన కార్యదర్శి బుక్క రాంబాబు జిల్లా కమిటీ, మండల కమిటీ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు అనంతరం తన తోటి మండల పాత్రికేయ మిత్రులు ఆయనను ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు...


## చిన్ని కృష్ణుడు, గోపికల వేషధారణలో సందడి చేసిన చిన్నారులు



కోదాడ, ఆగస్టు 27 (నిజం చెపుతాం)

కోదాడ పట్టణంలోని కృష్ణాష్టమి వేడుకలను పురస్కరించుకొని మంగళవారం ఘనంగా నిర్వహించారు. హిందూ ఇతిహాసాలలో శ్రీ మహావిష్ణువు ఎనిమిదో అవతారం శ్రీకృష్ణుని జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నారి బాలబాలికలు గోపికలుగా చిన్న కృష్ణుడుగా వేషదారణలో దర్శనమిచ్చి కనువిందు చేశారు. కోదాడ కు చెందిన చామర్తి అనిల్ జ్ఞానేశ్వరి ల ముద్దుల గారాలపట్టి చామర్తి సితార గోపిక వేషంలో చిన్ని కృష్ణుడితో ఆడుకునే సన్నివేశాలు పలువురుని ఆనందింప చేసాయి పలువురి పిల్లల గంజి నియాష్ వర్షిక సంప్రదాయ వేషదారణను పలువురు అభినందించారు. మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుంటూ పిల్లలు నైతిక విలువలతో సమాజంలో రాణించాలని తల్లిదండ్రులు కోరారు.

## మోత మోగిస్తున్న దోమలు వైరల్ జ్వరాల విజృంభన



పెన్ పహాడ్ ప్రతినిధి ఆగస్టు 27 నిజం చెబుతాం:

మోత మోగిస్తున్న దోమలు వైరల్ మలేరియా చికెన్ గున్యా జరాలతో మండల పరిధిలోని వివిధ గ్రామాలలో విపరీతమైన దోమలతో ప్రజలు అనారోగ్యం పాలవుతు న్నారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు ప్రధానంగా మారుమూల గ్రామాల్లో పారిశుద్ధ్య లోపంతో జనం ఇబ్బందులు పడుతున్నారు గ్రామపంచాయతీలకు నిధులు లేని కారణంతో కార్యదర్శులు పనులు చేయలేక పోతున్నారు రోజురోజుకు పెరుగుతున్న వైరల్ జ్వరాలతో ప్రజలు భారీ సంఖ్యలో ఆసుపత్రుల బాటలు పడుతున్నారు ఇప్పటికైనా అధికారులు గ్రామాల్లో హైడ్రోక్లోరిడ్ దోమల నివారణ మందులు వేయాలని వివిధ గ్రామాల ప్రజలు కోరుతున్నారు మండల గ్రామ అధికారులు గ్రామాల్లో పర్యేక్షిస్తున్నప్పటికీ నిధుల లేని కారణంతో పనులు చేయలేకపోతున్నామని వారంటున్నారు..

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# వీధి కుక్కలను నియంత్రించలేని అధికారులు.

- కుక్కల దాడిలో లిగాయపడుతున్న ప్రజలు.
- ప్రభుత్వ ఆదేశాలు భేఖాతార్.



నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి) 27- ఆగస్టు

గుంటూరు జిల్లా, పొన్నూరు వీధి కుక్కలు బెడదను మరియు కుక్క కాటు నివారణ సంబంధించి పదమూడేళ్ల నుండి ఉన్న నియమాలు అనుసరించటంలో అధికారులు లోపబూయిష్టముగా ఉన్న కారణముగా మరియు అధికారుల అలసత్వముతో కూడిన నిర్లక్షంగా వ్యవహరించటం వలన, అన్యాయముగా పసిపిల్లలు, ముసలివారు గాయాలపాలై హాస్పిటల్స్ లో చికిత్సలు కొరకు, మరికొంతమంది ప్రాణాపాయస్థితిలో ఇబ్బంది పడుతున్నవారు రోజు వార్త పత్రికల్లో గమనిస్తున్నాము. మునిసిపల్ మరియు పంచాయత్ అధికారుల పబ్లిక్ నుండి వచ్చు కంప్లైంట్లు కారణముగా చూపుతూ వారి విధి నిర్వహణలో నిబంధనలకు అనుగుణముగా వ్యవహరించి పఠనము మరియు గ్రామా ప్రజల ఆరోగ్యాలకు భరోసా కల్పించే విధముగా చేయవలసిన రోజు వారి కార్యక్రమాలను విస్మరించి, వీధి శునకాలకు కుటుంబనియంత్రణ ఆపరేషన్లు మరియు రేబిస్ వ్యాధి నిర్మూలన వాక్సిన్లు విధిగా నిర్వహించమని రాష్ట్ర ప్రభుత్వమూ సంబంధిత మునిసిపల్ మరియు పంచాయత్ రాజ్ డిపార్ట్మెంట్ వారు సమయానుగుణముగా గవర్నమెంట్ ఆర్డర్లుతో నియమనిబంధనలుఆయా శాఖల అధికారులకు వారి లిమిట్స్ లేదా జ్యూరిస్డిక్షన్లో సక్రమముగా అమలు పర్చుమని ఆదేశాలు నిరంతరమూ జారీచేస్తున్న కూడా వాటిని అమలు పర్చటంలో ఆసక్తి కనపర్చకపోవటం ప్రజలకు రక్షణకు విగాతము కలిగే విధముగా అధికారుల వ్యవహారాసరలి ఉన్నది. కుక్కకాట్లు బారినపడి ఇబ్బంది పడుతున్న ప్రజలకు కంటితుడుపు చర్యలో భాగముగా వీధి కుక్కలను ప్రైవేట్ వ్యక్తులతో క్రూరముగా పట్టించి విషపు ఇంజక్షన్లు ద్వారా చంపించటము మరియు దూరప్రాంతాలకు తరలించటంతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేయుచు, ప్రభుత్వ అధికారులుగ వ్యవహరిస్తూ నిబంధనలకు మరియు చట్ట వ్యతిరేక కార్యక్రమలు ప్రోత్సహిస్తూ ప్రజలకు భద్రతా మరియు రక్షన కల్పించటంలో విఫలము చెంది ఉన్నారు. ఇకనైనా నిబంధనలకు అనుగుణముగా మరియు సుప్రీమ్ కోర్ట్ ఆదేశాలను బాధ్యతగా అమలుపరచవలసిందిగా అధికారులను కోరుచున్నాము.

# "కాకులతో పోటీ పడుతున్న పొన్నూరు ఖాకీలు" కథనంపై అర్బన్ సీఐ రవి కిరణ్ స్పందించారు...



నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)27- ఆగస్టు

గుంటూరు జిల్లా,పొన్నూరు అర్బన్ పోలీసులపై సోషల్ మీడియా లో పొన్నూరు పట్టణానికి చెందిన ఓ ఛానల్ టీవీ రిపోర్టర్ కథనానికి అర్బన్ సీఐ రవి కిరణ్ ఆయన కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. సదరు ఛానల్ రిపోర్టర్ పోలీసులపై తప్పుడు కథనాలు సోషల్ మీడియాలో పెట్టటంపై సిఐ రవి కిరణ్ ఘాటుగా స్పందించారు. నిజానికి నిడుబ్రోలు మార్కెట్ యార్డు దగ్గర ఎప్పటినుంచో పోలీస్ ఔట్ పోస్టు ఉందని ఆయన వివరించారు. పోలీస్ అవుట్ పోస్టులో సిబ్బంది విధులు నిర్వహిస్తుం దగా అటుగా వెళుతున్న ఛానల్ రిపోర్టర్ రియల్ ఎస్టేట్ కు కాపలా కాస్తున్నట్లు చిత్రీకరించి సోషల్ మీడియాలో ప్రచురించాడని ఆయన వివరించారు. బాధ్యతగల మీడియా ప్రతినిధులు నిజాలు తెలుసుకోకుండా ఇటువంటి తప్పుడు కథనాలను సోషల్ మీడి యా లో పెట్టటం ఆరోగ్యకరం కాదని ఆయన తెలిపారు. నిజాలను నిర్భయంగా రాయ లే కానీ అబద్ధాలు వల్లించి పోలీసు వ్యవస్థ పై బురద చల్లటం మంచి పద్ధతి కాదని హితవు పలికారు. పోలీసులపై తప్పుడు కథనాలను ప్రచురించిన సదరు మీడియా ప్రతినిధి పై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తున్నట్లు సిఐ రవికిరణ్ తెలిపారు.

## అవగాహన సదస్సు

నిజం న్యూస్ ( ఎర్రగొండపాలెం ప్రతినిధి) ప్రకాశం జిల్లా ఎస్పీ. ఏఆర్. దామోదర్ ఆదేశాల మేరకు యర్రగొండపాలెం లో ఎస్సై చౌడయ్య తన సిబ్బంది తో కలిసి ద్విచక్ర వాహన దారులకు హెల్మెట్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణం ప్రధాన వీధుల్లో హెల్మెట్ లు ధరించి ద్విచక్ర వాహనాలు నడిపారు. ఎస్సై చౌడయ్య మాట్లాడుతూ.. హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహనాలు నడపడం వలన అనుకోకుండా జరిగే ప్రమాదాల నుండి ప్రాణాలతో సురక్షితంగా బయట పడ వచ్చని అన్నారు. అనుకోని ప్రమాదాల్లో ప్రాణాలు పోతే కుటుంబం మొత్తం ఇబ్బందులు పడతారని, అలాంటి పరిస్థితులు ఏ కుటుంబం లోను జరగ కూడదని తెలిసిన ఎస్సై. ద్విచక్ర వాహనాల పై ప్రయాణం చేసేటప్పుడు ప్రతి ఒక్కరు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని అన్నారు.

# చిన్న జడుమూరు గ్రామంలో మెడికల్ క్యాంపు



నిజం న్యూస్ గూడెం కొత్త వీధి మండలం అల్లూరి జిల్లా( ఆగస్టు 27 )

గూడెం కొత్తవిధి మండలంలో పేదవలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల చిన్న జడమూరు గ్రామంలో మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది.గ్రామంలో ఉన్న 15 మంది అనారోగ్యంతో బాధపడుతున్న రోగులకు రక్త పరీక్షలు చేసి మందులు ఇవ్వడం జరిగింది .ఎవరికి మలేరియా నమోదు కాలేదు. మొత్తం 50 మంది ఓ.పి చిన్న చిన్న వ్యాధులకు చికిత్స చేయడం జరిగింది డాక్టర్ మాట్లాడుతూ .గ్రామస్తులు అందరికి కాచి చల్లార్చిన నీరు తాగమని తెలియజేయడం జరిగింది. ద పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వేడి వేడి ఆహార పదార్థాలు తీసుకోవాలని తెలియజేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్, పి. కోమలి ,హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాసరావు, బాలరాజు ఎం పి హెచ్ ఓ అనీషా, ఎమ్ ఎల్ హెచ్ పి, మాధవి బంగారమ్మ ఏఎన్ఎం మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

# 90% రాయితీలతో రాజ్మా చిక్కుళ్ళ విత్తనాలను పంపిణీ



నిజం న్యూస్ గూడెం కొత్తవీధి అల్లూరి జిల్లా (ఆగస్టు 27)

ఈరోజు దామనపల్లి పంచాయతీ సచివాలయ నందు సర్పంచ్ కె రామకృష్ణ ఆధ్వర్యంలో ప్రభుత్వం అందిస్తున్న 90% రాయితీలతో రాజ్మా చిక్కుళ్ళ విత్తనాలను పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గత మాదిరిగా వ్యవసాయానికి ప్రోత్సహించడానికి ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని. కాబట్టి ప్రజలు గంజాయి ఇతర వ్యతిరేక పంటలపై మొగ్గు చూపకుండా వాటికి ప్రత్యేనమయ్య పంటలుగా లాభసాటిగా ఉన్న పంటల వైపు మొగ్గు చూపాలని కోరారు. రాజ్మా చిక్కుల విత్తనాలను చల్లుకుని ప్రతి ఒక్క రైతు ఈ గ్రాఫిక్ బుకింగ్ చేసుకోవాలని తెలియజేశారు. అలాగే వేసిన విత్తనాలకు ఇన్సూరెన్స్ కట్టుకున్నట్లయితే పంట నష్టం జరిగిన ప్రభుత్వం నుండి నష్టపరిహారం పొందడానికి అవకాశం ఉందని అన్నారు. అలాగే వ్యవసాయ శాఖ ద్వారా వ్యవసాయ అనుబంధ పనిముట్లను 50 శాతం సబ్సిడీతో ట్రాక్టర్లు.పవర్ టిల్లర్లు.యంత్ర పరికరం ఇవ్వటం జరుగుతుంది కాబట్టే ప్రజల సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. అలాగే ప్రభుత్వం వ్యవసాయానికి ఎంతగానో ప్రోత్సాహం అందిస్తుంది కాబట్టి ప్రభుత్వం అందిస్తున్న ప్రతి సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ జోసెఫ్. పంచాయతీ సెక్రెటరీ కళ్యాణ్ కృష్ణ సచివాల సిబ్బంది పాల్గొన్నారు అలాగే కూటమి నాయకులు సాగిన బాలరాజు. వార్డు మెంబర్లు తగ్గి కృష్ణారావు పాల్గొన్నరు

# విజ్ఞాన్స్‌లో వైభవంగా ఉట్టి ఉత్సవ వేడుకలు





చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో శ్రీకృష్ణాష్టమి వేడుకలను పురస్కరించుకుని ఉట్టి ఉత్సవాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు.

నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)27- ఆగస్టు

గుంటూరు జిల్లా, పొన్నూరు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ ఆనందం ఎక్కడ ఉంటుందో చిన్ని కృష్ణుడు అక్కడ ఉంటారని పేర్కొన్నారు. విద్యార్థులందరూ నిత్యం సంతోషంగా ఉంటూ చక్కగా చదువుకోవాలన్నారు. ఉట్టి ఉత్సవం ఐక్యతకు, సమష్టి తత్వానికి ప్రతీక అని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఉట్టి ఉత్సవంలో పాల్గొని ఉట్టిని పగలగొట్టారు. ఎంతో ఎత్తున ఉండే ఉట్టిని పగలగొట్టడం ద్వారా సమష్టి కృషితో ఏదైనా సాధించొచ్చనే విషయాన్ని తెలుపుతుందన్నారు. జీవితంలో ప్రతి విజయానికి సమష్టి కృషి ఎంతో అవసరమని వెల్లడించారు. ఇప్పటి నుంచే విద్యార్థులు నలుగురితో కలిసి మెలిసి పనిచేయడాన్ని అలవాటు చేసుకోవాలని సూచించారు. కృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా నిర్వహించిన ఉట్టి ఉత్సవం ఆద్యంతం ఉల్లాసాన్ని నింపింది. దాదాపు 50 జట్లు ఈ ఉట్టి ఉత్సవంలో పాల్గొన్నాయి. ఒక్కో జట్టులో 12 మంది చొప్పున ప్రాతినిధ్యం వహించి ఉట్టిని కొట్టే వేడుకల్లో పాలుపంచుకున్నారు. 12 మంది పిరమిడ్‌లా ఏర్పడి ఉట్టిని పగులగొట్టిన వైనం అబ్బురపరిచింది. యూనివర్సిటీ ప్రాంగణమంతా పండుగ వాతావరణం నెలకొంది. విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ఆకట్టుకోవడంతో పాటు విదేశీ విద్యార్థులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అనంతరం తక్కువ సమయంలో ఉట్టిని పగులగొట్టిన మొదటి మూడు టీమ్‌లకు నగదు బహుమతులతో పాటు ప్రశంసా పత్రాలను అందజేసారు. కార్యక్రమంలో ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆరుగురు చిన్నారులకు ఫిజియోథెరపీ



నిజం న్యూస్ )పొన్నూరు ప్రతినిధి)27- ఆగస్టు

గుంటూరు జిల్లా, పొన్నూరు పట్టణంలోని భవితా కేంద్రంలో మంగళవారం ఫిజియోథెరపీ క్యాంపు జరిగింది. ఈ క్యాంపులో డాక్టర్ జి ప్రియదర్శిని పాల్గొని ఆరుగురు చిన్నారులకు ఫిజియోథెరపీ చేశారు. అనంతరం అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారులను క్రమం తప్పకుండా భవితా కేంద్రానికి తీసుకువచ్చి ఫిజియోథెరపీ చేయించాలని ఆమె సూచించారు. ప్రభుత్వం ఉచిత ఫిజియోథెరపీ క్యాంపుల పై తల్లిదండ్రులు అవగాహన కలిగి ఉండాలని ఆమె సూచించారు. భవితా కేంద్రం ఉపాధ్యాయురాలు బి విజయకుమారి సిబ్బంది పాల్గొన్నారు.

# చీకటి నుండి వెలుగు రేఖ మీ నేత్రదానం...





### "39వ నేత్రదాన పక్షోత్సవాలు- ఆగస్టు 25 నుండి సెప్టెంబర్ 8 వరకు"

పార్వతీపురం ఆగస్టు 27, (నిజం చెపుతాం ప్రతినిధి) : "సర్వేంద్రియానం నయనం ప్రధానం" ఈ సృష్టిలో మానవునికి అన్నిటికంటే అపురూపమైనది, ప్రాధాన్యత కలది దృష్టి. కంటి వెలుగు లేకపోవడం అనేది ఒక శాపం. కాబట్టి ప్రతి ఒక్కరు కంటి ఆరోగ్యం సంరక్షణపై అవగాహన పెంపొందించుకోవాలి అని జిల్లా అందత్వ నివారణ సంస్థ నేత్ర వైద్య అధికారి జీరు నగేష్ రెడ్డి తెలిపారు.ముఖ్యముగా కార్నియా అందత్వం యొక్క ప్రాముఖ్యతను గుర్తించి నేత్రదానం చేయడానికి ముందుకు రావాలనే ఉద్దేశంతో ప్రతి ఏడాది ఆగస్టు 25 నుండి సెప్టెంబర్ 8 వరకు ఈ నేత్రదాన పక్షోత్సవాలు నిర్వహించడం జరుగుతుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ గణాంకాలు ప్రకారం అందత్వ కేసుల్లో 5 శాతం కార్నియా అంధత్వం ఆక్రమించి ఉన్నదని తెలుపుతుంది. మనదేశంలో 68 లక్షల మంది ఒకటి లేదా రెండు కళ్ళలో కార్నియా అంధత్వంతో బాధపడుతున్నట్టు, వీరిలో 10 లక్షల మంది రెండు కళ్ళు కూడా కార్నియా అంధత్వం వలన పూర్తిగా దృష్టి కోల్పోయారని తెలుస్తుంది. వీరిలో ఎక్కువ మంది చిన్నారులు .

### కార్నియల్ అందత్వానికి ప్రధాన కారణాలు

గాయాలు బారిన పడటం, కంటిలో రసాయనాలు లేదా ఇతర దుమ్ము, ధూళి పడడం వలన, వ్యవసాయం చేసే వారిలో వరి రేకు, చెరుకు రేకు కంటికి తగిలినప్పుడు సకాలంలో సరైన చికిత్స పొందకపోవడం వలన, నిర్లక్ష్యం చేయడం వల్ల శాశ్వతంగా అంధత్వం పొందుతున్నారు.

### నేత్రదానము ఎవరు చేయవచ్చు

నేత్రదానానికి వయసు, కులము, మతము, లింగ బేధము లేకుండా అందరూ కూడా నేత్రదానము చేయవచ్చు. రక్తపోటు,చక్కెర వ్యాధి కలవారు, ఆస్తమా కలవారు, గతంలో కంటి శస్త్ర చికిత్సలు చేసుకున్న వారు,కంటి అద్దాలు వాడుతున్న వాటి కూడా నేత్రదానము చేయవచ్చును.

### నేత్రదానంకు ఎవరి నేత్రాలు పనికిరావు

హెచ్ఐవి /ఎయిడ్స్, పచ్చకామర్లు (బి,సి) సెప్టిసీమియా ,లుకేమియా (బ్లడ్ క్యాన్సర్),రాబిస్ (కుక్కకాటు) మెదడు వాపుతో చనిపోయిన వారు నేత్రదానం చేయడానికి అర్హులు కారు.

### నేత్రదానం పక్రియ

ఒక వ్యక్తి మరణానంతరం ఆరు గంటల్లో నేత్రదానం చేయవచ్చును. నేత్రదానం చేయవలసిన వ్యక్తి ముందుగా నేత్రదాన ప్రతిజ్ఞ పత్రము ఇవ్వవలెను,లేదా మరణానంతరం కూడా వారి కుటుంబ సభ్యులు నేత్రదానంనకు ముందుకు రావచ్చును.నేత్ర దానము చేయవలసిన వారు సమీపంలోని గరివిడి కంటి ఆసుపత్రి వారిని గాని, మోషిన్ ఐ బ్యాంక్, విశాఖపట్నం వారిని గాని, శ్రీకాకుళం రెడ్ క్రాస్ సొసైటీ నేత్ర సేకరణ కేంద్రంనుగాని,సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లేదా జిల్లా కేంద్ర ఆసుపత్రిని సంప్రదించవలెను.మరణాంతరం దాత తలకింద తలగడను పెట్ట వలెను. రెండు కళ్ళను మూసివేసి నీటిలో ముంచిన పరిశుభ్రమైన తడి దూది గాని లేదా తడిరూమాలు గాని పెట్టవలెను. ఫ్యాను ఆపివేయాలి.

### నేత్రదానం ఆవశ్యకత

దేశంలో ప్రతి ఏడాది వివిధ కారణాల వలన 50 లక్షల పైచిలుకు మంది మరణిస్తున్నారు. కానీ దేశంలో 50,000 మంది మాత్రమే తమ మరణానంతరము నేత్రదానం చేస్తున్నారు. అంతేకాకుండా ప్రతి ఏడాది 25 వేలు కొత్త కార్నియా అందత్వ కేసులు నమోదు కాబడుతున్నాయి. మనదేశంలో కార్నియా అందత్వాన్ని తగ్గించాలంటే ప్రతి ఏడాది రెండు లక్షల మంది మరణానంతరము నేత్రదానం చేయవలసిన అవసరం ఉన్నది. ఇప్పటికే పలు స్వచ్ఛంద సంస్థలు చాలా కృషి జరుపుతున్నాయి. కానీ ప్రజలు ముందుకు రాకపోవడం చాలా శోచనీయం. ప్రజలు మరణానంతరము తమ కళ్ళను బూడిదపాలు కానివ్వకుండా, మట్టిపాలు కానివ్వకుండా ప్రతి ఒక్కరూ నేత్రదానమును ఒక కుటుంబ సాంప్రదాయంగా భావించి ముందుకు రావాలి. అధికారులు , విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు ఈ నేత్రదాన ఉద్యమాన్ని గ్రామాల్లో చేపట్టి ప్రజలకు అవగాహన కల్పించడం ద్వారా దేశంలో కార్నియా అంధత్వం తగ్గించి, లక్షలాది మంది అంధుల జీవితాల్లో వెలుగును ప్రసాదించవచ్చును. ఒకరి నేత్ర దానంతో మరో ఇద్దరి జీవితాల్లో వెలుగును ప్రసాదించిన వారికళ్ళలో పునర్జన్మను పొందవచ్చును.

కార్నియల్ అందులకు నేత్రదానంతోనే చూపు ప్రసాదించవచ్చు..

కార్నియల్ అంధులలో చూపును నేత్రదాతల నుంచి సేకరించిన కార్నియా మార్పిడి ద్వారా మాత్రమే ప్రసాదించవచ్చును. ప్రత్యామ్నాయం లేదు కాబట్టి ప్రజలందరూ నేత్రదానం పట్ల అవగాహన కలిగి ఎవరైనా మరణించిన తర్వాత వారి బంధువులు నేత్రదానానికై అంగీకరించి సమాచారాన్ని నేత్ర సేకరణ కేంద్రానికి వెంటనే తెలియజేయాలి. జిల్లాలో పారామెడికల్ ఆప్తాల్మిక్ అధికారుల ద్వారా నిర్వహిస్తున్న కంటి పరీక్ష శిబిరాల్లో నేత్రదానంపై అవగాహన సదస్సులు, ర్యాలీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా అందత్వ నివారణ అధికారి డా సుకుమార్ బాబు తెలిపారు.

# టమోటాలు వృధాగా పడవేయొద్దు :అనంత జాయింట్ కలెక్టర్



నిజం చెబుదాం అనంతపురం టౌన్ ప్రతినిధి నాగేంద్ర ఆగస్టు 27:

మోసెల్ కింద టమాటాను వృధాపడేయొద్దని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ సూచించారు. సోమవారం అనంతపురం కక్కలపల్లి టమాట మార్కెట్ను ఆయన సందర్శించారు. రైతులు వ్యాపారంతో మాట్లాడారు. టమోటా నో సెల్ పడేందుకు కారణమేంటని ప్రశ్నించారు. వర్షాల వల్ల మచ్చలు రావడంతో పంట కొనుగోలు చేయలేదని వ్యాపారులు తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. టమోటా రోడ్డు పక్కన పడవేయకూడదని, దగ్గర్లో డంపింగ్ యార్డ్ కు తరలించాలని సూచించారు.

# అనంతపురంలో దులీప్ ట్రోఫీ... ప్రేక్షకులకు ఫ్రీ ఎంట్రీ?



నిజం చొప్పుదాం అనంతపురం టౌన్ ప్రతినిధి నాగేంద్ర ఆగస్టు 27 :

దులీప్ ట్రోఫీకి అనంతపురం ఆర్టీటి క్రీడా మైదానం సిద్ధమవుతోంది. వచ్చెనెల 5న టోర్నీ ప్రారంభం కానుండగా 2 న భారత ఆటగాళ్లు అనంతపురం చేరుకుంటారు. అయితే ఈ మ్యాచ్లను స్టేజియంలో వీక్షించడానికి ప్రేక్షకులకు ఎలాంటి రుసుం లేకుండా అనుమతించనున్నట్లు సమాచారం. ఇక స్పోర్ట్స్ 18 నెట్వర్క్ లో ప్రత్యక్ష ప్రసారం అవుతాయి. 1962లో అనంతపురం లో జరిగిన ఇరానీ ట్రోఫీ తరువాత ఇలాంటి పెద్ద ఈవెంట్ జరగడం జిల్లా చెరిత్రలోనే మొదటిసారి.

# కసాపురంలో శ్రావణ మాస పూజలు



నిజం చెబుదాం అనంతపురం టౌన్ ప్రతినిధి నాగేంద్ర ఆగస్టు 27 :

కసాపురంలోనే ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి కి శ్రావణమాసం నాలుగో మంగళవారం సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారిని దర్శించుకునే ముక్కులో చెల్లించుకున్నారు. ఆంజనేయ స్వామి నామస్వరనతో ఆలయం మారుమోగింది.

# రైతులకు రాజ్మా విత్తనాలు పంపిణీ



నిజం న్యూస్ గూడెం కొత్త వీధి అల్లూరి సీతారామరాజు జిల్లా (ఆగస్టు 27

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలంలో మండల వ్యవసాయ అధికారి మధుసూదన్ రావు ఆధ్వర్యంలో రైతులకు 90% సబ్సిడీతో అధిక దిగుబడిని వచ్చే రాజ్మా విత్తనాలు పంపిణీ చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో జి కే వీది ఎంపీటీసీ రాజులమ్మ, మండల వైసీపీ వైస్ ఎంపీపీ లోతు దేవుడు, మండల టిడిపి అధ్యక్షుడు ముక్కలి రమేష్, జీకే విధి ఎస్సై అప్పలసూరి, పి ఏ సి ఎస్ చిన్నబ్బాయి , వీరి ఆధ్వర్యంలో పంపిణీ కార్యక్రమం చేయడం జరిగినది పలువురు నాయకులు, అధికారులు,ప్రసంగిస్తూ గిరిజన గ్రామాల్లో పూర్వం ఎలాగైతే బస్తాలు బస్తాలుగా పండించేవారు మళ్లీ పూర్వ వైభవం తీసుకురావాలని 90% సబ్సిడీతో వచ్చిన విత్తనాలను వృధా చేయకుండా డబ్బులుకి ఆశపడి వ్యాపారులకు అమ్ముకోకుండా రైతులందరూ పండించాలని వారు తెలిపారు మండలంలో ప్రతి సచివాలయ రైతు భరోసా కేంద్రాలలో ఈ రాజ్మా విత్తనాలు అందుబాటులో ఉన్నాయని ఆయా సచివాలయ అగ్రికల్చర్ అసిస్టెంట్లు ద్వారా పంపించే పడతామని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ అధికారి మధుసూదన్ రావు తెలిపారు.

# ఇంట గెలిచి రచ్చ గెలిచిన నల్లమిల్లి

- **అనపర్తి నుండి హస్తిన వరకు ఘనత**
- **చెదరని స్ఫూర్తితో ముందుకి సాగుతున్న ప్రజా నేత**

తూర్పుగోదావరి జిల్లా (అనపర్తి)ఆగష్టు 27..నిజం చెపుతాం న్యూస్.(చల్లా శ్రీనివాస్.. జిల్లా ఇంచార్జ్)

రాజకీయరంగంలో సరికొత్త ఒరవడి సృష్టించి, పదవి అంటే ప్రజాసేవకు వారధి అని భావించే నాయకుడు అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. గెలిచిన వెంటనే తనదైన శైలిలో నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు పరుగులు పెట్టిస్తున్న ఘనత నల్లమిల్లి సొంతం చేసుకున్నారు. అప్పట్లో అనపర్తి ఎమ్మెల్యేగా అనపర్తిని అభివృద్ధి బాట పట్టించిన తండ్రి స్వర్గీయ నల్లమిల్లి మూలారెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ,తండ్రికి తగ్గ తనయుడిగా ప్రస్తుత ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ప్రజల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు.



**ఉన్నత విద్యావంతుడు కావడంతో ..**

ప్రతీ సమస్యపై సమగ్ర విశ్లేషణ చేసే సామర్థ్యం నల్లమిల్లి దక్కించుకున్నారు. 2014లో టీడీపీ తరపున తొలిసారి ఎమ్మెల్యేగా శాసనసభలో అడుగుపెట్టి,తన ప్రసంగాల ద్వారా అనతికాలంలోనే రాష్ట్ర ప్రజల దృష్టిని ఆకర్షించారు. అనంతరం 2019 ఎన్నికల్లో శాసనసభలో లేకపోయినా ప్రజాక్షేత్రంలో నిరంతరం అలుపెరుగనిపోరాటం చేసారు. టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా చాలా క్రియాశీలక సేవలు అందించి టీడీపీ అధినేత చంద్రబాబుకు అత్యంత ఆత్మీయ నాయకుడిగా ముందు వరుసలో నిలిచారు. సార్వత్రిక ఎన్నికల ముందు జరిగిన అనూహ్య పరిమాణాలలో కూటమి అభ్యర్థిగా బీజేపీ తరపున పోటీ చేసి మరోసారి ఘన విజయంతో శాసనసభలో అడుగుపెట్టారు. ఎన్నికల ముందు జరిగిన పరిణామాల్లో నల్లమిల్లి కుటుంబం యొక్క లెగసి ప్రజా క్షేత్రంలో ఎగనివడింది.''గుంర్తు''ను గుర్తుపెట్టుకుని మరీ నల్లమిల్లికి ఓటు వేసారని రాజకీయ విశ్లేషకులు చెప్పిన మాట అక్షర సత్యం.ప్రస్తుతం బీజేపీ నాయకుడిగా అనపర్తి నుండి హస్తినకు నల్లమిల్లి ఘనత చేరింది అనుట అతిశయోక్తి కాదు.రాష్ట్ర, జాతీయ రాజకీయాల్లో నల్లమిల్లి తనకంటూ ప్రత్యేక స్థానాన్ని పొందటమే కాకుండా అనపర్తి నియోజకవర్గాన్ని త్వరలోనే ఒక రోల్ మోడల్ నియోజవర్గంగా తీర్చిదిద్దడానికి బృహత్తర ప్రణాళిక సిద్ధం చేసుకున్నారు. ప్రజానేతగా పేరుగాంచిన నల్లమిల్లికి సమీప భవిష్యత్తులో మరింత అత్యున్నత హోదా రావాలని కూటమి నాయకులు, నల్లమిల్లి అభిమానులు కోరుకుంటున్నారు. నల్లమిల్లి అంటే ప్రశ్నకి- సమాధానం, సమస్యకి- పరిష్కారం, ప్రజాభివృద్ధికి, సమాజ శ్రేయస్సుకు -అలుపెరుగని పయనం అని నల్లమిల్లి అభిమానులు పేర్కొంటున్నారు..జయహో టైగర్ నల్లమిల్లి అని నినాదిస్తున్నారు..

# లైన్ మెన్ లక్ష్మణ్ రావు కు మెరుగైన వైద్యం అందించి సీనియర్ డాక్టర్లను నియమించాలన్నారు

**చింతపల్లి జెడ్పిటిసి పోతురాజు బాలయ్య**



నిజం న్యూస్ అల్లూరి సీతారామరాజు జిల్లా( ఆగస్టు 27)

చింతపల్లి ప్రాంతీయ ఆసుపత్రిలో జరిగిన షాక్ సర్క్యూట్ గురించి సిబ్బంది ని అడిగి తెలుసు కొంటున్న జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య తరువాత ఆసుపత్రి సూపరింటెండెంట్ తో మాట్లాడుతూ మునుపెన్నడూ లేనివిధంగా విధంగా ఈమధ్యకాలంలో ఆసుపత్రిలో వరస సంఘటనలు జరుగుతున్నాయని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు.షాక్ సర్క్యూట్ లో గాయపడిన లైన్ మెన్ లక్ష్మణ్ రావు కు మెరుగైన వైద్యం అందించి త్వరగా కోలుకోనేలా చూడాలన్నారు.ముఖ్యంగా ఆసుపత్రి పరిపాలన అధికారులు( సూపరింటెండెంట్ గా) సీనియర్ డాక్టర్లను నియమించాలన్నారు.సరియైన పరిపాలన అవగాహన లేకనే ఇలాంటి సంఘటనలు చోటు చేసుకొంటూన్నాయనీ బావిస్తున్నానీ అన్నారు.దీనీపై గౌరవ కలెక్టర్ గారు గౌరవ పిఓ గార్ల దృష్టికి తీసుకుని వెళ్తానని చెప్పారు.అదే క్రమంలో ఖాళీగా ఉన్న మత్తు డాక్టర్, గైనకాలజిస్ట్, సర్జరీ డాక్టర్లను వెంటనే నియమించాలనీ సంబంధించిన అధికారులను కోరారు.అన్నీ ఉన్నా యాక్సిడెంటు కేసులకు, గర్భిణీ స్త్రీలకు ఆపరేషన్స్ చేయడానికి మత్తుమందు ఇచ్చే డాక్టర్ లేక జిల్లా ఆసుపత్రి కి రిఫర్ చేయాల్సి వస్తుందని అన్నారు.అన్నీ ఉన్నా అల్లుడు నోట్లో శని ఉన్నట్లు అన్న సందనంగా చింతపల్లి ఆసుపత్రి తీరుందనీ ఆవేదన వ్యక్తం చేశారు.తరువాత వార్డులో ఉన్న పేషెంట్లు పరిమార్చి వారికి అందుతున్న వైద్య సదుపాయాలు అడిగి తెలుసు కొన్నారు.ఈకార్రక్రమం లో జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు కంకిపాటి గిరిప్రసాదు, పార్టీ నాయకులు నరేష్, అశోక్ కుమార్ పాల్గొన్నారు.

# సాగుల గ్రామంలో పి.ఏం జన్మన్ కార్యక్రమం



నిజం న్యూస్ గూడెం కొత్త వీధి మండలం అల్లూరి జిల్లా (ఆగస్టు 27)

మండలంలోని దేవరపల్లి పంచాయతీ పరిధిలోనీ మారుమూల గ్రామమైన సాగుల గ్రామంలో జీ.కే వీధి ఎంపీడీవో ఉమామహేశ్వర రావు ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రధానమంత్రి జన జాతి ఆదివాసి నాయ మహా అభియాన్( పీ.ఏం జన్మన్) కార్యక్రమం భాగంగా అవగాహన కల్పిస్తూ,గ్రామంలో ఆధార్ కార్డులు ఎంతమందికి రాలేదు ఆధార్ అప్డేట్ అందరూ చేసుకున్నారో లేదో అడిగి తెలుసుకోన్నారు. ఆర్ఓఎఫ్అర్ పట్టాలు ఇవ్వడం జరిగిందనీ,పిఎం జన్మన్ అకౌంట్స్ ఓపెనింగ్ చేయించడం జరుగుతుందని అలాగే ఆ గ్రామంలో పెన్షన్స్ ఎంతమందికి వస్తుందో అడిగి తెలుసుకోవడం జరిగింది పక్క హౌసెస్ ఎన్ని మంజూరు అయ్యాయో తెలుసుకోవడం జరిగింది గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామాల్లో వాటర్ ప్రాబ్లం ఎక్కువగా ఉంది అని తెలపడం జరిగింది వాటర్ ట్యాంక్ కావాలని కోరడం జరిగింది జనజీవన స్రవంతిలో సోర్స్ నుండి వాటర్ రావడం లేదని గ్రామస్తులు తెలపడం జరిగింది ఈ గ్రామంలో ఉన్న సమస్యలపై పై అధికారుల దృష్టికి తీసుకెళ్తామని ఎంపీడీవో తెలిపారు అలాగే వైద్య పరంగా హెల్త్ వర్కర్లు వీక్ గా ఉన్న కొంతమంది గ్రామస్తులకు టెస్టులు చేయడం అందరికీ నెగిటివ్ వచ్చినట్టు తెలిపారు ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ ఉప సర్పంచ్ పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది,ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక తవ్వకాలకు ఏర్పాట్లు పూర్తిచేయాలి



పార్వతీపురం, ఆగష్టు 27(నిజం చెపుతాం ప్రతినిధి) : భామిని మండలం కాట్రగడ్డ వద్ద గల ఇసుక ర్యాంపులో అందుబాటులోగల ఇసుకను గురువారం నుండి వెలికితీయుటకు ఏర్పాట్లు పూర్తిచేయాలని జిల్లా కలెక్టరు ఎ. శ్యామ్ ప్రసాద్ తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టరు కార్యాలయంలో జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ఇసుక తవ్వకం నీటిపారుదల శాఖ అధికారులు చేపట్టాలని, వాహనాలు రవాణాశాఖ అధికారులు చేపట్టాలని, సేకరించిన ఇసుకను స్టాకు పాయింటులో నిల్వచేయాలని తెలిపారు. ఇసుక సేకరించిన అనంతరం అమ్మకాలకు సంబంధించి ఇతర శాఖల అధికారులు వారికి అప్పగించిన పనులకు సిబ్బందిని వెంటనే కేటాయించి వారికి అవసరమైన శిక్షణ అందించాలని తెలిపారు. ఇసుక బుకింగు పాయింటు వద్ద ఇసుక అమ్మకాలను గూర్చిరేట్ల వివరాలతో బోర్డులను ఏర్పాటుచేయాలని, పోస్టర్లు అంటించాలని తెలిపారు. ఇసుక బుకింగు ప్రభుత్వం రూపొందించిన యాప్ ద్వారా చేసుకోవాలని, ప్రజలకు అవగాహన కొరకు ప్రచారం చేయాలని తెలిపారు. ఇసుక అమ్మకాలలో ప్రభుత్వం నిర్దేశించిన రుసుములు తప్ప ఎటువంటి అదనపు వసూల్లు చేయకూడదని, అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. స్టాకు పాయింటు వద్ద సి సి కెమెరాలు, బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు సిబ్బందికి సూచించారు. ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, కొమరాడ, సీతానగరం మండలాలలో ఇసుక అక్రమరవాణాపై పిర్యాదులు, వార్తలు వస్తున్నాయని అటువంటి వారిపై పోలీసు, రెవిన్యూ శాఖల అధికారులు కలిసి తనిఖీలు నిర్వహించి కఠిన చర్యలు తీసుకోవలసినదిగా రెవిన్యూ డివిజినల్ అధికారి కె.హేమలతను ఆదేశించారు.

ఈ సమావేశంలో జాయింటు కలెక్టరు ఎస్. ఎస్. శోబిక, రెవిన్యూ డివిజినల్ అధికారులు కె.హేమలత, ఎ.ఎస్.పి. ఒ. దిలీప్ కిరణ్, వి.వి.రమణ,జిల్లా పంచాయతీ అధికారి బి. సత్యనారాయణ, వంశధార ఇఇ రామచంద్రరావు, డిటిఓ ఎం. శశికుమార్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సెల్ఫ్ అసెస్మెంట్ పరీక్షలను చక్కగా నిర్వహించాలి



బలిజిపేట ఎంఈఓ 1 సామల సింహాచలం

పార్వతీపురం ఆగష్టు 27 (నిజం చెపుతాం ప్రతినిధి) : బలిజిపేట మండలం లోగల అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో సెల్ఫ్ అసెస్మెంట్ పరీక్షలను చక్కగా నిర్వహించాలని మండల విద్యాశాఖాధికారి 1 సామల సింహాచలం కోరారు.

మంగళవారం ఎంఈవో కార్యాలయంలో మండల స్థాయి పరీక్ష పత్రాల పంపిణీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సెల్ఫ్ అసెస్మెంట్ పరీక్ష పత్రాలను, ఓఎంఆర్ షీట్స్ ను ఆయా స్కూల్ కాంప్లెక్స్ వారీగా సిఆర్ఎంటిల ద్వారా పంపించేందుకు ఏర్పాట్లు చేశారు. ప్రతిరోజు స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని టీచర్లు ప్రశ్న పత్రాలను తీసుకువెళ్లాల్సి ఉంటుందన్నారు. ప్రశ్నా పత్రాలు లీక్ కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఈ విషయంలో హెచ్ఎం లదే పూర్తి బాధ్యత అని, ఏమాత్రం పొరపాటు జరిగినా కఠిన చర్యలు ఉంటాయని ఎంఈవో స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు చిలకలపల్లి హెచ్ ఎం మజ్జి గౌరీశంకర రావు, సీఆర్ఎంటీ లు, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వైఎస్ఆర్సిపి బీసీ సెల్ అధ్యక్షులు కొల్లేరు శ్రీనివాసరావు రాజీనామా

నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)27- ఆగస్టు

గుంటూరు జిల్లా,పొన్నూరు వైఎస్ఆర్సిపి బీసీ సెల్ అధ్యక్షులు కొల్లేరు శ్రీనివాసరావు తన పదవికి రాజీనామా చేశారు. స్థానిక ఆయన నివాసం వద్ద మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి పార్టీకు వైఎస్ఆర్సిపి పట్టణ బీసీ సెల్ అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2018 ఏలూరులో జరిగిన బీసీ గర్జన సభలో వైఎస్ఆర్సిపి అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి బీసీలకు ఇచ్చిన హామీలను నమ్మి తాను పార్టీలోకి వచ్చినట్లు తెలిపారు. ఈరోజు వరకు తాను పార్టీ కోసం పని చేసినట్లు తెలిపారు. వైయస్ఆర్సీపీ పార్టీలో బీసీలకు జరిగింది ఏమీ లేదని ఆయన దుయ్యబట్టారు. మాయమాటలతో బీసీలను ఓటు బ్యాంకుగా వాడుకొని మోసం చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వైఎస్ఆర్సిపి పార్టీలో ఒక్క రెడ్డి సామాజిక వర్గానికి మాత్రమే నింపుకొని మిగిలిన వారిని రాజకీయ అవసరాలకు వాడుకొని వదిలేసారని ఆయన ఆరోపించారు . తమను ప్రత్యర్థ పార్టీలపై లేనిపోని నిరాధార ఆరోపణలు చేయించి మమ్మల్ని పశువులను చేయటం జరిగిందని ఆయన వాపోయారు . స్థానిక శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పై మా చేత లేనిపోని విమర్శలు చేయించిన హాఫ్ టికెట్లు ఫుల్ టికెట్లు అందరూ నియోజకవర్గాన్ని వదిలి పారిపోయారని ఆయన దుయ్యబట్టారు. ఈ విషయంలో మమ్మల్ని బలి పశువులను చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో ఉన్న బీసీలు ఇప్పటికైనా కళ్ళు తెరిచి మనకు న్యాయం చేసే పార్టీలను నమ్ముకోవాల్సిందిగా ఆయన కోరారు ఒక బీసీ యాదవ సామాజిక వర్గ నాయకుడిగా మనస్తాపం చెంది వైయస్సార్సీపి పార్టీకి తాను రాజీనామా చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్



కల్వకుర్తి మండలం ఆగస్ట్ 27 ప్రతినిధి సిద్ధిక్ ( నిజం చెపుతాం ):- కల్వకుర్తి మండలం పరిధిలోని మర్చాల గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతూ మార్చాల రామస్వామి తండ్రి పేరు బాలకృష్ణ మరణించడం జరిగింది. ఉప్పల చారిటబుల్ ట్రస్టు సభ్యుల సమాచారం మేరకు తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటీసీ %ఽ% ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ వారి కుటుంబానికి రూ.3000/- ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతు సమితి గ్రామ అధ్యక్షులు తలసాని కృష్ణ రెడ్డి ,మాజీ సర్పంచ్ వట్టేపు కృష్ణయ్య, మాజీ ఎంపిటిసి కడల సంతోష మల్లేష్, కల్వకుర్తి మండల బిఆర్ఎస్ పార్టీ యూత్ వింగ్ అధ్యక్షుడు %ఽ% ఉప్పల మిత్ర బృందం సభ్యులు వట్టేపు కిషోర్ , మాజీ వార్డు సభ్యులు నరేష్ గౌడ్, పార్టీ సినియర్ నాయకులు తాంద్ర తిరుపతయ్య, మల్లేశ్, ఓర్సు రాములు, గ్రామ పెద్దలు మర్చాల శ్రీశైలం, పల్స శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మద్రికుంట లో ఘనంగా పోచమ్మ బోనాల పండుగ



వనపర్తి బ్యూరో 27 ఆగస్టు (నిజం న్యూస్) : పట్టణ కేంద్రంలో 9వ వార్డు మద్రికుంటలో పోచమ్మ తల్లి బోనాల పండుగను మహిళలు అంగరంగ వైభోగంగా జరుపుకున్నారు. అమ్మవారి శు భాశీస్సులతో వనపర్తి పట్టణ ప్రజలు 9వ వార్డు ప్రజలందరూ కూడా చల్లగా ఉండాలని గత ఏడు సంవత్సరాలుగా మద్రికుంటలో పోచమ్మ గుడిని ఏర్పాటు చేసి బోనాల ఉత్సవాల కార్యక్రమాలు ప్రతి ఏడాది ఘనంగా నిర్వహిస్తున్నామని మాజీ ఉపసర్పంచ్ చీర్ల జనార్ధన్ తెలిపారు అమ్మవారిని కోరడమైనది. ఈ కార్యక్రమంలో చీర్ల ఆంజనేయులు చీర్ల నాగేంద్రం, రాంజీ నాయక్, చీర్ల రాజు, రఘు, మెకానిక్ శ్యామ్, కృష్ణ తదితరులు పాల్గొని మొక్కలు చెల్లించుకున్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో నూతన అంబులెన్స్ సేవలను ను ప్రారంభించిన డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి



సంగారెడ్డి నారాయణ ఖేడ్ ప్రతినిధి ఆగస్టు 27(నిజం చెపుతాం ) నారాయణఖేడ్ నియోజకవర్గం నాగలగిద్ద మండల పరిధిలోని కరస్ గుత్తి గ్రామంలో ఉన్నటువంటి ప్రభుత్వ ఆసుపత్రిలో నూతన అంబులెన్స్ సేవలను లిడాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి శాసనసభ్యులు నారాయణఖేడ్లిజెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే ఆసుపత్రిని సందర్శించి రోగులకు సరైన వైద్యం మరియు మందులు ఇవ్వాలని వైద్యులకు సూచించడం జరిగింది. మరియు ఆసుపత్రి ఆవరణలో ఎమ్మెల్యే మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు ఆసుపత్రి వైద్యులు మరియు ఆసుపత్రి సిబ్బంది మరియు గుండు పాటిల్ మాజీ సర్పంచ్ సచిన్ పాటిల్, అంబ్రెష్, సంజు పాటిల్, తదితర మండల నాయకులు పాల్గొన్నారు.

## 50 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం



నారాయణపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 27 (నిజం న్యూస్) నారాయణపేట మండలం నల్లగుట్ట తండాలో ఆదివారం దాడులు చేసినట్లు మహబూబ్నగర్ జిల్లా ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ సిఐ కవిత తెలిపారు. దాడుల్లో ఆరు లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకున్నామన్నారు. సుమారు 50 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసినట్లు పేర్కొన్నారు. ఇద్దరు మహిళలను అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో నారాయణపేట ఎక్సైజ్ సీఐ అశోక్ కుమార్, ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ ఎస్సై గురుమూర్తి సిబ్బంది పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో యువత పెద్ద ఎత్తున పాల్గొనాలి



కల్వకుర్తి పట్టణం ఆగస్ట్ 27 ప్రతినిధి సిద్ధిక్ ( నిజం చెపుతాం ):- కల్వకుర్తి పట్టణంలో యువజన కాంగ్రెస్ నాయకులు మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో భాగంగా మండల, తాలూకా ,జిల్లా, రాష్ట్ర స్థాయిలలో యువజన కాంగ్రెస్ అభ్యర్థులు ఎన్నికల్లో పోటీ చేస్తున్నారని కల్వకుర్తి నియోజకవర్గం నుండి భారీ స్థాయిలో యువకులు ఓటింగ్ లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కల్వకుర్తి నియోజకవర్గం నుండి గతంలో ఉమ్మడి రాష్ట్ర అధ్యక్షులుగా వంశీచంద్ రెడ్డి ఇక్కడ నుండి పోటీ చేసి గెలిచిన విషయాన్ని గుర్తు చేశారు, తెలంగాణ రాష్ట్ర స్థాయిలో కల్వకుర్తి నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో యువకులు ఓటింగ్ లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాలాది శివకృష్ణ ,వాసు రామ్ నాయక్ ,మేకల స్వామి, ఇర్ఫాన్ సిద్ధికి,ప్రవీణ్ నాయక్,తులసిరాం తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుర్తి ఆర్డీవో ఆఫీస్ ముందు రైతులు ధర్నా

- రైతు సంఘం రాష్ట్ర నాయకుడు కిషోర్
- రుణమాఫీ 40 శాతం మందికి మాత్రమే అందింది.
- రుణమాఫీలు పూర్తిచేసి వెంబడే కొత్త రుణాలు ఇవ్వాలని డిమాండ్.
- డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఆర్డిఓ కి అందజేసిన రైతు సంఘం నాయకులు



కల్వకుర్తి ఆగస్ట్ 27 ప్రతినిధి సిద్ధిక్ ( నిజం చెపుతాం ):- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర వ్యాప్తంగా ఇచ్చిన పిలుపులో భాగంగా కల్వకుర్తి ఆర్డీవో ఆఫీస్ ముందు రైతులు అందరికీ రుణమాఫీ వర్తింపజేయాలని ప్రధాన డిమాండ్ తో ధర్నా చేయడం జరిగింది. ఈ ధర్నాలో రైతు సంఘం రాష్ట్ర నాయకుడు కిషోర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చెప్పినట్లు అర్హులందరికీ రెండు లక్షల రుణమాఫీ అందలేదు. దాదాపు 40 శాతం మందికి మాత్రమే అందింది. వెంటనే రుణమాఫీలు పూర్తిచేసి వెంబడే కొత్త రుణాలు ఇవ్వాలని. అదేవిధంగా రైతాంగం ఎక్కువగా ఆధారపడుతున్న ప్రైవేటు రుణాలు, వడ్డీ రెండు రూపాయల కన్నా ఎక్కువ ఉండరాదని ఆ విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ విజయ డైరీ కి ప్రత్యేక నిదులిచ్చి పాల రైతులని ఆదుకోవాలని , పంటల మద్దతు ధర చట్టాన్ని చిత్తశుద్ధితో వెంటనే అమలు చేయాలని డిమాండ్లతో ఆర్డిఓ ఆఫీస్ దగ్గర ధర్నా కార్యక్రమం జరిగింది. తర్వాత డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఆర్డిఓ కి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన రఘు మా రెడ్డి, నరేష్, శ్రీనివాస్ రెడ్డి, వెంకటేష్, లింగమయ్య, శ్రీశైలం, పార్వతయ్య, వెంకటయ్య, జమాలుద్దీన్, శ్రీనివాసులు, విజయ్, కృష్ణ , పీటర్ బన్వర్, విజయ్ కుమార్ మొదలైన రైతు నాయకులు పాల్గొన్నారు.

## ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలి: ఏఐకేఎస్



(నిజం న్యూస్) వనపర్తి జిల్లా ప్రతినిధి ఆగస్టు 27 ఆంక్షలు లేకుండా రూ. రెండు లక్షల వరకు గల రైతుల పంట రుణాలను వెంటనే మాఫీ చేయాలని తెలంగాణ రైతు సంఘం వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి కే విజయరాములు, వనపర్తి జిల్లా రైతు సంఘం అధ్యక్షులు రాబర్ట్ మాట్లాడారు. రుణమాఫీకి రాష్ట్రంలో 43 లక్షల పైగా రైతులు అర్హత సాధించగా, ఆగస్టు 15 నాటికి 21 లక్షల మంది రైతులకు రుణమాఫీ కాలేదన్నారు. రెండు లక్షలకు పైగా ఉన్న అప్పును చెల్లిస్తేనే రూ. 2 లక్షలు రుణమాఫీ చేస్తామని ఆంక్షలు పెట్టడమే కారణమన్నారు. రైతు పాస్ బుక్, బ్యాంకులో అప్పు ఖాతా పేర్లలో తప్పుల కారణంగా, రేషన్ కార్డు లేదని నెపంతో అప్పులు మాఫీ చేయలేదన్నారు. చాలా సహకార బ్యాంకులో అధికారుల నిర్లక్ష్యం కారణంగా అప్పులు మాఫీ కాలేదన్నారు. చాలామంది రైతుల అప్పుల వివరాలని ప్రభుత్వానికి పంపలేదన్నారు.రైతుల రుణమాఫీకి బ్యాంకులకు ప్రభుత్వం నిధులు విడుదల చేసినా, బ్యాంకు అధికారుల నిర్లక్ష్యం వల్ల చాలామంది రైతుల అప్పు ఖాతాలో జమ కాలేదన్నారు. అర్హత ఉండి అప్పు మాఫీ కానీ రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరించి ఇండ్లకు వెళ్లి విచారణ చేసి మాఫీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించినా అది అమలు కావడం లేదన్నారు. ప్రతి మండలంలో వందల కొద్ది అర్హత ఉన్న మాఫీ కానీ రైతులు దరఖాస్తులు చేస్తున్నారన్నారు. రుణమాఫీ చేసిన రైతులకు వెంటనే కొత్త రుణాలు ఇవ్వాలన్నారు. ప్రభుత్వ అసైన్మెంట్ భూములకు రుణాలు ఇవ్వటం లేదని ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా కింద ఏటా ఎకరాకు రూ.15000 ఇస్తామని ప్రకటించిన అభిప్రాయ సేకరణ పేరుతో కాలయాపన తగదన్నారు. ఈ వర్షాకాలం సీజన్ అయిపోవస్తున్న ఇంకా తేల్చకపోవడం సరికాదన్నారు. రైతు భరోసా డబ్బులు రైతు ఖాతాలో జమ చేయాలన్నారు. ధర్నా అనంతరం అడిషనల్ కలెక్టర్(రెవెన్యూ) నాగేష్ కు వినతిపత్రం సమర్పించారు ఏఐటీయూసీ, ఏఐవైఎఫ్, సిపిఐ పట్టణ కమిటీలు ధర్నాకు మద్దతు పలికాయి. జే రమేష్, శ్రీహరి, గోపాలకృష్ణ, ఎత్త మహేష్, మద్దిలేటి, తదితరులు పాల్గొన్నారు.వా

## పంజుగుల గ్రామంలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



కల్వకుర్తి మండలం ఆగస్ట్ 27 ప్రతినిధి సిద్ధిక్ ( నిజం చెపుతాం ):- కల్వకుర్తి మండలం పరిధిలోని పంజుగుల గ్రామంలోని హనుమాన్ దేవాలయం వద్ద యాదవ సోదరులు శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఉట్లు (ఉట్టి)కొట్టి భక్తి శ్రద్ధలు చాటడం జరిగింది .ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు, పెద్దలు, మహిళలు పెద్ద సంఖ్యలో ఆలయం వద్దకు చేరుకొని ఉట్టి కోట్టే కార్యక్రమాన్ని వీక్షించడం జరిగింది.

## ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**- అలరించిన వేషాదరణ..**
**విజయవంతమైన వేడుకలు**



దేవరకద్ర/కొత్తకోట ఆగస్టు 27 (నిజం న్యూస్): శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలలో భాగంగా మంగళవారం కొత్తకోట మున్సిపల్ పట్టణ కేంద్రంలో మురళీ లోలుని ఉత్సవ విగ్రహ మహోత్సవ కార్యక్రమం ఎంతో వైభవోపేతంగా ఘనంగా నిర్వహించారు. శక్తి స్వరూపమైన వేషాధరణాలతో పాటు కులాచార వ్యవహారాలకు సంబంధించిన వేషాధారణల అలంకరణలతో పలువురిని ఆకట్టుకునే విధంగా ఉట్టి కల్స ఊరేగింపు కార్యక్రమం కన్నుల పండుగగా కళకళలాడింది. ఈ కార్యక్రమానికి పార్టీలకతీతంగా ప్రజాప్రతినిధులు పాల్గొని దగా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సమాచార హక్కు చట్టం అవగాహన సదస్సు కరపత్రాలు విడుదల

నారాయణపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 27 (నిజం న్యూస్) జిల్లా జిల్లా కేంద్రంలో సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షు డు ఎలిగండ్ల వెంకటేష్ ముదిరాజ్, జిల్లా అధ్యక్షుడు దినేష్ వర్మ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో వచ్చేనెల 30 న సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తరఫున నిర్వహించబోయే సమాచార హక్కు చట్టం-2005 అవగాహన సదస్సు కు సంబంధించిన కరపత్రాలను మంగళవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ చేతుల మీదుగా విడుదల చేశారు. జిల్లా కేంద్రంలో నిర్వహించే సమాచార హక్కు చట్టం - అవగాహన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు పంతిగి చిన్నయ్య, పేట అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జీ ఎడ్ల కుర్మయ్య, మక్తల్ అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షుడు గోపాల్, పేట అసెంబ్లీ అధ్యక్షుడు గణేష్, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సునీల్ యాదవ్, జిల్లా నాయకులు గజలప్ప,సందకృష్ణ , జిందప్ప తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో రైతు మృతి



కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం నిజం చెప్పుతాం ఆగస్టు 27 బోరు బావి వద్ద స్టార్టర్ బాక్స్ వద్ద విద్యుత్ వైర్లు సరి చేస్తుండగా షాక్ తగిలి నిజాంసాగర్ మండలంలోని వెలగనూరు గ్రామానికి చెందిన రైతు మేదరి సాయిరాం 36 సోమవారం సాయంత్రం మృతి చెందాడు పొలానికి నీళ్లు పెట్టేందుకు ఇంటి నుంచి వెళ్లిన సాయిరాం చీకటి పడిన తిరిగి రాలేదు కుటుంబ సభ్యులు పొలానికి వెళ్లి చూడంగా సాయిరాం చనిపోయి కనిపించాడు మృతుని భార్య సుశీల ఇద్దరు కూతుళ్లు ఒక్క కుమారుడు ఉన్నారు మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై సుధాకర్ తెలిపారు

## చెరువులలో చేప పిల్లలను విడిచిన మత్స్యకారులు




నిజం న్యూస్ గోపాల్పేట గోపాల్పేట మండల కేంద్రంలో పెద్ద చెరువు అమ్మ చెరువు ఎర్రగుంట రెడ్ల గుంట చెరువులలో మత్స్యకారులు తమ సొంత ఖర్చుతో చాప పిల్లలను వదులుకున్నారు అన్నీ చెరువులు నిండుకుండల మారాయి గత ప్రభుత్వం మత్స్యకారులకు ఉచితంగా చేప పిల్లలు ఇవ్వడం జరిగింది. ప్రస్తుత ప్రభుత్వం ఇంతవరకు ఉచితంగా చేప పిల్లలు ఇవ్వనందున మత్స్యకారులు ఇబ్బంది పడ్డారు సొంత డబ్బులతో బొచ్చలు రవటలు బంగారు తీగలు కొర్రమీను గడ్డి చాపలను మూడు లక్షల రూపాయలతో గోపాల్పేట లోని అన్నీ చెరువులలో చేప పిల్లలను వదులుకున్నారు. కార్యక్రమంలో మత్స్యకారుల సంఘం అధ్యక్షుడు బొల్లెద్దుల బాలరాజు మేస్త్రిబాలయ్య కేతేపల్లి వెంకటయ్య కోరమోని చంద్రయ్య ఎస్ రాముడు వెంకటయ్య అల్లే సామి లక్ష్మీనారాయణ బక్కన్న రమేష్ చంద్రయ్య బాలరాజు మై బోసు బి నరసింహ గంగారం వెంకటయ్య గోపి శివుడు బాలయ్య సంగం సభ్యులు అందరూ పాల్గొన్నారు.

## రుణ మాఫీ పై నియోజకవర్గం బ్యాంకర్లతో సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే



సంగా రెడ్డి నారాయణ ఖేడ్ ప్రతి నిధి ఆగస్టు 27 (నిజం చెపుతాం )నారాయణఖేడ్ నియోజకవర్గంలోని ఎమ్మెల్యే గారి క్యాంపు కార్యాలయంలో నిర్వహించినటువంటి రైతు రుణమాఫీ గురించి బ్యాంకు మేనేజర్లతో శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ్ రెడ్డి మాట్లాడుతూ ఎలాంటి చిన్న చిన్న సమస్యలు ఉన్న మరియు అర్హులైన రైతులకు రుణమాఫీ అయ్యేవిధంగా చూడాలని. మరియు కొందరు రైతులకు అర్థం కాదు తెలియదు. కనుక వారికి ఎలా చేస్తే వాళ్ళకి రుణమాఫీ అయితదో వారికి చెప్పాలి. అలాగే బ్యాంక్ ఉద్యోగులు కూడా బడా బడా లీడర్లకూ ప్రాధాన్యత ఇవ్వకుండా మొదటగా రైతులకు వారికి రుణమాఫీ గురించి ఏదైనా సమస్య ఉండి వస్తే మొదటగా రైతులని పరిష్కరించిన తర్వాత వెరే వ్యక్తులది చూడాలని బ్యాంక్ మేనేజర్ సూచించిన డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి శాసనసభ్యులు గారు నారాయణఖేడ్ అనంతరం ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ దయచేసి రైతులకు ఎలాంటి సమస్య లేకుండా ఒకవేళ రైతు విషయంలోనే ఏదైనా తప్పు ఉంటే రైతులకు చెప్పి పరిష్కారం చూపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు నారాయణఖేడ్ ఆర్ డి ఓ గ మరియు వివిధ మండలాల ఎమ్మార్వోలు ఎంపీడీవోలు మరియు నియోజకవర్గంలోని ప్రతి బ్యాంకు మేనేజర్లతో పాటు రైతులు కూడా వారి సమస్యను ఎమ్మెల్యే గారికి చెబుతూ వారు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ....



నారాయణఖేడ్ నియోజకవర్గం నారాయణఖేడ్ మండలనికి సంబదించిన కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కులను నారాయణఖేడ్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేసిన లిడాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి శాసనసభ్యులు లి అనంతరం ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ ప్రతి పేదవానికి మరియు రైతులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి మా ప్రభుత్వం సిద్ధంగా ఉంది అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం అన్ని పథకాలు సంపూర్ణముగా అమలు చేస్తాము అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు నారాయణఖేడ్ ఆర్ డి ఓ మరియు ఎమ్మార్వో మరియు ప్రభుత్వ అధికారులు మరియు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## చౌదర్ పల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం



**- ఉప్పల చారిటబుల్ ట్రస్టు - కామినేని హాస్పిటల్ వారి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం.**

కల్వకుర్తి తలకొండపల్లి ఆగస్ట్ 27 ప్రతినిధి సిద్ధిక్ ( నిజం చెపుతాం ):తలకొండపల్లి మండలం పరిధిలోని చౌదర్ పల్లి గ్రామంలో వర్షకాలం సీజనల్ వ్యాధులు గ్రామాలలో వ్యాపిస్తున్నాయి అని గ్రహించి ప్రజలందరూ బాగుండాలని ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది డాక్టర్ అఖిల్,డాక్టర్ అనిల్ కామినేని హాస్పిటల్ ఆధ్వర్యంలో 216 మందికి డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్,బిపి షుగర్, జలుబు,దగ్గు,వైరల్ ఫీవర్, వంటి వ్యాధుల బారిన వారికి మందులు అందజేసి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ చంద్రయ్య మాజీ ఎంపీటీసీ పెంటమ్మ తనయుడు మాడుగుల రామస్వామి మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు దుడ్డు మల్లయ్య, భగవాన్ రెడ్డి, రామచంద్ర రెడ్డి, రామ్ రెడ్డి, తూర్పు శ్రీను, స్కూల్ చైర్మన్ మల్లయ్య, జంగయ్య, అశోక్ గౌడ్, కిరణ్, అఖిల్, సత్యనారి, గ్రామ పెద్దలు పత్రికా మిత్రులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శాంతియుత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలి

### రామగుండం ఆగస్టు 27, నిజం న్యూస్.మత సామరస్యానికి ప్రతీకగా నిలవాలి






సోషల్ మీడియాలో వచ్చే అసత్య ప్రచారాలపై స్పందించవద్దు వినాయక విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి:పోలీస్ కమిషనర్,ఎం శ్రీనివాస్ ఐపిఎస్ మతసామరస్యం సోదర భావంతో పండుగల జరుపుకోవాలని రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్,ఐజి అన్నారు.ఈరోజు రామగుండం పోలీస్ కమిషనరేట్ క్వార్టర్స్ లో రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపెల్లి, మంచిర్యాల జోన్ పరిధిలోని అన్ని వర్గాల మత పెద్దలతో గణేష్ చతుర్థి,మిలాద్- ఉన్- నబీ ల పండుగ ల దృష్ట్యా శాంతి సంక్షేమ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ...ప్రతి పండుగ ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా జరుపుకోవాలని సదుద్దేశంతో అన్ని మతాల పెద్దలతో పీస్ కమిటీ సమావేశం ఏర్పాటు చేశామన్నారు.గత సంవత్సరం రామగుండం కమిషనరేట్ పరిధిలో 4,253 లో మంచిర్యాల జోన్ పరిధిలో 1981, పెద్దపెల్లి జోన్ పరిధిలో 2,272 వినాయక విగ్రహాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సంవత్సరం వినాయక విగ్రహాల ఏర్పాటు పెరిగే అవకాశం ఉందన్నారు.వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసుకునే వారు అన్ని వివరాలతో సంబంధిత పోలీస్ స్టేషన్లో సంప్రదించి తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలన్నారు. నమోదు చేసుకున్న వాటి వివరాల ఆధారంగా ఆన్లైన్ చేయడం విగ్రహాలకు జియో ట్యాగింగ్ చేయడం చేస్తామని, నిమజ్జన సమయంలో ఎలాంటి అవాంతరాలు జరగకుండా శోభయత్ర సాఫీగా సాగేలా రూట్ మ్యాప్ ఏర్పాట్లు పర్యవేక్షిస్తామన్నారు. గణేష్ మండపాల వద్ద నిర్మాణ కమిటీలు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి నిరంతర నిఘా ఉంటుంది, విద్యుత్ షార్ట్ సర్క్యూట్, అగ్ని ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని,ట్రాఫిక్ కు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలన్నారు.. 24/7 నిరంతరం ప్రతి విగ్రహం వద్ద ఇద్దరు తప్పనిసరిగా ఉండాలి. పాయింట్ బుక్ ఏర్పాటు చేస్తాం, బ్లూ క్లోట్స్,పెట్రో కార్ వారు చెక్ చేయడం జరుగుతుంది అన్నారు.తప్పనిసరిగా విద్యుత్ శాఖ వారి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి,అనుమతి లేకుండా మండపాలకు విద్యుత్ కనెక్షన్ ఏర్పాటు చేయకూడదు.విగ్రహాలు ఏర్పాటు చేసే ప్రాంతాల చుట్టూ ప్రక్కల నిమజ్జనం వెళ్లే దారులలో ఎలాంటి ఇబ్బందులు కలగాకుండా ఉండేలాగా ముందుగానే చూసుకోవాలి.కొంతమంది సోషల్ మీడియా ద్వారా అసత్య ప్రచారాలు పుకార్లు ఇతరుల మనోభావాలు దెబ్బతినేలా పోస్టులు పెట్టే అవకాశం ఉందని ప్రజలు వాటి పోస్టులను చూసి సంయమనం పాటించాలని, నిజామా,అబద్దమా అని స్థానిక పోలీస్ వారిని అడిగి తెలుకోవాలని అన్నారు.ఏలాంటి ఇబ్బందులు తలెత్తిన వెంటనే డయాల్ 100, కమీషనరేట్ కంట్రోల్ రూం: 8712656597 కానీ లేదా స్థానిక పోలీసులను సంప్రదించాలని సూచించారు.సోషల్ మీడియా లో అసత్య ప్రచారాలు చేసి మత ఘర్షణలు జరిగేలాగా లా అండ్ ఆర్డర్ సమస్య కు కారణం అయితే అట్టి వారి పై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని సీపీ హెచ్చరించారు.రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో అన్ని మతాలకు సంబంధించిన సమస్య ఆత్మక ప్రాంతాలను గుర్తించి నిరంతరం నిఘా ఉంచి ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉత్సవాలను సంతోషంగా జరుపుకునేలా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని సిపి అధికారులను ఆదేశించారు.

గణేష్ నిమజ్జనంతో పాటు, మిలన్ -ఉన్ -నబి పండుగలు రావడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా పోలీసులు సూచించిన నిబంధనలు కచ్చితంగా పాటించాలని శోభాయాత్ర సమయంలో పోలీస్ శాఖ రోడ్ మ్యాప్ ను అనుసరించాలని పోలీస్ వారికీ శాంతి కమిటీ సభ్యులు సహకరించాలని కోరారు.ఈ సమావేశంలో పెద్దపల్లి డిసిపి చేతన, ఐపిఎస్ మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్, ఐపీఎస్., అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్ర రావు, గోదావరిఖని ఏసిపి ఎమ్ రమేష్, పెద్దపల్లి ఏసిపి జి కృష్ణ, మంచిర్యాల ఎసిపి ఆర్ ప్రకాష్, జైపూర్ ఏసిపి ఏ వెంకటేశ్వర్లు, బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్,టాస్క్ ఫోర్స్ ఏసిపి మల్లారెడ్డి, ట్రాఫిక్ ఏసిపి నరసింహులు,సి సి ఎస్ ఏ సి పి వెంకటస్వామి, ఏ ఆర్ ఏసి పి ప్రతాప్, రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని సిఐలు, ఇన్స్పెక్టర్లు, పీస్ కమిటీ సభ్యులు, అన్ని మతల పెద్దలు పాల్గొన్నారు.

# ఆర్టీసీ ఉద్యోగుల పెండింగ్ సమస్యల పరిష్కారం కొరకు నిరసన



రామగుండం ఆగస్టు 27, నిజం న్యూస్. పెద్దపల్లి జిల్లా: గోదావరిఖని పట్టణంలోని, ఆర్టీసీ డిపోలో కార్మికుల పెండింగ్ సమస్యల పరిష్కారం కొరకు, రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు, తేదీ: 27 -8-2024 ఉదయం డ్యూటీలకు వెళ్లే సమయంలో.. నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కార్మికులందరూ.. జేఏసీ పిలుపుమేరకు నల్ల బ్యాడ్జీలు ధరించి డ్యూటీలకు హాజరు అయ్యారు. ఆర్టీసీ లో సుదీర్ఘకాలంగా పెండింగ్ లో.. ఉన్న తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ తో ,టీ.జీ.ఎస్ ఆర్టీసీ ఉద్యోగుల జే.ఏ.సీ నిరసన కు పిలుపునిచ్చింది. మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా.. అన్ని డిపోలలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. కొత్త బస్సులు కొనుగోలు చేయాలని, ఎలక్ట్రికల్ బస్సులను ఆర్టీసీకే ఇవ్వాలని, ప్రధాన డిమాండ్లతో.. నిరసన వ్యక్తం చేశారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని, ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వేతన సవరణ చేయాలని, సంపూర్ణ ఉద్యోగ భద్రత కల్పించాలని పేర్కొంది. 2013 నుండి 2015 వేతన సవరణ బకాయిలను చెల్లించాలని, 2021 వేతన సవరణ వెంటనే చేపట్టాలని, ప్రధాన డిమాండ్ల కొరకు, యాజమాన్యం ముందు ఉంచామని, వాటిని వెంటనే నెరవేర్చాలని, మంగళవారం నిరసన కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమంలో జే.ఏ.సీ నాయకులు వంగర శ్రీనివాస్, తిరుపతి, కొమురయ్యలు తదితరులు పాల్గొన్నారు.

# కేసులను త్వరితగతిన పరిష్కరించాలి



రామగుండం ఆగస్టు 27, నిజం న్యూస్. పోలీసులు పై ప్రజలకు నమ్మకం, భరోసా కల్పించేలా ప్రతి ఒక్కరు విదులు నిర్వర్తించాలని మంచిర్యాల జోన్ డీసీపీ ఏ. భాస్కర్ ఐపిఎస్, పేర్కొన్నారు. ఈరోజు రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్,ఐజి ఆదేశాల మేరకు డీసీపీకార్యాలయ ఆవరణలో మంచిర్యాల జోన్ పరిధిలోని జైపూర్ సబ్ డివిజన్ అధికారులతో నేర సమీక్ష నిర్వహించారు. విచారణ లోని కేసులను త్వరితగతిన పరిష్కరించాలని, సమగ్ర విచారణతో ప్రతి నిందితుడికి శిక్ష పడేలా పోలీసు అధికారులు బాధ్యతగా పనిచేయాలన్నారు. పోక్స్,ఎస్సీ ,ఎస్టీ అట్రాసిటీ,మహిళలకు సంబంధించిన కేసుల దర్యాప్తుపై ఆరా తీశారు.బ్లూకోల్ట్, పెట్రోలింగ్ సిబ్బంది నిరంతరం ప్రజల మధ్య ఉండాలన్నారు.గంజాయి సరఫరా,నిల్వ, అమ్మకం,రవాణా పై ప్రత్యేక నిఘా ఉంచి కట్టడి చేయాలి అన్నారు.ప్రతి వారంలో ఒకసారి కోర్టు సిబ్బందితో అధికారులు సమావేశం ఏర్పాటు చేయాలన్నారు.సీసీ కెమెరాల ఏర్పాటుపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.ఈ సమావేశంలో అన్ జైపూర్ ఎసిపి వెంకటేశ్వర్లు,జైపూర్ సబ్ డివిజన్ పరిధిలోని సిఐలు,ఎస్ఐలు పాల్గొన్నారు.

# రామగుండం నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా మనాలి ఠాకూర్



రామగుండం ఆగస్ట్ 27, నిజం న్యూస్. రామగుండం నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో, అభివృద్ధిలో అగ్ర భాగాన నిలిపేందుకు తన వంతు కృషి చేస్తా.. అని మనాలి ఠాకూర్ అన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసింది అని ఆమె అన్నారు.పాలకుర్తి మండలం లో నెలకొన్న ప్రజల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించి, ఆ సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా.. కృషి చేస్తారు అని, మానాలి ఠాకూర్ అన్నారు.పాలకుర్తి మండలాల పరిధిలో పలు గ్రామాల్లో.. పర్యటించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని,ఎటువంటి అవినీతి లేకుండా పేదలందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే ఈ ప్రభుత్వ ధ్యేయమని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి,అమలు చేసిన రైతు రుణమాఫీ పథకం, రుణమాఫీ ఇచ్చిన మాట ప్రకారం చేసిందన్నారు. ప్రజలకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను గురించి.. ప్రజలకు వివరించారు. రాష్ట్ర ప్రజల సంక్షేమ అభ్యున్నతే ,రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయంగా ముఖ్యమంత్రి పనిచేస్తున్నాడని అన్నారు. రానున్న రోజులలో రామగుండం నియోజకవర్గ, ప్రజలకు ఎమ్మెల్యే ఇచ్చిన మాట నెరవేరుస్తాడని, మానాలి ఠాకూర్ హామీ ఇచ్చారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే సతీమణి దృష్టికి తీసుకురాగా.. సంబంధిత అధికారులతో ఎమ్మెల్యే తో.. మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, గ్రామ నాయకులు,వివిధ విభాగాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యలను పరిష్కరించాలి



జయశంకర్ భూపాలపల్లి (నిజం న్యూస్) ఆగష్టు 27: కార్మికుల సమస్యలను ప్రభుత్వం పెడదోవ పెడ్తోందని సీఐటీయూ కార్యదర్శి రాజయ్య అన్నారు. కష్టపడే ఈ కార్మికుల సమస్యలను ప్రభుత్వాలు పరిష్కరించాలని సీఐటీయూ బ్రాంచ్ కార్యదర్శి కంపేటి రాజయ్య అన్నారు. సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఉద్యోగుల నుంచి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. సంస్థకు రావాల్సిన బకాయిలను వెంటనే తీసుకొని రావాలని, కార్మికుల పక్షాన నిరంతరం పోరాటం చేయాలని కోరారు. అధికారులు కార్మికుల పక్షాన ఉండాలన్నారు.

# తక్కెళ్ళపల్లి రవీందర్ రావు నోరు అదుపులో పెట్టుకోనీ మాట్లాడు



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ,ఆగస్టు 27,( నిజం న్యూస్) సీఎంను అనేంత మోగొనివా నువ్వు.ఎంపీ బలరామ్ నాయక్.మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో డిసిసి అధ్యక్షులు జేన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం గత కొన్ని రోజులు క్రితం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వాక్యాలు చేసిన బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు పై పత్రిక సమావేశం ఏర్పాటు చేయడం రిగింది. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్.డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ జటోత్రామచంద్రనాయక్ ,మహబూబాబాద్ శాసనసభ్యులు డా,, భూక్యా మురళి నాయక్,పాల్గొని మాట్లాడుతూ,తక్కెళ్ళపల్లి రవీందర్ రావు అనే వ్యక్తి మతిస్థిమితం లేకుండా మాట్లాడుతున్నాడు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసే కార్యక్రమాలు చూసి మతి దొబ్బింది అతనికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై చేసిన వాక్యాలు వెంటనే బేషరతుగా ప్రజలందరి ముందు క్షమాపణ చెప్పలి లేకుంటే ప్రజలే తిరగబడి నీకు గట్టి బుద్ధి చెప్తారు. అని మాట్లాడం జరిగింది.మా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల కోసం నిరంతరం పనిచేస్తూ ప్రజల పక్షాన ప్రజల అభివృద్ధి కోసం పాటుపడే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం, దేశం కోసం ప్రాణాలర్పించిన గొప్ప నేత మాజీ ప్రధాని దివంగత రాజీవ్ గాంధీ అటువంటి వ్యక్తి విగ్రహం సెక్రటరీ ముందు పెడుతుంటే బిఆర్ఎస్ నాయకులు ఓర్వలేక దురు.బుద్ధితోమాట్లాడుతున్నారు. వారి మాటలు ఇక సాగవు టిఆర్ఎస్ నాయకులు చేసిన అవినీతి అంతా బట్టబయలు పెడతామని మాట్లాడడం జరిగింది.సుమారుగా 300 మందితో జరిగిన ఈ ప్రెస్మీట్లో మహబూబాబాద్ అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఘణపురపు అంజయ్య,వార్డు కౌన్సిలర్స్, పోతు రాజు, విజయలక్ష్మి, నాగమణి శ్రీను, టీపీసీసీఅధికార ప్రతినిధి చుక్కల ఉదయ్ చందర్ మహబూబాబాద్ మండలప్రెసిడెంట్ విట్టకంటి రామిరెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాదవ రెడ్డి,గూడూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి స్వామి,డోర్నకల్ మండలం బాత్ కాంగ్రెస్ గుణగంటి కమలాకర్ నెల్లికూదురు మండలం కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ గొల్లపల్లి ప్రభాకర్, టి పి సి సి ఎస్ టి సెల్ స్టేట్ కోఆర్డినేటర్ వెంకట్ నాయక్,టిపిసిసి ఓబీసీ స్టేట్ జాయింట్ కోఆర్డినేటర్. పింద్రాల రాందాసు,డిసిసి అధికార ప్రతినిధి ఆరేంద్ర వెంకటేశ్వర్లుజిల్లా ప్రధాన కార్యదర్శులు,నేరుటి సురేష,డిసిసి ఉపాధ్యక్షులు నేరుటి లక్ష్మీనారాయణ,మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులుఖాలీల్, కేకేసి జిల్లా అధ్యక్షులు సల్వధి దిలీప్ కుమార్ ,ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు బోడ రవి,ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు రామిశెట్టి వీరేందర్,టౌన్ ప్రధాన కార్యదర్శి బొల్లు రాజు,ఎస్టి సెల్ మాజీ అధ్యక్షులు ప్రసాద్ నాయక్, ఏ బ్లాక్ అధ్యక్షరాలు విజయలక్ష్మ,నాయకులు, ఆవుల సతీష్, వర ప్రసాద్, సింగం మనోహర్, రావిషెట్టి శేఖర్, గాంధీ వీరన్న, పి,వెంకన్న, అజయ్ యాకూబ్,తోట వెంకన్న, తాదితరులు పాల్గొన్నారు.

# ప్రజల కోసం పని చేయండి- లేదా సస్పెండ్ చేయక తప్పదు

### - ప్రజలు సమస్య తో వస్తే వెంటనే స్పందిచి పరిష్కారం చేయండి.
### - ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్.



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ,ఆగస్టు 27,( నిజం న్యూస్) ప్రతినెల సంబంధిత అధికారులు రివ్యూ మీటింగ్ లో పాల్గొనాల్సిందే.రివ్యూ మీటింగ్ లో పాల్గొనని అధికారులపై తక్షణమే చర్యలు ఉంటాయి. మండల అధికారుల నుండి గ్రామస్థాయి సెక్రటరీ వరకు రివ్యూ మీటింగ్లోపాల్గొనాల్సిందే అని మహర్బాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ అన్నారు. పాయింట్ టు పాయింట్చెప్పాల్సిందే,మండల కేంద్రంలో ఉన్న ప్రతి గ్రామంలో తాగునీటి సమస్య,కొరత ఉండకూడదు.వైద్యాధికారులు నిర్లక్ష్యం వహిస్తే వేటు తప్పదు, నియోజకవర్గంలో విష జ్వరాలు విజ్రంభిస్తుండడంతో ప్రజలు నానా ఇబ్బందులకు గురవుతున్నారు, తక్షణమే వైద్యులు వారి సేవలో నిమగ్నమై ఉండాలి.రెవెన్యూ అధికారులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను తక్షణమే పరిష్కరించాలి.విద్యుత్ అధికారులు నిత్యం రైతుల విషయంలో విద్యుత్ విషయంలో అప్రమత్తంగా ఉండాలని ఉన్నారు.ఏ ఒక్క అధికారికైనా సరే ప్రజలు ఫోన్ చేస్తేతక్షణమేస్పందించాలన్నారు. ఫోను స్పందించని యెడల ఆ బాధితులు నా దగ్గరికి వస్తే మాత్రం అధికారుల పైన కోరాడ జులిపిస్తానన్నారు, కఠిన చర్యలువెంటనేతీసుకుంటానన్నారు.అధికారుల వల్ల ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తే మాత్రం సహించబోనని గట్టిగా హెచ్చరించారు.ఈ ఒక్క అధికారి అయినా సరే విధులకు రాకుండా కిందిస్థాయి అధికారులకు ఫోన్ చేసి పనూలు చేపిస్తానంటే ఆయా అధికారులను శాశ్వతంగా ఇంట్లోనేకూర్చోబెడతానన్నారు.ప్రతి ఒక్క అధికారి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలి అన్నారు.మండల కేంద్రం నుండి ప్రజలు నా దగ్గరికి వచ్చి ఒక్క కంప్లీట్ చేసినా సరే ఇకపైనుండే ఉపేక్షించేదే ఉండబోతున్నారు.మీ పనిని మీరు సక్రమంగా పాటించాలన్నారు.ఈ నాలుగున్నర సంవత్సరాలు ప్రతి ఒక్క అధికారిని నిత్యం పర్యవేక్షిస్తూనే ఉంటానన్నారు.అధికారులకు ఎలాంటి సమస్యలు ఉన్న తక్షణమే నన్ను స్పందించాలని వారి సమస్యలకు వెంటనే పరిష్కారంచూపుతానన్నారు.అధికారులు ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తే మాత్రం వారు అయా అధికారులు తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. మంగళవారంమహబూబాబాద్ మండల కేంద్రంలో అధికారుల జనరల్ బాడీ రివ్యూ మీటింగ్ కార్యక్రమంలో పాల్గొన్న మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్.ఈ కార్యక్రమం అనంతరం అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు ప్రజలు ఏ సమస్య పైన అయినా సరే ఫోన్ చేస్తే వెంటనే స్పందించాలని ఆ యొక్క పనిని వెంటనే జరిగేలా చొరవచూపాలని అధికారులకు హెచ్చరించారు. ప్రజల కు ఎలాంటి సమస్యలు వచ్చినా సరే అధికారులను వెంటనే స్పందించాలన్నారు. లేని యెడల ఉపేక్షించేది లేదని వారిపైన కచ్చితంగా చర్యలు ఉంటాయని గట్టిగా హెచ్చరించారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రజా కార్యక్రమాలు ప్రజలకు అందే విధంగా అహర్నిశల అధికారులు కృషిచేసి పని చేయాలన్నారు. లేనిచో వారిపైన కఠిన చర్యలు ఉంటాయని కచ్చితంగా అధికారులు ప్రజల పక్షాననిత్యంపనిచేయాలన్నారు వారి నుండి ఎలాంటి కంప్లైంట్స్ నా దరికి రాకుండా అధికారులుసక్రమంగాపనిచేయాలన్నారు.ఈ కార్యక్రమానికి గాను మండల ప్రభుత్వ ఉద్యోగులు గ్రామపంచాయతీ సిబ్బంది పోలీసు వారు ఇలాగే అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ వారు ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జిల్లా నాయకులు మండల ముఖ్య నాయకులు సీనియర్ నాయకులు యూత్ అధ్యక్షులు నాయకులు , మాజీ సర్పంచ్లు జెడ్పిటిసి లు ఎంపిటిసి లు, మార్కెట్ ప్రస్తుత చైర్మన్లు మాజీ చైర్మన్లు గ్రామ పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


# షరతులు లేకుండా ప్రతి రైతు కుటుంబానికి రెండు లక్షల రుణమాఫీ చేయాలి

### - నల్లు సుధాకర్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా నిర్మాణ బాధ్యులు.



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 27,( నిజం న్యూస్)ఎలాంటిషరతులువిధించకుండా ప్రతి రైతు కుటుంబానికి రెండు లక్షలు బ్యాంకుల రుణమాఫీని పూర్తిచేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా నిర్మాణ బాధ్యులు నల్లు సుధాకర్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మానుకోట జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్ష ,కార్యదర్శులు నెల్లూరి నాగేశ్వరరావు, మేక వీరన్నలు మాట్లాడుతూ, రాష్ట్రంలో ఉన్న ప్రతి రైతు కుటుంబానికి రెండు లక్షల రూపాయలు ఏకకాలంలో మాఫీ చేస్తానన్న హామీని అమలు పరచకుండా కేవలం 50 నుండి 60 శాతం మంది రైతులకు మాత్రమే రుణమాఫీ చేసి మిగతా రైతులకు అనేక కొర్రీలు విధించడం సాంకేతికపరమైన అంశాలను సాకుగా చూపెట్టి ఎగనామ పెట్టి ఆలోచనను విరమించు కోవాలని ప్రతి రైతు బ్యాంకు రుణాలలో రెండు లక్షల రూపాయలవరకు ఎలాంటి షరతులు లేకుండా వెంటనే జమ చేయాలని డిమాండ్ చేశారు.ఖరీఫ్ సీజన్ పూర్తి కావస్తున్న రైతు భరోసాను రైతులకు అందించకుండా విధి విధానాల పేరుతో కాలయాపన చేయడం తగదన్నారు. వెంటనే పెట్టుబడి సాయన్ని రైతులకు అందించాలని కోరారు. అనంతరం డిమాండ్స్ తో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్ కార్యాలయంలో అందజేశారు.ఈ కార్యక్రమంలో చింతకుంట్ల వెంకన్న, పెరుగు కుమార్, నవీన్ ,రషీద్, పోలేపాక వెంకన్న, వెంకట నారాయణ, నక్క నాగార్జున, నారాయణ, శ్రావణ్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ కట్టబోయిన శీనుకు గ్రామంలో ఘన సన్మానం




గార్ల, ఆగస్టు 27, నిజం న్యూస్:–గార్ల మండలం, మద్దివంచ రాంపురం ఎంపీటీసిగా మరియు గార్ల మండల వైస్ ఎంపీపిగా 5 సంవత్సారాలు ప్రజా సమస్యల పరిష్కారం కోసం మండలంలో తన గలాన్ని వినిపించి ప్రజా సమస్యల పరిష్కారం కోసం పని చేసి నేడు పదవీవిరమణ పొందిన సిపిఐ నాయకుడు కట్టెభోయిన శ్రీనివాస్ మద్దివంచ గ్రామ పంచాయితీ తరపున సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. కమ్యూనిస్టులకు పదవులు శాశ్వతం కాదని, ప్రజలే శాశ్వతమని, నిత్యం ప్రజలకి అందుబాటులో ఉంటానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి సురెందర్,స్పెషల్ ఆఫీసర్ సీతారామయ్య,మాజి సర్పంచ్ బాబురావు,మాజి ఉప సర్పంచ్ బీముడు నాయక్,జంపాల వెంకన్న, దూపాటి జనార్ధన్,రాగం పుల్లయ్య,కట్టెబోయిన భిక్షమయ్య,గౌని మల్లేషం,చిటాకుల రాములు,రాగం పుల్లయ్య, ఎన్డి నాయకులు గ్రామపంచాయతీ సిబ్బంది ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# సప్తగిరి కాలనీలోని మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ ను సందర్శించిన ఎమ్మెల్యే సతీమణి



రామగుండం ఆగస్టు 27, నిజం న్యూస్. గోదావరిఖని సప్తగిరి కాలనీ లోని మైనారిటీ రెసిడెంషియల్ స్కూల్ లోని పిల్లలని కలిసి, వారి చదువులపై ఆ రతీశారు. వారి స్కూల్ లోని వసతులపై, మధ్యాన్న భోజనం పై ఆర తీశారు. అనంతరం పిల్లల తో కలిసి భోజనం చేసి, వారితో మాట్లాడటటం జరిగింది. అనంతరం ప్రిన్సిపాల్ తో మాట్లాడుతూ.. పిల్లల భవిష్యత్తు బాగుండాలి, అంటే వారికి మంచి విద్యాని అందించాలి. వారిని అన్ని రంగాల్లో ఉన్నత స్థాయి కి తీసుకెళ్లాల్లన్నదే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ద్యేయం అని అన్నారు.అలాగే పిల్లలకి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవలనని కోరడం జరిగింది. ఏమైనా సమస్యలు ఉంటే ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వస్తే, వెంటనే పరిష్కారం కోసం ముందుకు వెళ్తారని హామీ ఇవ్వడం జరిగింది.

# బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శిగా కురిమిళ్ల రమేష్ చారి

## - నియామక పత్రాన్ని అందజేసిన డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్



నర్సంపేట టౌన్ రిపోర్టర్ ఆగష్టు27(నిజం న్యూస్ ) బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ నర్సంపేట పట్టణానికి చెందిన కురిమిళ్ల రమేష్ చారి ని జిల్లా కార్యదర్శి గా నియమిస్తున్నట్లు నియామక పత్రాన్ని డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ అందజేశారు. ఈ సందర్భంగా కురిమిళ్ల రమేష్ చారి మాట్లాడుతూ ఈ నా నియామకానికి సహకరించిన రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ నాయకులకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

# స్కూల్ లో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

## - శ్రీకృష్ణుడు గోపికల వేషధారణలతో అలరించిన చిన్నారులు
## - డఫోడిల్స్ పాఠశాల డైరెక్టర్ చింతల నరేందర్



నర్సంపేట టౌన్ రిపోర్టర్ ఆగష్టు 27(నిజం న్యూస్ ) నర్సంపేట డివిజన్ మల్లంపెల్లి రోడ్ లో ఉన్న డఫోడిల్స్ స్కూల్ లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల డైరెక్టర్ చింతల నరేందర్, ప్రిన్సిపాల్ జుబేదా ఖాన్ కార్యక్రమాన్ని ప్రారంభించగా చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపిక వేషాధారణలో అలరించారు. 120 మంది విద్యార్థులు వేషాధారణలో నృత్యం చేస్తూ పలువురిని ఆకర్షించడం జరిగింది. చిన్నారులు అందంగా అలంకరించుకొని పాఠశాలకు వచ్చి తమ తమ ప్రావీణ్యతను చాటుకున్నారు. ఉట్టి కొట్టే కార్యక్రమంలో చిన్నారులు పాల్గొని తమ ఆనందోత్సాలను వెలిబుచ్చారు. కృష్ణుడి గీతాలకు అనుగుణంగా నృత్యాలు చేస్తూ తమ ప్రతిభను చాటారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ చింతల నరేందర్ మాట్లాడుతూ భారతదేశం అన్ని మతాలకు స్వర్గం లాంటిదని, భారత దేశంలో నివసించే ప్రజలంతా కుల మతాల కతీతంగా అన్నదమ్ముల వలె కలసి మెలసి ఉండాలని, విద్యార్థులంతా బాల్య దశ నుండే దేశభక్తిని అలవర్చుకోవాలని, తద్వారా ప్రపంచ దేశాల్లో భారతదేశాన్ని మొదటి స్థానంలో నిలపగలుగుతామని, మన అందరిదీ ఒకే జాతి, అది భరత జాతి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జుబేదా ఖాన్ , ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ స్వాహా పై సమగ్ర విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలి

## - సిపిఐ ఆధ్వర్యంలో నిరసన ఆందోళన

మహబూబాబాద్ జిల్లా ప్రతిని ధి, ఆగస్టు 27,( నిజం న్యూస్). ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్స్ స్వాహా చేసిన అధికారులపై హాస్పిటల్లో పై టిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని సిపిఎం పట్టణ సమితి ఆధ్వర్యంలో నిరసన ఆందోళన కార్యక్రమం మంగళవారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఈ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారథి రెడ్డి మాట్లాడుతూ,అధికారులు ,బి ఆర్ ఎస్ మాజీ ప్రజాప్రతినిధుల పై చర్యలు తీసుకోవాలనీ ఆయన డిమాండ్ చేశారు.సీఎం రిలీఫ్ ఫండ్ స్వాహా చేసిన వారిపై విచారణ జరిపి కటినంగా శిక్షించాలని కోరుతూ సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో నేడు స్థానిక నెహ్రూ సెంటర్లో నిరసన ఆందోళన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారథి రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ స్వాహా చేసిన అధికారులు కొన్ని హాస్పిటల్ లు టిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే ఇతర ప్రజాప్రతినిధులపై



విచారణజరిపిచర్యలుతీసుకోవాలన్నారు. ఆపదలో ఉండే నిరుపేదలకుఉపయోగపడేదిగా ఉండే సీఎం రిలీఫ్ ఫండ్ ను అక్రమంగా ఫోర్జరీ దొంగ సర్టిఫికెట్ల ద్వారా స్వాహా చేసిన అధికారుల కొన్ని ప్రైవేట్ హాస్పిటల్ ల మాజీ ఎమ్మెల్యే వారిని వెంటనే పోలీసులు అరెస్టు చేసి సమగ్ర విచారణ జరిపి కఠినంగా శిక్షించాలని అన్నారు పేదలకు ఆపరేషన్ ఇతర జబ్బులకు అందించే సీఎం రిలీఫ్ ఫండ్ ను అక్రమంగా స్వాహా చేయడం సిగ్గుచేటు అన్నారు. గత బి ఆర్ ఎస్ పాలనలో ఇవన్నీ జరిగినట్టు వార్తలు వస్తున్నాయని వీటన్నిటిమీద సమగ్ర విచారణ జరిపించాలని మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ పేరు ప్రముఖంగా వినిపిస్తున్నందున అతనిని కూడా విచారణ జరిపి కఠినంగా శిక్షించాలన్నారు. ఏవైతే హాస్పటల్ కొంతమంది అధికారులు ఈ స్కామ్ లో ఉన్నవారు అందర్నీ సమగ్ర విచారణ చేసి కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెరుగు కుమార్, రేషపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, వీరవెల్లి రవి, వెలుగు శ్రవణ్, మాలోతు రవీందర్, చిదిరాల జ్ఞానేశ్వర్, మంద శంకర్, నక్క నాగార్జున, కొండమీది రవి,తండా శ్రీనాథ్, జూలకంటి వేణు, బద్రు ,రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# తక్కెళ్ళపల్లి రవీందర్రావు సీఎంపై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నాం

## - కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రెస్ మీట్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మురళి నాయక్.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 27,(నిజం న్యూస్)మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని డిసిసి కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మీద అలాగే సీఎం రేవంత్ రెడ్డి మీద చేసినటువంటి అనుచిత వ్యాఖ్యల పైన ప్రెస్ మీట్ కార్యక్రమం మంగళవారం నిర్వహించి బీఆర్ఎస్ నాయకులను తక్కెళ్ళపల్లి రవీందర్ రావు ను హెచ్చరించిన మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళి నాయక్. డోర్నకల్ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ రామచందర్ నాయక్. డిసిసి అధ్యక్షులు జెన్నా రెడ్డి భరత్ చందర్ రెడ్డి ,స్థానిక ఎంపీ పోరీక బలరాం నాయక్, ఈ ప్రెస్ మీట్ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఒక సీఎం స్థాయి హోదాన్ని మరిచి నోటికొచ్చినట్టు ఒక అచ్చొచ్చిన ఆంబోతుల విచ్చలవిడిగా అనుచిత వ్యాఖ్యలు చేసినటువంటి తక్కెళ్ళపల్లి రవీందర్ రావు వ్యాఖ్యలను ఖండిస్తూ అలాగే వారి వ్యాఖ్యలు వెనకకు తీసుకొని సీఎం రేవంత్ రెడ్డి కి బహిరంగ క్షమాపణ చెప్పాలన్నారు .మీ బి ఆర్ ఎస్ పరిపాలన ఎలా సాగిందంటే నిన్నగాక మొన్న మహబూబాబాద్ జిల్లాలో లో సిఐడి అధికారులు పలు ఆసుపత్రుల్లో తనిఖీలు సోదాలు నిర్వహించారు. ఆ యొక్క సోదాలలో బిఆర్ఎస్ నాయకుల యొక్క చేతివాటం బయటపడిందన్నారు. పేదలకు చెందాల్సిన సీఎం రిలీఫ్ ఫండ్ ను కూడా విడిచిపెట్టకుండా బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆస్పత్రుల దొంగ పత్రాలను సృష్టించి కోట్లాను కోట్లు దండుకున్నారని ఈ యొక్క చర్యసిగ్గుచేటనివ్యాఖ్యానించారు, వీరు ఒక రాష్ట్ర



ముఖ్యమంత్రి గురించి మాట్లాడటం సిగ్గు చేటు. ఏరోజు గానీ ప్రజల్లోకి వెళ్లి ఓట్లు అడిగి గెలువని నాయకులు పార్టీలు ఇచ్చినటువంటి నామినేటెడ్ పోస్టులు పొంది ఈరోజు విచ్చలవిడిగా మాట్లాడితే సరికాదన్నారు. ఆ మాటలనువారివిజ్ఞతకేవదిలేస్తామన్నారు రాష్ట్ర సీఎం గురించి మాట్లాడే స్థాయి వారిది కాదన్నారు.ఎవరి దయదాక్షణల వల్ల ఎమ్మెల్యేగా గెలవలేదన్నారు. ప్రజలు నన్ను అఖండ మెజార్టీతో ఒక నాయకుడిగా ఒక చదువుకున్నటువంటి ఉన్నతమైన వ్యక్తిగా నన్ను ఆదరించి ఎమ్మెల్యేగా గెలిపించడం జరిగిందన్నారు.ఇకపై నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులను గాని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల పైన గానీ ఎలాంటి అనుచిత వ్యాఖ్యలు చేసిన బిడ్డ ఖబర్దార్ తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని అలాగే చట్టపరంగా వారిపైన చర్యలు తప్పవని హెచ్చరించారు. మీలాగా సంస్కారహీనులుగా మాట్లాడే సంస్కృతి మా యొక్క నాయకులకు గాని ఒక ఎమ్మెల్యేగా నాకు గాని ఏ రోజు లేదన్నారు. సంస్కారహీనంగా మాట్లాడే వ్యాఖ్యలను ఇకపై నుండి మానుకోవాలని మీలాగా ఫ్రీస్ మెట్లు పెట్టి మాట్లాడడం మాకు కూడా తెలుసు. కాకపోతే ప్రజలు మమ్మల్ని నమ్మకం మీద అఖండ మెజార్టీతో గెలిపించారని వారి అభివృద్ధి సంక్షేమ పథకాలు ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎమ్మెల్యేలుగా మేము గ నిత్యం వారి యొక్క సేవలో నిమ్నమై పని చేస్తున్నామని అదే తప్పుదోవ పట్టించడానికి ఇష్టం వచ్చినట్టు నోరు జారితే మాత్రం చూస్తూ ఊరుకోబోమనీ గట్టిగా హెచ్చరించారు.ప్రజల విషయంలోగాని కార్యకర్తల విషయంలో గానీ టిఆర్ఎస్ నాయకులు నోటికి వచ్చినట్టు ఇష్టం వచ్చినట్టు దురుసుగా ప్రవర్తించిన గాని మాట్లాడిన గాని ఇకపైనుండే వారి పైన చట్టపరంగా తగు చర్యలు ఉంటాయనివ్యాఖ్యానించారు.మహబూబాబాద్ లో ఎవరైతే భూకబ్జాలకు పాల్పడి ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకున్నారు వారి చరణ్ నుండి తక్షణమే ఆ భూములను విడిపిస్తామని తిరిగి ఆ యొక్క భూములను ప్రభుత్వానికిఅప్పగిస్తామన్నారు రాష్ట్రంలో ఏదైతే గౌరవ సీఎం గారు పర్మిషన్ లేకుండా అక్రమంగా చెరువులను కబ్జా చేసి నా యొక్క స్థలాల్లో భవనాల నిర్మించారు ఆ యొక్క భవనాలను హైడ్రాతో కూల్చివేస్తున్న సంగతి తెలంగాణ ప్రజానీకం ప్రశంసిస్తుందన్నారు అదే తరహాలో కూడా చెరువులను కబ్జా చేసి కట్టినటువంటి భవనాలను కూడా కూల్చే ప్రక్రియ అధికారులతో కలెక్టర్లతో చర్చించి మొదలు పెడతామన్నారు.ఈ కార్యక్రమంలోమహబూబాబాద్ పట్టణఅధ్యక్షులు,డిసిసిఉపాధ్యక్షులు ,అలాగే పలు మండలాల అధ్యక్షులు,జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు , పట్టణ పలు వార్డుల కౌన్సిలర్లు, పలు మండలాల మార్కెట్ల వైస్ చైర్మన్లు ,అధికార ప్రతినిధులు, మాజీ జెడ్పిటిసిలు ఎంపీటీసీలు సర్పంచులు, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పణికిస్తున్న జ్వరాలు..

## - అత్యవసర సేవలకు అప్రమత్తంగా ఉండాలి.
## - 108,102,1962 వాహనాల తనిఖీల్లో జిల్లా మేనేజర్ చంద్రశేఖర్.

ఏటూరునాగారం ఆగస్ట్27 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:సీసనల్ వ్యాధులు డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ ,చీకున్ గున్యా లాంటి జ్వరాలు పెరిగిపోతున్నందున అత్యవసర సేవలకై సిబ్బంది అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని ములుగు జిల్లా మేనేజర్ చంద్రశేఖర్ సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం రోజున ఏటూరునాగారం, మంగపేట,తాడ్వాయి,వాజేడు మండలాల 108,102 అమ్మఒడి వాహనాలను ఆకస్మికంగా తనిఖీ చేసి సిబ్బందికి పలు సూచనలు చేశారు.108 అంబులెన్స్ లు వనాకాలంలో సీసనల్ వ్యాధులు వ్యాపిస్తున్నాయని 108 కి సమాచారం వచ్చిన వెంటనే బాధితుల ల దగ్గరికి త్వరగా చేరుకొని ప్రధమ చికిత్స అందించి,మెరుగైన వైద్యం కోసం దగ్గర్లోని ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించి ప్రాణ పాయ స్థితి నుండి కాపాడాలని కావాల్సిన ప్రధమ చికిత్సను అందించాలని అన్నారు.అలాగే అంబులెన్స్ అన్నివేళలా



ప్రాణవాయువును అందుబాటులోఉంచుకోవాలని,అవసరం ఉన్న మందుల నిల్వలను ఉంచుకోవాలని సిబ్బందిని అదేశించి వాహనాలను ఎప్పటికి శుభ్రంగా ఉంచుకోవాలని సూచించి సిబ్బంది హాజరు రిజిస్టర్, మందుల నిల్వలు(ఇండెంట్) వాహన రికార్డులను పరిశీలించారు. బాధితుల నుండి సమాచారం క్లుప్తంగా వినడానికి నూతన టెక్నాలజీ తో కూడిన ఇయర్ ఫోన్ ని సిబ్బందికి ఇచ్చారు.

### గర్భిణీ స్త్రీలను సురక్షితంగా చేర్చాలి...

అమ్మఒడి 102 వాహనాలు గర్భిణీ స్త్రీలకు వరం అని ,నెలవారీ చెకప్ ల కోసం వచ్చే గర్భిణీ స్త్రీలను సురక్షితంగా చేర్చాలని 102 అమ్మ ఓడి వాహన డ్రైవర్లను ఆదేశించారు. స్థానిక ఆశ వర్కర్ల నుండి సమాచారం అందిన వెంటనే గర్భిణీ స్త్రీ ఇంటి వద్ద నుండి ఆసుపత్రికి తరలించి చెకప్ ల అనంతరం మరల ఇంటి వద్ద జాగ్రత్తగా చేర్చాలని, మండల,జిల్లా ఆసుపత్రుల నుండి డిశ్చార్ అయిన బాలింతలకు ఆపరేషన్ సమయంలో కుట్లు వేస్తారు కనుల వాహనాలను అప్రమత్తతో నడిపి సురక్షితంగా ఇంటికి చేర్చాలని సూచించారు.అనంతరం వాహనాలను శుభ్రంగా ఉంచుకోవాలని దాని వలన గర్భిణీ, బాలింతలకు ఇన్ఫెక్షన్ల నుండి విముక్తి ఉంటుందని అన్నారు. వాహనాల రికార్డులను తనిఖీ చేసి సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉంది అమ్మఒడి వాహన సేవలు అందించాలని సూచించారు.ఈ తనిఖీల్లో 108 సిబ్బంది ఈఎంటి రాజు కుమార్, నరేష్, రాజు కుమార్,బద్ది రాజు కుమార్,ఉప్పుల రాజు కుమార్,పైలట్లు దశరథం, కోటి, గణపతి, భాస్కర్, 102 సిబ్బంది రవీందర్, సంతోష్, తేజ,సందీప్ ఉన్నారు.

# జన విజ్ఞాన వేదిక మరిపెడ మండల నూతన కమిటీ ఎన్నిక




డోర్నకల్ నియోజకవర్గం ప్రతినిధి మరిపెడ ఆగస్టు 27 నిజం న్యూస్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరిపెడలో జరిగింది. ఈ ఎన్నిక నిర్వహణ అధికారులుగా మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి లింగంపల్లి దయానంద్ మరియు కోశాధికారి సాహితి శ్రీనివాస్ వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథులుగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సీతారాంపురం ప్రధానోపాధ్యాయులు రామచంద్రు మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరిపెడ ప్రధానోపాధ్యాయులు అనంతరావు హాజరయ్యారు. జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మూఢనమ్మకాలను తొలగించడం, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడం విషయంలో వివిధ కార్యక్రమాలు చేపడుతుండడం జరుగుతుంది. ప్రతి సంవత్సరం పాఠశాల, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో చెకుముకి టాలెంట్ పరీక్ష నిర్వహించడం జరుగుతుంది. ప్రజలలో ఉన్నటువంటి మూఢ విశ్వాసాలను తొలగించడం కోసం సభలు, సమావేశాలు నిర్వహించడం జరుగుతుంది. కావున ప్రతి ఒక్కరూ జనవిజ్ఞాన వేదికలో పాల్గొని జ్ఞాన సమపార్జనను పొంది, ప్రజలకు, విద్యార్థులకు ఫలాలను అందజేయాలని జన విజ్ఞాన వేదిక కోరింది. తదుపరి మరిపెడ మండల కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మరిపెడ మండల అధ్యక్షులుగా బయగాని రామ్మోహన్, ప్రధాన కార్యదర్శిగా అయినాల నవీన్, కోశాధికారిగా లాల్ చంద్, ఉపాధ్యక్షులుగా అనుముల సుధాకర్, జనార్ధనా చారి, గౌరవ సలహాదారుగా జరుపల కాలు నాయక్, గౌరవ అధ్యక్షులుగా మందాడి రామచంద్రు, అనంత రావు, ఊరుకొండ శ్రీనివాస్, కార్యదర్శులుగా శ్రీనివాస్, స్వప్న, దూకొండ వెంకన్న, విద్యా కన్వీనర్ గా బోడ వీరస్వామి, ఆరోగ్య కన్వీనర్ గా రాజేశ్వరరావు, సైన్స్ కమ్యూనికేటర్ గా ఉదయ్, పర్యావరణ కన్వీనర్ గా మంగు, చెకుముకి కన్వీనర్ గా సుభాన్, ఆడిట్ కన్వీనర్ గా రాయని యాకయ్య, సమతా కన్వీనర్ గా రాజకుమారి, సోషల్ మీడియా కన్వీనర్ గా తిరుమలరావు, సోషల్ జస్టిస్ కన్వీనర్ గా శ్రీశైలం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జగత్ అంతటికీ గురువు ఒకడే అగురువే శ్రీ కృష్ణా పరమాత్మ



చెన్నరావుపేట మండల రిపోర్టర్ ఆగష్టు 27(నిజం న్యూస్ ) జల్లి గ్రామం చెన్నరావుపేట మండలం లో ఘనంగా శ్రీ కృష్ణా జన్మాష్టమి వేడకలు ట్రస్ట్ సభ్యులు జరిపారు ప్రపంచములో ఏ మత మూలగ్రంథమైనా మనిషి మోక్షమువైపు పోవు మార్గమును బోధించును ఆ గ్రంథముల సారమంతయు త్రైత సిద్ధాంతముపైననే ఆధారపడియున్నది.అద్వైత, విశిష్టాద్వైత, ద్వైత సిద్ధాంతములు ఒక మతమునకు పరిమితముకాగా ఆ సిద్ధాంతములను అధిగమించిన త్రైత సిద్ధాంతము మతాతీత జ్ఞానమును, సర్వమానవాళికి అవసరమైన ఆధ్యాత్మిక సంపదను ప్రసాదించుచున్నది.అటువంటి గొప్పదైన మరుగున పడ్డ త్రైత సిద్ధాంతమును గూర్చి తన గ్రంథములలో తెలియచేసారు ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులువారు అని ట్రస్ట్ సభ్యులు బోదించారు. ఈ కార్యక్రమం లో కిరణ్, ఓం ప్రకాష్, హనుమయ్య ఝాల్లీ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బుడగ జంగాల సమస్యలపై సిపిఎం తహసిల్ ఆఫీస్ ముందు ఆందోళన




గార్ల, ఆగస్టు 27, నిజం న్యూస్:- అనేక సంవత్సరాల నుండి, పొట్ట కూటి కోసం సంచార జీవితం గడుపుతూ కుటుంబాలను పోషించుకుంటున్న బుడగ జంగాల సమస్యలను పరిష్కరించాలని సిపిఎం మండల కార్యదర్శి కె.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బుడగ జంగాల సమస్యలను పరిష్కరించాలని సిపిఎం అధ్వర్యంలో మంగళవారం తహశీల్దారు కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ధర్నా అందోళన నిర్వహించారు. అనంతరం తాసిల్దార్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సిపిఎం కమిటీ సభ్యుడు భూక్యహరి గార్ల మండల సిపిఎం నాయకులు రాజారావు వీపి వెంకటేశ్వర్లు వీరభద్ర%శీ% వీరన్న లింగరాజు చిరంజీవి లక్ష్మయ్య కొండయ్య కోటయ్య రాము వెంకటేశ్వర్లు శ్రీను సమ్మయ్య తదితరులు నాయకత్వం వహించారు.

# వీరభద్ర స్వామిని దర్శించుకున్న టియూడబ్ల్యూజే ఐజేయు రాష్ట్రప్రధాన కార్యదర్శి కె.రాం నారాయణ



కురవి,నిజంచెపుతాం,ఆగస్టు, 27:మహబూబాద్ జిల్లా కురవి మండలకేంద్రంలోని శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి వారిని దర్శించుకున్న టీయూడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రాం నారాయణకు జిల్లా అధ్యక్షులు చిత్తనూరి శ్రీనివాస్,జిల్లా ప్రధాన కార్యదర్శి గాడిపెల్లి శ్రీహరి ఆధ్వర్యంలో బాణాసంచా పేల్చి వారికి ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు.ఆలయ పూజారులతో ప్రత్యేక పూజలు నిర్వహించి,ఐజేయు సంఘ తరుపున శ్రీ వీరభద్ర స్వామి చిత్రపటాన్ని వారికి బహుకరించారు.వారి వెంట ఐజేయూ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గంధసిరి రవి,ఎలక్ట్రాన్ మీడియా విభాగం జిల్లా కోశాధికారి గండి సీతారాం,జిల్లా దాడుల నియంత్రణ కమిటీ కో-కన్వీనర్ బేతమల్ల సహదేవ్,మండల అధ్యక్షులు గుంటి సురేష్,ప్రధాన కార్యదర్శి తేజావత్ ప్రమోద్ నాయక్,మండల ఉపాధ్యక్షులు గండమాల రోశయ్య,సిరోలు మండల ప్రధాన కార్యదర్శి మడ్డి వీరన్న,కోశాధికారి చల్లా వేణు,దూదికట్ల రవీంద్ర చారి,కొప్పుల శ్రీనివాస్,పిడమర్తి ఉపేందర్,పెద్దబోయి న శ్రీశైలం, గడీల రంజిత్, కాకి వెంకట్ రెడ్డి, పెరలా ఉపేందర్, కొల్లూరి గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# భారీగా కలప దుంగలు స్వాధీనం



ఏటూరునాగారం(రాంనగర్) ఆగస్ట్27 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:గడిచిన 5 రోజుల క్రితం ఎగువ ప్రాంతాన కురిసిన భారీ వర్షాలకు గోదావరిలో నదిలో కొట్టుకువచ్చిన భారీ టేకు, పెద్దెగిదుంగలను(మొట్లు)కొందరు గుర్తు తెలియని వ్యక్తులు చాపల పెట్టె పడవల సహాయం తో పట్టుకుని కోయగూడా ఎల్లాపూర్ గ్రామ శివారులో గోదావరి సరిహద్దున దాచి పెట్టినట్లు విశ్వసనీయ సమాచారంతోఏటూరునాగారం ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ నరేందర్ తన సిబ్బందితో కలిసి వాటిని స్వాధీన పర్చుకొని ట్రాక్టర్ లో ఏటూరునాగారం లోని ఫారెస్ట్ ఆఫీస్ కి తరలించారు.

# సీసనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**- జిల్లా వైద్యాధికారి అప్పయ్య.**

ఏటూరునాగారం(ములుగు)ఆగస్ట్27 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ఈ మధ్యకాలంలో కొన్ని వార్తాపత్రికలలో తరచుగా సీజనల్ వ్యాధుల పట్ల, బాధపడుతున్న గిరిజన గ్రామాలుఅని,ప్రచురితమైనందున జిల్లా వైద్యా ఆరోగ్య శాఖ అధికారి, డాక్టర్ అప్పయ్య స్పందిస్తూ ,సీజనల్ వ్యాధులు గత జులై 15వ తేదీ నుండి మొదలవడం వాస్తవమే, వాటి నివారణకై ఆరోగ్య శాఖ ప్రతి 15 రోజులకు ఒకసారి ఇంటింటి ఫీవర్ సర్వే, ఆశాలతో ,ఒక్కొక్క ఆశ రోజుకి 20 ఇండ్లను చొప్పున ,చేయడం జరుగుతుంది .అదేవిధంగా ప్రతి గ్రామంలో ఒక దఫా, మెడికల్ క్యాంపులు నిర్వహించడంజరిగింది .ఇకముందు అవసరం ఉన్న చోట పరిస్థితులను బట్టి, నిర్వహించాలని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలవైద్యాధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఇప్పటివరకు జిల్లాలలో గల మొత్తం ప్రజలను దాదాపుగా 2లక్షల 80 వేల జనాభాను, 72 వేల ఇళ్లలో, ఆశాల ద్వారా ఫీవర్ సర్వే ద్వారా ,జల్లెడ పట్టి 56వేల మలేరియా టెస్టులను, 6,380 డెంగ్యూ రాపిడి టెస్టులను, 2 వేల పైచిలుకు, అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుండి డెంగ్యూ టెస్ట్ కొరకు శాంపిల్స్ సేకరించి ,తెలంగాణ హబ్ కి పంపించి, టెస్ట్ చేయడం జరిగింది. ఇంటింటా సర్వే లో 72 వేల గృహాలకు గాను దాదాపు 50 వేల గృహాలలోగల ,గోళాలలో ,డ్రమ్ములలో లార్వా ఉండడం గమనించడం జరిగింది. అలాగే కరపత్రాలను ,పంచి లార్వ నిర్మూలనకై అవగాహన కల్పిస్తున్నాము. దానితోపాటు వాట్సప్ గ్రూపులలో ,కూడా ప్రజలను,ప్రజాప్రతినిధులను ,యువతనుఉద్యోగస్తులను ,దోమల నిర్మూలన కొరకు సహాయం చేయడానికి , వారంలో రెండు సార్లు పోస్ట్ చేస్తున్నాము .ఈ విధంగా చేస్తున్నప్పటికీ ప్రజల సహకారం లేని చోటనే ఇంకా జ్వరాలు, ఎక్కువగా వస్తున్నాయనిఅనిపిస్తుంది ..ఇప్పటికైనాదోమలుపుట్టకుండా ,కుట్టకుండా ఉండాలంటేఆరోగ్య శాఖ నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాలకు, ఇంటింటి ఫీవర్ సర్వేకి, సహకరించాలని కోరుతున్నాము.

# ఆదివాసులు, గిరిజనులు అన్ని రంగాల్లో ముందుండాలి..

**- ఆర్థిక అభివృద్ధి సాధించాలి..విద్యా అవకాశాలను**
**- సద్వినియోగం చేసుకోవాలి..**
**- పథకాలను వినియోగించుకోవాలి...**
**- ఆదివాసుల,గిరిజనుల అభ్యున్నతికి అధికారులు చిత్తశుద్ధితో కృషి చేయాలి..**
**- రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ జిల్లా ఉన్నత అధికారులకు సూచన**








ఏటూరునాగారం(రామప్ప)ఆగస్ట్27 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:అడవిని నమ్ముకుని జీవించే నిర్మలమైన మనసు గల ఆదివాసుల,గిరిజనుల అభ్యున్నతికి అధికారులు చిత్త శుద్ధితో కృషి కృషి చేయాలని రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ సూచించారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మూడు రోజుల పర్యటన లో భాగంగా ములుగు జిల్లా కు చేరుకున్నారు. గవర్నర్ ముందుగా యాదాద్రి జిల్లా పర్యటన అనంతరం రోడ్ మార్గంలో ములుగు జిల్లా ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ కు చేరుకున్నారు. గవర్నర్ కు రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్ రావు , జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర,ఎస్పీ డాక్టర్ పి.శబరిష్, డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) శ్రీజ, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మహేందర్ జీ, తదితరులు పూల మొక్కలు అందజేసి సాదర స్వాగతం పలికారు. సంప్రదాయ నృత్య ప్రదర్శనలతో మహిళలు చిన్నారులు గవర్నర్ కు స్వాగతం పలికారు.అనంతరం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా ఉన్నత అధికారులతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ, డిఎఫ్ ఓ లు ములుగు జిల్లా సమగ్ర అభివృద్ధి కీ పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ఇచ్చారు.గవర్నర్ జిల్లా అభివృద్ధిపై ఆసక్తి చూపారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తాను గవర్నర్ గా భాద్యతలు స్వీకరించిన తొలిపర్యటనగా షెడ్యూల్ ప్రాంతమైన ములుగు జిల్లా ను ఎంచుకొని రావడం జరిగిందని పేర్కొన్నారు. తాను కుడా గతంలో పంచాయతీ రాజ్, రూరల్ డెవలప్మెంట్ మంత్రి గా పని చేసిన అనుభవం ఉంద న్నారు. ప్రభుత్వ పథకాలు బాగున్నాయని ప్రశంశించారు, పేదల అభ్యున్నతికి, గిరిజనులు ఆదివాసుల అభ్యున్నతికి ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తున్నదని పేర్కొన్నారు. ముఖ్యంగా విద్య ఆరోగ్య రంగాల్లో అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నదని తెలిపారు. ఇదే స్ఫూర్తి నిరంతరం కొనసాగాలని, ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలతో గిరిజనులు ఆదివాసులు అన్ని రంగాల్లో ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ స్ఫూర్తి కొనసాగాలని కోరారు. ఆధునిక సమాజంలో ఆదివాసులు గిరిజనులను భాగస్వాములు చేసేందుకు ప్రభుత్వాలు కృషిచేస్తున్నాయన్నారు. వీరికి అన్ని రకాలుగా మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. వీరి కోసం.జిల్లా లో కంటైనర్ హాస్పిటల్ వినూత్నం గా ఏర్పాటు చేయడం పట్ల మంత్రి సీతక్క ను ప్రత్యేకంగా అభినందించారు. ఆదివాసీ, గిరిజన గ్రామాల అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని, మీరంతా అత్యుత్తమంగా విద్యను అభ్యసించి నవ సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలనీ పేర్కొన్నారు. గిరిజనుల ఆదివాసులు ఆధునిక సమాజానికి అనుగుణంగా ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలతో అన్ని రంగాల్లో ఆర్థికంగా పైకి రావాలని సూచించారు. ఇతర వర్గాలకు ఆదర్శంగా నిలువాలని ప్రభుత్వ ఆశయాన్ని నెరవేర్చేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ తొలి సారి జిల్లా పర్యటన కు గవర్నర్ రావడం పట్ల జిల్లా ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ములుగు జిల్లా రాష్ట్రము లోనే అత్యధిక అటవీ విస్తరణ%శీ% ఉన్నదని, 30 శాతం మంది ఆదివాసులు, గిరిజన ప్రజలు ఈ జిల్లా లో నివసిస్తన్నారని అన్నారు. ప్రజలు అంతా ఐకమత్యం తో నివసిస్తూ భిన్నత్వం లో ఏకత్వానికి ప్రతీక గా నిలుస్తున్నారని పేర్కొన్నారు. జిల్లా అభివృద్ధి కీ రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తున్నదని తెలిపారు.ఆదివాసుల గిరిజనుల అభ్యున్నతికి ప్రభుత్వం నిరంతరం సహకారం అందిస్తున్నదని తెలిపారు. ఆసియా ఖండం లో అతి పెద్ద ఆదివాసీ గిరిజన జాతర మేడారం మహాజాతార ప్రతీ రెండు ఏళ్లకు ఒకసారి అత్యంత వైభవంగా జరుగుతుందని పేర్కొన్నారు. ఈ జాతర జాతీయ పండుగ గా గుర్తించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని గవర్నరు గారిని కోరారు. ములుగు జిల్లా చరిత్ర, పర్యాటక కేంద్రాలు, జిల్లా విశిష్టత, విశేషాలను గవర్నర్ కు వివరించారు. జిల్లా కలెక్టర్ దివాకర మాట్లాడుతూ జిల్లా లో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఫలితం గా మాతృ మరణాల రేట్, శిశు మరణాల రేటు తగ్గాయని పేర్కొన్నారు. మంత్రి ప్రత్యేక చొరవ తో గోదావరి ముంపు ప్రభావిత ప్రాంతాలను తగ్గించినట్లు తెలిపారు. సమ్మక్క, సారలమ్మ యూనివర్సిటీ అడ్మిషన్స్ ప్రారంభం అయ్యాయని తెలిపారు. జిల్లా లో అడవులు సంరక్షణ కు అన్ని తీసుకొంటున్నామని, క్రైమ్ రేట్ తగ్గిందని పేర్కొన్నారు. ములుగు జిల్లా సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో ముందుకు పోతున్నామని తెలిపారు. రాష్ట్రంలో జిల్లాను అన్ని రంగాల్లో ముందు ఉంచేందుకు అధికారులు కృషి చేస్తున్నట్లు తెలిపారు.. మంత్రి సీతక్క గవర్నర్, ప్రిన్సిపాల్ సెక్రటరీల ను శాలువా తో సత్కరించారు. ఆదివాసీ చిత్రాలకు సంబంధించిన జ్ఞాపకాలను బహుకరించారు.అనంతరం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో రాష్ట్ర గవర్నర్ జిల్లాకు చెందిన రచయితలు, కవులు, కళాకారులు, జాతీయ, అంతర్జాతీయ క్రీడా అవార్డు గ్రహీతలు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులలు (ప్రొఫెసర్ పాండురంగారావు) ఇన్ టాక్ , డాక్టర్ రాచర్ల గణపతి, (రచయిత) డాక్టర్ అంబటి శ్రీజన్, అసిస్టెంట్ ప్రొఫెసర్, చల్ల మౌనిక, (రెజ్లింగ్ క్రీడాకారిని,) పి రజిత, (జిమ్నాస్టిక్,) పాలడుగు వెంకటేశ్వరరావు, (వాలీబాల్ గోల్డ్ మెడలిస్ట్) కాజంపురం దామోదర్, (ఎన్విరాన్మెంట్ సైన్సిస్ట్) కొమరం ప్రభాకర్, (సోషల్ వర్కర్) నేషనల్ అంబేద్కర్ ఫెలోషిప్ అవార్డు గ్రహీత, డాక్టర్ కొండల రామయ్య, (మ్యాథమెటిక్స్ టీచర్) తదితరులతో సమావేశం ఐయ్యారు. జిల్లా కు జాతీయ అంతర్జాతీయ స్థాయి లో పేరు ప్రాఖ్యతులు తీసుకురావడం పట్ల వారిని అభినందనలు తెలిపారు.ప్రొఫెసర్ పాండు రంగా రావు రామప్ప దేవాలయం, నిర్మాణం, సాండ్ బాక్స్ టెక్నాలజీ, ఆలయ విశిష్టత వివరించారు.

# బాలికలకు భద్రత లేని ఎస్సీ హాస్టల్...

**- వెంటనే నూతన భవనం నిర్మించాలి.**
**- ఆశ్రమ పాఠశాల నూతన భవన సమస్యలు పరిష్కరించాలి.**
**- బస్టాండ్ లో సీసీ రోడ్లు,కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలి.**
**- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ కి వినతిపత్రం అందజేత.**
**- ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కో- కన్వీనర్ గంధసిరి జ్యోతిబసు**



కురవి,నిజంచెపుతాం,ఆగస్టు, 27:ఎస్ఎఫ్ఐ కురవి మండల కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా గంధసిరి జ్యోతిబసు మాట్లాడుతూ...మండల కేంద్రంలోని గత ప్రభుత్వాహయంలో ఆశ్రమ పాఠశాల నూతన భవనం ఏర్పాటు చేశారు,కానీ హాస్టల్ కు సంబంధించింది కరెంటు,మరుగుదొడ్లు,నీటి సదుపాయం,బ్లాక్ బోర్డులు ఏర్పాటు చేయకుండా నిర్లక్ష్యం వహించారని గత ప్రభుత్వంపై మండిపడ్డారు.ఇప్పుడు నూతన భవనం మందు బాబులకు అడ్డగా మారిందని వాపోయారు, మండలంలోని ఎస్సీ బాలికల హాస్టల్ కిరాయి కొంపలో ఉండటం వలన బాలికలకు భద్రత లేకుండా పోయిందని భవనం శిథిలావస్థల ఉండటంతో పైనుంచి పెచ్చులూడి పడుతున్నాయి,కావున విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు,వెంటనే ప్రభుత్వం స్పందించి ఎస్సీ బాలికల నూతన హాస్టల్ ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ ప్రజా ప్రభుత్వమైనా స్పందించి తక్షణమే ఆశ్రమ పాఠశాలలో నూతన భవన సమస్యలు పరిష్కరించి ఓపెన్ చేయాలన్నారు,మండల కేంద్రంలోని బస్టాండులో సిసి రోడ్లు నిర్మించాలని మరియు అదే విధంగా విద్యార్థులకు,సామాన్య ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలు వాటర్,మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనింగ్ కమిటీ సభ్యులు కొలిపాక వీరేందర్,నాయకులు గణేష్,మహేందర్,సునీల్,ప్రభాస్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వాలీబాల్ ఉపాధ్యక్షునిగా నియమితులైన సంఘ స్వామి యాదవ్ ని సన్మానించిన వివిధ కుల సంఘాల నాయకులు



వేములవాడ, ఆగస్టు 27, (నిజం చెపుతాం) వేములవాడ విలీన గ్రామమైన శాత్రాజ్ పల్లి గ్రామంలో జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షునిగా నియమితులైన సంఘ స్వామి యాదవ్ ను షాత్రాజ్పల్లి గ్రామ వివిధ కుల సంఘాల అధ్యక్షులు ఉపాధ్యక్షులు కార్యదర్శులు సోమవారం సాల్వతో సత్కరించి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మాజీ సర్పంచ్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు రేగుల రాజేశం, విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు స్తంభంపెల్లి తిరుపతి, రజక సంఘం అధ్యక్షులు వనపర్తి గంగయ్య మరియు అంబేద్కర్ సంఘం అధ్యక్షులు గుడిసె దేవయ్య, మైనార్టీ నాయకులు మహమ్మద్ బషీర్, సాహెబ్ అలీ, ఖయ్యూం వేములవాడ పట్టణ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు మూల కిషోర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సంపుల అంజయ్య, అవధూత తిరుపతి పాశం కిషన్, లింగంపల్లి కిరణ్, వనపర్తి కరుణాకర్, బాబు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# లైంగిక వేదింపులు, పోక్సో చట్టాలపై అవగాహన

**- మహిళలు నేరాలను రిపోర్ట్ చేయాలి:**
**- పోలీస్, సఖి కేంద్రం, షీ టీమ్ ఆధ్వర్యంలో నిర్వహణ:**




తంగళ్లపల్లి, ఆగస్టు27 (నిజం చెపుతాం)తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని గురుకుల డిగ్రీ కళాశాల, నేరేళ్ళ గురుకుల పాఠశాల విద్యార్థినిలకు లైంగిక నేరాలు, పోక్సో చట్టాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తంగళ్ళపల్లి ఎస్ఐ డి. సుధాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తంగళ్ళపల్లి ఎస్సై డి.సుధాకర్ , మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ రోజా హాజరై మాట్లాడుతూ, మహిళలపై ఎలాంటి నేరాలు జరిగినా పోలీస్ శాఖ తక్షణమే స్పందిస్తుందని, అలాగే బాల బాలికలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి అవగాహన ఉన్నట్లయితే లైంగిక నేరాలను పోలీసుల దృష్టికి తీసుకు రావడం జరుగుతుందని, ఆ ఉద్దేశ్యంతో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సూచనలతో మంగళవారము రెండు తంగళ్ళపల్లి కళాశాల, నేరెళ్ల పాఠశాలలలో ఈ కార్యక్రమం నిర్వహించినట్టు ఆయన తెలిపారు. బాలికలపై లైంగిక నేరాల నివారణ కొరకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని లైంగిక నేరాలు జరిగినట్లయితే వెంటనే కుటుంబ సభ్యులకి గాని, గురువులకు గాని తెలియ జేయాలని, తద్వారా బాలికలపై జరిగే నేరాలను నివారించే అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. చిన్న చిన్న నేరాలను అరికట్టి నప్పుడే పెద్ద పెద్ద నేరాలు నివారించ బడుతాయని, అందుకనే ప్రాథమిక స్థాయిలోనే నేరాల గురించి రిపోర్ట్ చేయాలని, బాధిత బాల బాలికలతో పోలీసులు చైల్డ్ ఫ్రెండ్లీగా ఉంటారని, లైంగిక నేరాలకు సంబంధించిన సమాచారం అందించిన వారి వివరాలు ఎవరికి తెలుప కుండా, బాధితురాలి యొక్క వివరాలు ఎవరు కూడా చెప్పకుండా ఉంటారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ సుస్మిత , తంగళ్ళపల్లి డిగ్రీ కళాశాల, నేరేళ్ల పాఠశాల ప్రిన్సిపాల్ లు, ఉపాధ్యాయులు, షిటీం ఏ ఎస్సై ప్రమీల పోలీస్ సిబ్బంది సంపత్, ప్రశాంత్, రాజు తధితరులు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయంలో అంతర్గత బదిలీలు



**- వేములవాడ రాజన్న ఆలయంలో ఏసీబీ తనిఖీలలో పలు శాఖలలో ఆలయ అధికారుల అవినీతి ఆరోపణ నేపథ్యంలో అంతర్గత బదిలీలు చేపట్టిన ఆలయ ఈవో వినోద్ రెడ్డి:**
**- 20 మంది ఆలయ అధికారుల అంతర్గత బదిలీలు:**

వేములవాడ, ఆగస్టు27,(నిజం చెపుతాం) ప్రధానంగా సరుకుల నిలువలలో వ్యత్యాసం రాగా గోదాం పర్యవేక్షకుడు నరసయ్యను బాధ్యతల నుంచి తప్పించారు. కళ్యాణ కట్టలోను భక్తుల నుండి డబ్బులు వసూలు చేస్తున్నారన్న ఆరోపణలతో విధులు నిర్వహిస్తున్న ఇద్దరు రికార్డ్ అసిస్టెంట్లు, ఒక పరిచారికను కూడా బాధ్యతలు నుంచి తొలగింపు.ముగ్గురు పర్యవేక్షకులతో పాటు 9 మంది సీనియర్ అసిస్టెంట్లు, ఇద్దరు జూనియర్ అసిస్టెంట్లు, 5 రికార్డ్ అసిస్టెంట్లు ఒక పరిచారికతో కలిపి 20 మంది ఉద్యోగులకు అంతర్గత బదిలీలు చేస్తూ ఉత్తర్వులు ఈవో వినోద్ రెడ్డి జారీ చేశారు.

# శంకుస్థాపన వేడుకకు మంత్రి తుమ్మల ఆహ్వానించిన సేవ్ భద్రాద్రి



భద్రాచలం ఆగస్టు 27 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం పట్టణంలో సేవ్ భద్రాద్రి ఆధ్వర్యంలో నిర్మించ తలపెట్టిన మల్టీపర్పస్ బిల్డింగ్ నిర్మాణ శంకుస్థాపన వేడుకకు హాజరుకావాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ని సేవ్ భద్రాద్రి కమిటీ ఆహ్వానించింది. ఈ మేరకు గండుగలపల్లిలో మంగళవారం ఉదయం మంత్రి తుమ్మల ని సేవా భద్రాద్రి మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాకాల దుర్గాప్రసాద్ ఎస్కేరసూల్ యశోద రాంబాబు, షేక్ అజీమ్,పచ్చ నీలం మునికేశవ భీమవరపు వెంకట్ రెడ్డి,పరిమి సోమశేఖర్,చారుగుళ్ళ శ్రీనివాస్,తూము చంద్రశేఖర్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణాన్నిపూర్తి చేయాలి



## - మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు అల్లాడి పాల్ రాజ్

భద్రాచలం ఆగస్టు 27 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలంమాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం స్థానిక కొర్రాజుల గుట్టలో జరిగింది. ఈ కార్యక్రమానికి మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు అల్లాడి పాల్ రాజ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ భద్రాచలంలో ఎస్సీ కమ్యూనిటీహాలుఉంటేనిరుపేదలకుఉపయోగపడుతుందనిమాజీ శాసన సభ్యుడు సున్నం రాజయ్య 42 లక్షల రూపాయలను శాంక్షన్ చేపిస్తే ఇప్పటికీ ఎస్సీ కమ్యూనిటీ హాల్ పూర్తిస్థాయిలో నిర్మాణం జరగకపోవడం దళితులను అవమానించడమేనని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం జరిగితే దళిత వర్గాల ప్రజలకు ఇతర సామాన్య ప్రజలకు అనేక విధాలుగా మేలు జరుగుతుందని భావిస్తే ఆ పని నత్త నడకన సాగడం బాధాకరమన్నారు. తక్షణమే జిల్లా కలెక్టర్ భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు చొరవ తీసుకొని కమ్యూనిటీ హాల్ నిర్మాణాన్ని పూర్తిచేసి ప్రజలకు అంకితం చేయాలని ఆయన కోరారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకొని వేరే కాంట్రాక్టర్ కు పని అప్పచెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పొట్టి రవి, వంశీ, సందీప్, బర్ల రామకృష్ణ, కొంగ సాగర్, శాంతరాజు, యేసు, సామేలు, శ్యాము, నాని తదితరులు పాల్గొన్నారు.

# మండుతున్న కూరగాయ ధరలు.. మధ్యతరగతి ప్రజలలు కొనలేని దుస్థితి..



చర్ల ఆగస్టు 27 (నిజంన్యూస్) కూరగాయ ధరలు మండి పోతున్నాయి మధ్యతరగతి కొనలేని తినలేని దుస్థితి ఏర్పడింది. పండించిన రైతు వద్ద తక్కువ ధర ఉన్న మార్కెట్ లో వ్యాపారుల చేతికి వచ్చేసరికి కూరగాయ లకు రెక్కలొచ్చి ధరలు కొండెక్కుతున్నాయి. అడవి కాకర కేజీ ధర రూ200. టమాటా కేజీ. రూ 60. బీర కేజీ రూ60. మొలకాయ.రూ 80. వంకాయ కేజీ. రూ 60. కాకర రూ 60. దొండ కేజీ రూ 60. బెండ కేజీ.రూ 60 ఉల్లి కేజీ. రూ60. పచ్చిమిర్చి కేజీ రూ 60. ధరలు పలుకుతున్నాయి. మార్కెట్ కు కూరగాయలు రైతు తీసుకు వెళితే కేజీ కూరగాయల ధర 20 నుండి 25 వరకు వ్యాపారులు కొనుగోలు చేస్తు ధర లేదంటున్న వ్యాపారులు వారి చేతికి వెళ్లడమే ధరలు మాత్రం బగ్గుమంటున్నాయని రైతులు వినియోగదారులు ఆరోపిస్తున్నారు. ఈ విషయమై వ్యాపారులను వివరణ కోరగా ఒకప్పుడు కేజీ కూరగాయ ల ధరరూ 100 రూపాయలు పలికిందని. వ్యాపారులు అంటున్నారు.

# ఎమ్మెల్సీ కవితపై ఈడీ కేసు అక్రమం

## - బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి లకావత్ గిరిబాబు



భద్రాచలం ఆగస్టు 27 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ఢిల్లీ లిక్కర్ పాలసీతో ఏ మాత్రం సంబంధం లేకున్నా తమ పార్టీ ఎమ్మెల్సీ కవితపై ఈడీ అక్రమంగా కేసు బనాయించి 168 రోజులు అన్యాయంగా జైల్లో వేయించడం తీవ్ర బాధాకరమని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వైరా నియోజకవర్గ నాయకులు లకావత్ గిరిబాబు అన్నారు. లిక్కర్ పాలసీతో ఆమెకు ఎలాంటి ప్రమేయం లేదని, ఇందుకు సంబంధించి ఆమె వద్ద నుంచి ఎలాంటి పత్రాలు, ఆధారాలు లభించలేదన్నారు. కేసులో దమ్ము లేదని అన్యాయంగా, అక్రమంగా బనాయించారని తాము మొదటి నుంచి కూడా చెబుతున్న విషయాన్ని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి లకావత్ గిరిబాబు ప్రస్తావించారు. కవితకు బెయిల్ మంజూరైన సందర్భంగా మంగళవారం బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి లకావత్ గిరిబాబు ఒక ప్రకటన ద్వారా మాట్లాడారు. సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో బెయిల్ మంజూరు చేసి ఊరట కల్పించడం సంతోషకరమన్నారు. ప్రజాప్రతినిధిగా ఉన్న కవితను ఇతర సామాన్య ఖైదీల మాదిరిగా చూడడం పట్ల న్యాయస్థానం కూడా తప్పుబట్టిందన్నారు. ఈ కేసులో కవిత కడిగిన ముత్యం మాదిరిగా బయటకు వస్తారని ఆయన స్పష్టం చేశారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో రజకులకు రిజర్వేషన్ కల్పించాలి

## - ఐలమ్మ నగర్ నందు రజక కమ్యూనిటీ హాల్ ,మోడల్ దోబీ ఘాట్ పనులను వెంటనే ప్రారంభించాలి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: సత్యనారాయణ ఆగస్టు 27 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం కేంద్రంలో రజక వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో గల చాకలి ఐలమ్మ నగర్ లో రాపర్తి శ్రీహరి అధ్యక్షతన జనరల్ బాడీ సమావేశం జరిగింది ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ముదిగొండ రాంబాబు చిటికెన ముసలయ్య పాల్గొని మాట్లాడుతూమణుగూరు పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన..... ఈ ప్రాంత రజకులు మాత్రం ఉద్యోగ విషయాల్లో వెనుకబడి ఉన్నారు.ఏరోజుకారోజు చేతి వృత్తులు చేసుకోవడం వల్ల,,విద్యాపరంగా ఆర్థికపరంగా, వెనుకబడి ఉన్నారు కాంగ్రెస్ పార్టీ కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ ప్రకటించినప్పుడు ప్రతి రజక సొసైటీకి 30 లక్షలు ఇస్తానని వాగ్దానం చేశారువాటి నిధులు వెంటనే విడుదల చేయాలని, రజకులకు ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు మణుగూరు ప్రాంతంలో మేకనైసేడ్ లాండ్రీ పరిశ్రమను నెలకొల్పాలని సుదీర్ఘ ప్రాంతాల నుంచి బట్టలు మోసుకురాటం వలన ఇక్కడ రజకులకు అనేక రకాల సమస్యలు వస్తున్నాయని .గత ప్రభుత్వంలో ఐలమ్మ నగర్ నందు శంకుస్థాపన జరిగి నిధులు శాంక్షన్ అయినా కూడా నేటికీ పనులు ప్రారంభం కాకుండా ఉన్న రజక కమ్యూనిటీ హాల్, మోడల్ పనులను వెంటనే ప్రారంభించాలని ప్రభుత్వానికి సూచించారు.ప్రభుత్వం వారికి మోపెడు వాహనాలు ఉచితంగా ఇవ్వాలని ప్రభుత్వం తక్షణమే ఎటువంటి షరతులు లేని ఇందిరమ్మ ఇళ్ళను శాంక్షన్ చేయాలని 50 సంవత్సరాలు నిండిన రజకులకు పెన్షన్ ఇవ్వాలని రజకులపై దాడులు జరగకుండా ఉండటానికి ఎస్సీ ఎస్టీ చట్టం వలె రజకులకు రక్షణ చట్టం కల్పించాలని.ఐలమ్మ నగర్ అభివృద్ధికి ప్రభుత్వం పూర్తిగా సహకరించాలని వెంటనే అలుగువాగుపై బ్రిడ్జి నిర్మాణం చేసి వరద తీవ్రతలు నుండి ఐలమ్మ నగర్ వాసు రక్షించాలని విజ్ఞప్తి చేశారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో వర్గీకరణ జరిపి రజకులకురిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు .సెప్టెంబర్ నెలలో ఐలమ్మ వర్ధంతి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలని సూచించారు ఈ కార్యక్రమంలో రాపర్తినరహరి , కొమరగిరి రమేష్ , గుంటుపల్లి నరసింహారావు, కుమ్మరి కుంట్ల సుధాకర్,నరసింహారావు,నరేష్ ,వీరభద్రం ,జానీ,సైదులు,సీతారాములు, ఐలమ్మ నగర్ వాసులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ఘనంగా మహిళ సమానత్వ దినోత్సవ వేడుకలు

## - డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ని ఘనంగా సన్మానించిన అధ్యాపకులు




భద్రాచలం ఆగస్టు 27 ( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:పాలవంచ.ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్వయం ప్రతిపత్తి పాల్వంచలో మహిళా సమానత్వ దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి.ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ జె.మాధవి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పద్మ మాట్లాడుతూ ఆడపిల్లలు దేనిలో తక్కువ కాకూడదు అన్ని రంగాల్లో ముందుండాలని బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తమ వంతు జాగ్రత్తలు పాటిస్తూ తల్లిదండ్రులకు సమాజానికి కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఆడపిల్లలు 100% అక్షరాస్యత సాధించిన నాడే దేశంలో నిజమైన ప్రగతి సాధించినట్లు అని ఆమె అభిప్రాయపడ్డారు. ఆడపిల్లల రక్షణ కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొచ్చిన నూతన చట్టాలను ప్రతి ఒక్కరు అధ్యయనం చేయాలని తద్వారా హక్కులను కాపాడుకోవాలని కోరారు. మహిళలు కూడా పురుషులతో సమానమని చాటి చెప్పేందుకే మహిళా సమానత్వ దినోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నామని ఆమె సందర్భంగా స్పష్టం చేశారు. అనంతరం వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జె మాధవి మాట్లాడుతూ ఉమెన్ ఈక్వాలిటీ డే జరుపుకోవడానికి గల కారణాలు దీనివలన ఆడపిల్లలు ఎంతముందంజలో ఉన్నారో స్పష్టం అవుతుందని అన్నారు. విద్య వైద్య రంగాలలో పురుషులతో సమానంగా మహిళలు రాణిస్తున్నారని ఆమె అన్నారు. మహిళా సమానత్వ దినోత్సవం సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పద్మ ను తోటి అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు డాక్టర్ టి అరుణకుమారి, డి రమేష్, డాక్టర్ కామేశ్వరరావు డాక్టర్ స్వరూప రాణి, ఎన్ శ్రీదేవి ,సిహెచ్ సౌమ్య ,దీపిక విమల మరియు విద్యార్థినిలు పాల్గొన్నారు.

# ఇంటిగ్రేట్ రెసిడెన్షియల్ స్కూల్ స్థలా పరిశీలన

## - జాయింట్ కలెక్టర్ మధుసూదన నాయక్



బోనకల్, ఆగస్టు 27. నిజం చెపుతాం.మండల పరిధిలో లక్ష్మీపురం గ్రామంలో 401 సర్వే నెంబర్లో గల 25 ఎకరాల గవర్నమెంట్ భూమిని, ఇంటర్నేషనల్, రెసిడెన్షియల్ స్కూల్ స్థలాని పరిశీలించిన జాయింట్ కలెక్టర్ మధుసూదన్ నాయక్, మాట్లాడుతూ 401 సర్వేలో ఉన్న భూమి అన్ని విధాలుగా అనుకూలంగా ప్రశాంతమైన వాతావరణంలో చదువులకు చక్కగా ఉపయోగపడుతుందని, అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్, డీఈ ఆర్ అండ్ బి శంకర్రావు, రెవిన్యూ ఇన్స్పెక్టర్ జి లక్ష్మణ్ సర్వేర్ కృష్ణ రికార్డ్ అసిస్టెంట్ మైసూర్ తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలి

## - పెండింగ్ డి.ఏ లు విడుదల చేసి పి ఆర్ సి ని తక్షణమే అమలు చేయాలి. మేనిఫెస్టోలో పేర్కొన్నట్లు సి.పి.ఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరించాలి జిపిఎఫ్,మెడికల్ తదితర ఉపాధ్యాయ పెండింగ్ బిల్లులు తక్షణమే చెల్లించాలి
## - పి ఆర్ టి యు టిఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి ఆర్.రంగారావు
## - బోనకల్ మండల శాఖ ఆధ్వర్యంలో ఘనం గా సంఘ సభ్యత్వ నమోదు కార్యక్రమం



బోనకల్ ఆగస్టు 27 నిజం చెపుతాంపిఆర్ టి యు, బోనకల్ మండల శాఖ ఆధ్వర్యం లో మంగళవారం మండలం లోని ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయుల నుండి 2024 సంవత్సర సంఘ సభ్యత్వ నమోదు మరియు జనరల్ ఫండ్ క్యాంపెన్ కార్యక్రమాన్ని ఘనం గా చేపట్టినట్లు బోనకల్ మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు కె.రామ్ మోహన్,బి.వెంకన్న తెలిపారుమొదటిరోజు రావినూతల,జానకీపురం,బ్రాహ్మణపల్లి,కలకోట,వోట మర్రి,ఆళ్ల పాడు,బోనకల్,చిరునోముల,ముష్టికుంట్ల తదితర పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయుల నుండి పి ఆర్ టి యు 2024 సభ్యత్వాన్ని చేపట్టామని తెలిపారు..ఈ కార్యక్రమం లో పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.రంగారావు మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాలలు ప్రారంభమైన కొద్ది రోజుల్లోనే ఉపాధ్యాయులు ఎంతోకాలం గా ఎదురు చూస్తున్న లిఉపాధ్యాయ ప్రమోషన్స్,బదిలీలు చేపట్టడం హర్షించదగిన పరిణామమని పేర్కొన్నారు.ఇంకా ప్రభుత్వ పాఠశాలల్లో అనేక సమస్యలు నెలకొని ఉన్నాయని ,ఖాళీ ఉపాధ్యాయ పోస్టులు అన్నింటిని భర్తీ చేయాలని,అప్పటివరకు విద్యావలంటీర్ లను నియమించాలని,స్కావెంజర్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం తో పాటు ఉపాధ్యాయుల పైన కూడా ఉందని విద్యార్థుల సంఖ్యను పెంపునదించుకునేలా ఉపాధ్యాయులు దృష్టి పెట్టాలని పేర్కొన్నారు.బదిలీ అయిన,ఎస్ జి టి ఉపాధ్యాయులను తక్షణం రిలీవ్ చేయాలని,పెండింగ్ డి.ఏ లు 4 ఉండటం శోచనీయం అని పి ఆర్ సి, అమలు కావాల్సి సంవత్సరం దాటిపోయినా ప్రభుత్వం దృష్టి పెట్టకపోవడం బాధాకరమని వెంటనే డి.ఏ లు విడుదల చేసి పి ఆర్ సి,పై దృష్టిపెట్టాలని పేర్కొన్నారు.సి పి యస్ ,రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఆర్.బ్రహ్మ రెడ్డి జిల్లా మహిళా అసోసియేట్ అధ్యక్షులు సుజాత,జిల్లా బాద్యులు కొమ్ము.శ్రీనివాసరావు, సిహెచ్.రవికుమార్, ఏ.కాంతారావు,నాయకులు టి స్వామి, సిహెచ్.కోటేశ్వరరావు, యమ్.వెంకటేశ్వరరావు,కొండల్, కె.శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు

# కార్మిక రంగానికి సువర్ణ రాజు లేని లోటు తీర్చలేనిది

## - సిఐటియు పట్టణ కన్వీనర్ ఎం బి నర్సారెడ్డి
## - పెయింటర్స్ యూనియన్ మాజీ అధ్యక్షులు సువర్ణరాజు భౌతిక కాయానికి నివాళు లు అర్పించిన సిఐటియు బృందం



భద్రాచలం ఆగస్ట్ 27 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:పెయింటర్ రంగానికి ఆ సంఘం మాజీ అధ్యక్షులు సువర్ణ రాజు చేసిన సేవలు మరువలేనివని సువర్ణరాజులేని లోటు సిఐటియుకి తీర్చలేనిదని సిఐటియు పట్టణ కన్వీనర్ ఎంబి నర్సారెడ్డి అన్నారు. అనారోగ్యంతో మంగళవారం మృతి చెందిన పెయింటర్స్ యూనియన్ మాజీ అధ్యక్షులు సువర్ణ రాజు మృతదేహానికి సిఐటియు ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎంబీ నర్సారెడ్డి మాట్లాడుతూ పెయింటర్ల సంక్షేమం కోసం సువర్ణ రాజు అనేక రాజీలేని పోరాట నిర్వహించారని గుర్తు చేశారు. సువర్ణ రాజు తోపాటు తన సోదరుడు గుండ్ల బాబురావు సైతం సిఐటియు రంగానికి సుదీర్ఘ కాలం పాటు సేవలు అందించారని అన్నారు. కార్మికుల కుటుంబాలకు సిఐటియు ఎప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. సిఐటియు అనుబంధంగా పెయింటర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పట్టణంలో అనేక సమస్యలపై పోరాటాలు నిర్వహించారని కార్మికులందరూ ఐక్యంగా ముందుకు సాగుతూ భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేయడంలో సువర్ణరాజు కీలకపాత్ర పోషించారని ఈ సందర్భంగా నరసారెడ్డి అన్నారు. చిన్న వయసులోనే సువర్ణ రాజు అనారోగ్యంతో మృతి చెందటం ఎంతో బాధాకరమని సువర్ణ రాజు కుటుంబానికి సిఐటియు పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్ బాబు ఎర్రం శెట్టి వెంకట రామారావు పారెల్లి సంతోష్ కుమార్ సిఐటియు నాయకులు జాకీర్ వేణు శాఖ సభ్యులు పుణ్యవతి గుండ్ల రాణి గణపతి అమ్మ సూరమ్మ సావిత్రమ్మ తోపాటు సిహెచ్ యు పెయింటర్స్ యూనియన్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని సువర్ణరాజు మృతదేహానికి నివాళులర్పించారు.

# గవర్నర్ పర్యటనలో పాల్గొన్న భద్రాచలం ఎమ్మెల్యే



భద్రాచలం ఆగస్టు 27( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ములుగు జిల్లాలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ పర్యటించి రామప్ప దేవాలయం దర్శనం చేసుకుని మరియు లక్నవరం వ్యూ పాయింట్ ను సందర్శించిన రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు ధనసరి అనసూయ సీతక్క భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు.గిరిజన ప్రాంతాలను అభివృద్ధి చేయడం కొరకు పర్యటించి అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా అధికారులు, మీడియా మిత్రులు, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# గోకులాష్టమి సందర్భంగా కృష్ణం వందే జగద్గురుం సందేశం



## - సమస్త మానవాళికి ఆ శ్రీకృష్ణ పరమాత్మ సందేశం

ఆగస్టు 27 (నిజం చెపుతాం న్యూస్) వైరా ప్రతినిధి భ నేనుద్రాద్రి కొత్తగూడెం ఎప్పుడైనా మనకి ఒంటరితనం(తీరిక సమయం)దొరికితే హాయిగా అనిపించేలా చూసుకోవాలి చాలా మంది ఒంటరి తనం అంటే ఎంతో కష్టంగా భావిస్తారు కానీ ఒంటరి తనం లో మనల్ని మనం పలకరించుకోవడం దైవస్మరణ అలవాటు చేసుకోవాలి అవును నిజమే బిజీ లైఫ్ లో నిద్ర లేచిన దగ్గరనుండీ మళ్లీ పడుకునే వరకు అన్నీ ఎన్నో సమస్యలు ఎంతో మంది పరిచయాలు నవ్వులు భాధలు కష్టం నష్టం భయం ఎక్కడో ఒక మూల చిన్నపాటి చిరునవ్వు ఇదే దినచర్య గా రోజు గడుపుతున్నారు ఖాళీ సమయాలలో భగవంతుని సన్నిధిలో గడిపితే జీవితం చరమాంకంలో సుఖమైన మరణం పొందుటకు అవకాశం ఉన్నది కృష్ణ సందేశం కృష్ణా!కృష్ణా!కృష్ణ అన్న శబ్దం దివ్యమైనది ఇంతటి దివ్యనామాన్ని పెట్టింది యాదవుల గురువు 'గార్గ మహర్షి'.శ్రీకృష్ణుడు శిష్టరక్షణ, దుష్టశిక్షణ,ధర్మ సంస్థాపనకై అవతరించిన భగవంతుడు శ్రీకృష్ణ జననమే ఓ అద్భుతం జననమునుండియే నేను మానవుణ్ణి కాను, భగవంతుడిని అనే భావం ప్రతీ పలుకులో,ప్రతీ పనిలో ప్రస్ఫుటం చేస్తుంటాడుతను రాకముందే తన మాయను ఈ లోకానికి రప్పించడం, పుట్టినపిమ్మటే అందరినీ మైకంలో పడేసి కారాగారంనుండి బయటపడడం,రెండు పాయలుగా యమునానది చీలి వసుదేవునికి దారి ఇవ్వడం, తనకు ఆడపిల్ల పుట్టినవిషయం గానీ,బిడ్డను తీసుకుపోయి మగపిల్లవాడుని తన ప్రక్కన పెట్టిన విషయంగానీ యశోదమ్మకు తెలియకపోవడం అన్నీ పరమాద్భుతఘటనలే అలానే బాల్యంనందే పూతనను సంహరించడం,మద్దిచెట్లు రూపంలో ఉన్న నలకూబర, మణిగ్రీవులకు శాపవిమోచన చేయడం,కాళియమర్ధనం, వస్త్రాపహరణం ఇత్యాది పరమాద్భుత ఘటనలన్నీ భగవంతుని బాల్యలీలలు పరమాత్ముని లీలలన్నీ పారమార్థిక సందేశాలేఓం దేవకీ గర్భసంజాతాయ నమః ఓం యశోదేక్షణ లాలితాయ నమః కృష్ణుడు ఇద్దరు తల్లుల ముద్దుబిడ్డ దేవాదిదేవుని కన్నది దేవకీమాతయితే, దేవాదిదేవుని దివ్యలీలలను కాంచినది యశోదమాత యశోదమాత కాంచిన దివ్యదర్శనములలో ఒకటి-ఓ దినం ఎప్పటిలాగే కృష్ణుడు, బలరామ గోపబాలకులతో కలిసి ఆడుకుంటూ మట్టి తిన్నాడ మట్టి తిన్నట్లు గోపబాలకుల ద్వారా తెలుసుకున్న యశోదమ్మ కృష్ణుని పిలిచి మందలించగా-అమ్మా! మన్ను దినంగా నేశిశువునో? యా కొంటినో? వెఱ్ఱినో?నమ్మంజూడకు వీరి మాటలు మదిన్,నన్నీవు గొట్టంగా వీరిమ్మార్గంబు ఘటించి చెప్పెదరు కాదేనిన్ మదీయాస్యగం ధమ్మాఘ్రాణముసేసి నా వచనముల్ దప్పైన దండింపవేఅని నోరు తెరిచి చూపగా చిన్నికృష్ణుని నోటిలో చరాచర సృష్టినే కాంచిన ధన్యమాత యశోదమ్మ.

# చందానగర్ లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు






శేరిలింగంపల్లి,27 ఆగష్టు ( నిజాం చెపుతాం ) :- చందానగర్ లో చందానగర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జెర్రిపాటి జయపాల్,శేఖర్ రెడ్డి,ప్రవీణ్,జెర్రిపాటి రాజు ధీరజ్ కుమార్,వినయ్,మల్లారెడ్డి, మోహన్ ముదిరాజ్,వినయ్ ముదిరాజ్ పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అందరూ కలిసి ఉట్టి కొట్టే కార్యక్రమంలో పాల్గొన్నారు.పిల్లలు పెద్దలు అనే తేడా లేకుండా అందరూ కలిసి సంతోషంతో నృత్యం చేశారు. ఈ కార్యక్రమంలో చందానగర్ యూత్ ధరం వీర్ సింగ్,యు మధు కుమార్,తేజ్ పాల్ పాల్ సింగ్,జె శ్రీను,ఉమామహేశ్వరరావు,కాలనీ వాసులు మహిళలు,పిల్లలు పాల్గొన్నారు.

# సిసి రోడ్డు పనులను ప్రారంభించిన చైర్మన్ కాంటేకార్ మధు మోహన్



మహేశ్వరం, ఆగస్టు 27 నిజం, న్యూస్ ప్రతినిధి: దశలవారీగా అభివృద్ధి పనులను చేపడుతున్నామని తు క్కుగూడ మున్సిపాలిటీ చైర్మన్ కాంటేకార్ మధుమోహన్ అన్నారు. మంగళవారం ఆరు లక్షల రూపాయలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సిసి రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తుక్కుగూడ మున్సిపాలిటీలో పెండింగ్ పనులను దశలవారీగా నెరవేరుస్తున్నామని ఆయన అన్నారు. మున్సిపాలిటీలో టెండర్లు పూర్తయిన పనులను వెంబడే చేపట్టాలని ఆయన సంబంధిత కాంట్రాక్టర్లకు సూచించారు. మున్సిపాలిటీ అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలని ఆయన కోరారు. మున్సిపాలిటీ అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా కృషి చేస్తున్నామని ఆయన వెల్లడించారు. అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేస్తామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బోధ యాదగిరి రెడ్డి, బాకీ విలాస్ నాయకులు గోనమోని శివకుమార్, గోనమోని రాజు, నక్క యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి లంగర్ హౌస్ డివిజన్ కన్వీనర్ గా జి. రాంచందర్



గండిపేట్, ఆగస్టు 27 (నిజం చెపుతాం): భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి లంగర్ హౌస్ డివిజన్ కన్వీనర్ గా జి. రామ్ చందర్ నియామకమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని తెలిపారు. గణేష్ మండప నిర్వాహకులు ముందస్తుగానే తమ పేర్లు నమోదు చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రాహుస్ అకాడమీ చైర్మన్ మహేందర్, నూతనంగా గణేష్ ఉత్సవ సమితి కన్వీనర్ గా ఎన్నికైన రామచందర్ ను అభినందించారు.

# సంఘం రామాలయంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు



గండిపేట్, ఆగస్టు 27 (నిజం న్యూస్): శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు పురస్కరించుకొని లంగర్ హౌస్ లోని సంఘం రామాలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. సంఘం రామాలయంలో శ్రీ రాహుల్ దాస్ బాబా ఆధ్వర్యంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం దేవాలయంలో భజన కీర్తనలు కొనసాగాయి. ఈ కార్యక్రమంలో భాజపా నాయకులు పూర్ణచందర్ రావు, ఇంద్రసేనారెడ్డి, దినేష్ సింగ్ తో పాటు భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు





లోకేశ్వరం, ఆగస్టు 27 (నిజం చెపుతాం) లోకేశ్వరం మండలంలోని బామ్ని కె గ్రామంలో మంగళవారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలు యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భజనలతో శ్రీకృష్ణుని శోభయాత్ర నిర్వహించారు. శ్రీకృష్ణుడు మరియు రాధా, యశోద దేవి వేషధారణలో చిన్నారులు ఆటపాటలతో, నృత్యాలతో సందడి చేశారు. యాదవ వంశస్తుడైన శ్రీకృష్ణుని కొలవడం ద్వారా తాడిపంట ఆయురారోగ్యాలు చల్లగా ఉంటాయని శ్రీకృష్ణుని ప్రార్థించడం ఆనవాయితీగా వస్తుంది. ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని యువకులు పెద్ద ఎత్తున నిర్వహించారుఅనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం సభ్యులు, శ్రీకృష్ణ యాదవ్ యూత్ సభ్యులు మరియు యువకులు పాల్గొన్నారు.

# ఉప్పల్ కూరగాయల మార్కెట్ లో శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణం ముఖ్య అతిథి మందమూల పరమేశ్వర్ రెడ్డి



మేడ్చెల్ జిల్లా ప్రతినిధి, ఆగస్ట్ 27,(నిజం న్యూస్ )శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి ఆశీర్వాదం తీసుకున్న ఉప్పల్ డివిజన్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి దంపతులు మంగళ వారం ఉప్పల్ కూరగాయల మార్కెట్ వారి ఆధ్వర్యంలోశ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణం లో ఉప్పల్ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి తో కలిసి పాల్గొన్న కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి,అమ్మ వారి కళ్యాణం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా కూరగాయల మార్కెట్ సభ్యులతో కలిసి కల్యాణంలో పాల్గొన్నారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు ఈ కార్యక్రమంలో ఉప్పల్ కూరగాయల మార్కెట్ సభ్యులు మందముల జగన్ రెడ్డి ,బోరంపేట రామ్ ,పి నర్సింహా రెడ్డి ,తుమ్మల రాజేందర్ రెడ్డి , రాజు , బోరంపేట రవి ,గౌరిశెట్టి శ్రీనివాస్ ,మామిండ్ల ప్రసాద్ , బీల్ ,మల్లేష్ ,సల్ల ప్రభాకర్ రెడ్డి , పాలడుగు లక్ష్మణ్ ,వెంకట్ రెడ్డి , బోరంపేట రాములమ్మ ,బోడ బాలమ్మ,సుగుణ , తదితరులు పాల్గొన్నారు

# కెసిఆర్ చెప్పినట్టే కడిగిన ముత్యంల బయటికి వచ్చిన ఎమ్మెల్సీ కవిత కార్పొరేటర్ బన్నాల



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 27,( నిజం న్యూస్) ఎమ్మెల్సీ కవిత కి అతి ఉన్నతమైన న్యాయస్థానం సుప్రీం కోర్టు బెయిల్ మంజూరు చేయడాన్ని స్వాగతిస్తూ , మొదటగా సుప్రీంకోర్టు న్యాయస్థానానికి ధన్యవాదాలు తెలుపుతూ, ఎప్పటికైనా న్యాయమే గెలుస్తుందని నిజాన్ని నాలుగు గోడల మధ్యలో దాయలేమని ఏ ఆధారాలు చూపకుండా అక్రమంగా 166 రోజులు జైల్లో కవిత ని పెట్టడం చాలా బాధాకరమైన విషయమని రాజకీయ ప్రేరేపిత కేసుల్లో ఆఖరికి న్యాయమే గెలిచిందని,రాజకీయ కక్షతో కవిత ని జైలుకు పంపించామని శునకానందం పొందిన వాళ్లకు ఇది చెంపపెట్టు.. ఐదు నెలల కాలంలో 11 కిలోల బరువు తగ్గి మూడుసార్లు అస్వస్థకు గురైన తలవంచని యోధురాలు తను నమ్ముకున్న లక్ష్యం కోసం ఎంత కష్టమైనా భరించింది తప్పు చేయని తప్పుకు కాంప్రమైజ్ అవ్వలేదు. ఎమ్మెల్సీ కవిత కి సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయడం నిజంగా కూడా ఎంతో సంతోషకరమైన విషయం అని కొనియాడారు,

# భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఉప్పల్ కన్వీనర్ అరటికాయల వంశీకృష్ణ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 27,( నిజం న్యూస్)భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఉప్పల్ శాఖ మాజీ కన్వీనర్ నామ శ్రావణ్ అధ్యక్షతన శాంతినగర్ హనుమాన్ టెంపుల్ నందు భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సమావేశం నిర్వహించడం జరిగింది,ఇట్టి సమావేశానికి ముఖ్యఅతిథిగా అసెంబ్లీ కన్వీనర్ రెవెల్లి రాజు కో కన్వీనర్ ఫణిందర్ విచ్చేశారు, ఈ సమావేశంలో ఏకగ్రీవంగా అరటికాయల వంశీకృష్ణ ముదిరాజు ను భాగ్యనగర్ గణేష్ ఉత్సవ ఉప్పల్ శాఖ కన్వీనర్ గా ఎన్నుకోవడం జరిగింది, ఈ సమావేశంలో భాగ్యనగర్ గోరిగే కృష్ణ , షామీర్పేట ధర్మారెడ్డి, రావుల బాలకృష్ణ గౌడ్ , బొంగు రమేష్ గౌడ్ , యూబి చారి , రెడ్డి గారి దేవేందర్ రెడ్డి, సంఘం పెద్దలు నామ విశ్వనాథ్ జి రాజ్ కుమార్ జి నామ కార్తీక్ జి లు ఉత్సవ సమితి సభ్యులు వర్కల రాజేందర్ గౌడ్, బొరంపేట మురళీకృష్ణ, శ్రీనివాస్ ముదిరాజ్, దువ్వాళ రమేష్, ఉప్పు శంకర్ గుప్తా, ఈదులకంటి నవీన్ గౌడ్, గోరిగే శ్రీకాంత్, రావుల అఖిలేష్ గౌడ్, ఆకుల రాకేష్, ఆకుల రిషికేష్, గుండె పునేందర్, ఈగ నవీన్ ముదిరాజ్,షేర్యర్ లాఖాన్, మురళీకృష్ణ, అంకన్న గారి మహేష్ రెడ్డి, కార్తీక్, శ్రీరాం విజయ్, జస్వంత్ రెడ్డి, అంబటి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేటర్ కవిడే పోచయ్య జన్మదిన వేడుకల్లో పాల్గొన్న పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 27,( నిజం న్యూస్) పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 20వ డివిజన్ కార్పొరేటర్ కవిడె పోచయ్య పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలలో పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలియజేసిన టీపీసీసీ ఉపాధ్యక్షులు మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ వజ్రెష్ యాదవ్,మేడ్చల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మలిపెద్ది సుదీర్ రెడ్డి , పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి, డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్, కార్పొరేటర్లు అమర్ సింగ్,బండారి రవీందర్,అలువాల దేవేందర్ గౌడ్,పిట్టల మల్లేష్,పప్పుల అంజిరెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అయిలేష్ యాదవ్, జోగు సోమయ్య, రవి యాదవ్, ప్రభాకర్ రెడ్డి, ప్రశాంత్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసారు.

# 1 కోటి 20 లక్షల ప్రత్యేక నిధులతో శంకుస్థాపనలు చేసిన బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ చైర్మన్ తోటకూర అజయ్ కుమార్ యాదవ్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,ఆగస్టు 27,( నిజం న్యూస్) మేడ్చల్ నియోజకవర్గం, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ లో, తెలంగాణ. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా ఇంచార్జ్ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు చొరవతో మేడ్చల్ నియోజకవర్గానికి 10 కోట్ల ప్రత్యేక నిధులు మంజూరు చేయడంతో అందులో నుండి బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కీ 1 కోటి 20లక్షల నిధులు మంజూరు చేయడం జరిగింది. 1,4,6,13,17,18,23 డివిజన్లలో కమ్యూనిటీ హాల్లు డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన టీపీసిసి ఉపాధ్యక్షులు, నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్ మేయర్ అజయ్ కుమార్ యాదవ్ . ఈ కార్యక్రమంలో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు పోగుల నర్సింహా రెడ్డి,డిప్యూటీ మేయర్ స్రవంతి కిషోర్ గౌడ్, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ స్థానిక కార్పొరేటర్లు, పులగండ్ల హేమలత జంగా రెడ్డి, రాసాల వెంకటేష్ యాదవ్, దానగళ్ల అనిత యాదగిరి, బింగి జంగయ్య యాదవ్,మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,కార్పొరేటర్లు సింగిరెడ్డి పద్మ రెడ్డి,సుమన్ నాయక్, కొత్త చందర్ గౌడ్, సీసా వెంకటేష్ గౌడ్,కిరణ్ కుమార్ రెడ్డి,కుర్రి శివ శంకర్, మున్సిపల్ అధికారులు కాలనీ సభ్యులు పాల్గొనడం జరిగింది.వజ్రెష్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో, మంత్రి శ్రీధర్ బాబు చొరవతో ప్రత్యేక నిధులతో శంకుస్థాపన కార్యక్రమాలు చేపడుతునందుకు చాలా సంతోషంగా ఉందని అయన అన్నారు.గత ప్రభుత్వం చేసిన తప్పులను సరిద్దితూ ప్రగతి రథంలోకీ దూసుకెళ్లాలని అయన పేర్కొన్నారు.అదేవిదంగా మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్దే ధ్యేయంగా ప్రతి కార్యక్రమాలు చెపడుతాం అని అన్నారు.ఒక్క బోడుప్పల్ కార్పొరేషన్ కాదు మేడ్చల్ నియోజకవర్గం లో అభివృద్ధికై తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని అన్నారు.

# మధ్యాహ్న భోజనాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన డిఇఓ సుశీందర్ రావు



మాడ్గుల ఆగస్టు 27 (నిజం చెపుతాం)బీ మాడ్గుల మండలంలోని కొల్కులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల కేంద్రంలోని కస్తూరిబా పాఠశాలను మంగళవారం రంగారెడ్డి జిల్లా విద్యఅధికారి సుశీందర్ రావు, మండల విద్యాధికారి సర్దార్ నాయక్ తో కలిసి ఆకస్మికంగా మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రభుత్వ పాఠశాలలకు,హాస్టళ్లకు, కస్తూరిబా పాఠశాలకు నాణ్యమైన బియ్యం సరఫరా కావడం లేదని తమ దృష్టికి వచ్చిందని అలాంటి బియ్యాన్ని వెంటనే తిరిగి పంపించాలని సూచించారు.అలాగే కస్తూరిబా పాఠశాలకు కూరగాయలు, గుడ్లు పంపిణీ చేసే ఏజెన్సీ నిర్వాహకులు సకాలంలో పంపిణీ చేయాలని లేని పక్షంలో వారి ఏజెన్సీని రద్దు చేస్తామని హెచ్చరించారు.అనంతరం కస్తూరిబా పాఠశాలలోని విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు.పేద విద్యార్థుల విద్య అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలు ప్రతి విద్యార్థికి అందేలా కృషి చేయాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో కస్తూరిబా పాఠశాల ఎస్ఓ సిహెచ్ రేఖ,పాఠశాల ఉపాధ్యాయులు,ఎంఐఎస్ కోఆర్డినేటర్ నాగిళ్ళ లక్ష్మయ్య, కంప్యూటర్ ఆపరేటర్ బి తిరుపతి,సిఅర్ పి జలంధర్ రెడ్డి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గోవిందాపురం ఏ గ్రామ ప్రజల అవస్థలు

## - ప్రధాన రహదారి రైల్వే గేట్ మూసివేత



బోనకల్ ఆగస్టు 27 నిజం చెపుతాం గత మూడు రోజులుగా రైల్వే గేటు బందు చేసి రవాణా సౌకర్యము లేకుండా ప్రజలను అవస్థ పెడుతున్నారు. గోవిందాపురం ఎ గ్రామ ప్రజలు ఎక్కడికైనా వెళ్లాలంటే ఆ మార్గం తప్ప వేరే మార్గం లేదు. ప్రస్తుతం రైతులు దమ్ములు చేసి వరి పొలాలు నాటులు వేస్తున్నారు. కూలీల ఆటోలు వెళ్లక మూడు రోజులుగా వరి పొలాల నాట్లు బందు చేసినారు. అదేవిధంగా గ్రామంలో జ్వరాలు ఉండటంతో ఆసుపత్రికి వెళ్లాలన్న ఇబ్బంది పడుతున్నారు. అత్యవసర పరిస్థితుల్లో ఏదైనా అత్యవసర ఆరోగ్య సమస్య తలెత్తితే, ఎటు వెళ్లలేక ప్రాణాపాయ పరిస్థితి వచ్చే అవకాశం ఉంది. ప్రత్యామ్నాయ మార్గం చూపకుండా గ్రామానికి ప్రధాన రహదారి మూసివేయచ్చని ఈ ప్రజాప్రయోజన చట్టంలో ఉందో అధికారులు చెప్పాలి. గ్రామానికి నడిబొడ్డిలో ఉన్న రహదారిని మూసివేయటం ఎంతవరకు సమంజసం. ఈ విషయాన్ని మంత్రుల దృష్టికి తీసుకు వెళ్ళటానికి గ్రామ ప్రజలు సన్నద్ధమవుతున్నారు. ఇది గోవిందాపురం ఏ గ్రామ ప్రజల ఆవేదన.

# రైతు నేస్తం కార్యక్రమంలో విజయచంద్ర






బోనకల్, ఆగస్టు. 27 నిజం చెపుతాం. మండల పరిధిలో రైతువేదిక బోనకల్ నందు రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్సు ద్వారా రైతులకు ప్రస్తుత సీజన్ లో సాగు చేస్తున్న పంటలలో తీసుకోవలసిన తగు జాగ్రత్తలు శాస్త్రవేత్తల ద్వారా తెలియజేయడం జరిగింది.ఈ రైతు నేస్తం కార్యక్రమానికి మధిర సహాయ వ్యవసాయ సంచాలకులు ఎస్. విజయ చంద్ర హాజరయ్యారు.వరి:- ప్రస్తుతం పిలక దశలో ఉంది,ఈ దశలో బాక్టీరియా ఆకు ఎండు తెగులు సోకే ప్రమాదం ఉంది, నివారణకు 0.2 గ్రాములు ప్లాంటోమైసిన్ లీటర్ నీటికి కలిపి వారం రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారీ చెయ్యాలి.పత్తి:-ప్రస్తుతం పత్తి పంట మొగ్గ వేయు దశలో ఉంది, అధిక వర్షాల వలన పొలంలో నీరు నిలిచినట్లు అయితే వెంటనే కాల్వల ద్వారా మురుగు నీరు తీసివేయాలి.ఎండు తెగులు గమనించినట్లైతే 3 గ్రాములు కాపర్ ఆక్సీ క్లోరైడ్ లీటర్ నీటికి కలిపి మొక్క మొదులు తడిచేలా పిచికారీ చెయ్యాలి.వీడియో కాన్ఫరెన్సు అనంతరం ఏడీఏ విజయ చంద్ర రైతు రుణమాఫీ పై రైతులకు ఉన్నటువంటి సందేహల గురించి వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కొండూరి విజయ భాస్కర్ రెడ్డి ,ఏఈవోలు మరియు రైతులు పాల్గొన్నారు.

# పుట్టినరోజు సందర్భంగా ఉరుకొండ పేట్ ఆంజనేయస్వామి దర్శించుకున్న సీఐ శ్రీ నాగార్జున




ఊర్కొండ న్యూస్ 27 నిజం చెబుదాం ఊరుకొండ పేట అభయాంజనేయ స్వామిని దర్శించుకున్న ప్రత్యేక పూజలు చేసి దేవుని ఆశీర్వాదం తీసుకున్న కల్వకుర్తి సీఐ నాగార్జున తాను పుట్టినరోజు శుభ సందర్భంగా ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలు ప్రజా శ్రేయస్సు కోరి ప్రజల కోసం పని చేసే వ్యక్తిగా ఇంకా ఎన్నో పుట్టిన రోజులు జరుపుకోవాలని ఎల్లవేళలా ప్రజలతో మమేకమై ఉండాలని కల్వకుర్తి నియోజకవర్గం ప్రజలు కోరుతున్నారు. ఊరుకొండ ఎస్సై వీరబాబు. హెడ్ కానిస్టేబుల్ ప్రభాకర్ రెడ్డి శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపించారు